16-7-82
150 పైసలు

ఆంధ్ర సచిత్ర వారపత్రిక





"ఈ చరిత్ర ఏ సిరాతో.....?" అనుపమ

ముగ్ధమనోహరం

ముచ్చెర్ల అరుణ ముఖచిత్రంతో మా ముందుకు వచ్చిన పత్రిక ముగ్ధ మనోహరంగ వుంది.

బిరుదరాజసతీష్ కుమార్ భట్ (ఖాజీపేట)

ఆకర్షణీయం

రాధిక ముఖచిత్రంతో వెలువడిన ఆంధ్రసచిత్ర వారపత్రిక ఆకర్షనీయంగా ఉంది.

విజయ, రాజీ, మణి (గుండ్లపల్లి)

అందం

25.6.82 తా. వెలువడిన సినిమా నటి రాధిక ముఖచిత్రం రంగులలో పత్రికకే అందాన్ని ఇచ్చింది.

సి. ఎస్. మురలీకృష్ణ (నాయుడుపేట)

కొత్తమోడల్

జూన్ 25 ఆంధ్రసచిత్రవారపత్రిక నటి రాధిక ముఖచిత్రం కొత్త మోడల్‌గా ఆకర్షిస్తోంది.

'ఏడడుగులు' ముగింపు మేము అనుకోనిరీతిలో జరిగింది.

ఎం. నాగేశ్వరరావు, ఎం. బాబూరావు (బైపల్లి)

మగవారి ముఖచిత్రాలు !

ఆడవారివే కాకుండా మగవారి ముఖచిత్రాలు వేగంగా వేస్తారని ఆశిస్తూ యున్నాను.

కె. ఈశ్వరరావు, కె. వైకుంటరావు (బైపల్లి)

డ్రస్సులో అందం

25.6.82తేదితో వెలువడిన పత్రిక ముఖచిత్రం నటి రాధిక పోటో చాలా బాగుంది. ముఖచిత్రం నిండుగా అందముగా యున్నది. ఇదే పోటో చీరతో అయితే అంత రాణింపకుండాను, డ్రస్సులో చాలా అందముగా యున్నది. ఈలాంటి ముఖచిత్రములు వేసి మంచి కార్టునులతోమమ్మల్ని ఎంతో ఆకర్షింప చేస్తున్న మీారే చదివించుచున్నారు.

ఎస్. జోజిబాబు (పాచిపెంట)



"కోరిక"

మనిషి విలువ జీవించి ఉండగా తెలియదు మరణించిన తరువాతనే తెలుస్తుంది. అన్న నీతిని బోధించే "కోరిక" కథ చాలాబాగున్నది. పత్రికలోని ఈ మొదటి కథకు మొదటిస్థానం ఇవ్వాలి.

చామర్తి శ్రీను (చింతలూరు)

"నగ్నీకరణం"

అరుణ ముఖచిత్రంతో వెలువడిన పత్రిక బాగుంది. నేటి వివాహ వ్యవస్థ నునగ్నీకరించిన విన్నకోట సుశీలాదేవిగారి వ్యాసం మరపురాని విధంగా వుంది.

అద్దేపల్లిసుధాకర్ (ఏడుగుండ్లపాడు)

ముగింపు బాగావుంది

25.6.82 నాటి ఆంధ్ర సచిత్ర వారపత్రిక ముఖచిత్రం, రాధిక, వెరీవెరీ బ్యూటిఫుల్, గ్లామరెస్‌గా వుంది. ముఖచిత్రాల్లో మార్పు ఎంతో ఆకర్షనీయంగా ఉన్నాయి. రచయిత విశాఖ 'ఏడడుగులు' సీరియల్ ముగింపు బాగా వుంది.

వై. హేమబిందు, ప్రియ (డోర్నకల్)

సీరియల్ నవలలు

25.6.82 తేది పత్రిక ముఖచిత్రం నటి రాధిక ఏమంత బాగాలేదు. కాని ఇందులోని ముచ్చటైన మూడుసీరియల్స్ చాలా బాగుంటున్నాయి.

ఎస్. అన్సర్‌హుస్సేన్ (గిరింపేట)

ఈ తరం స్త్రీ

18.6.82 వార పత్రికలోని కథలు, కవితలు చదవగానే ఈ లేఖ వ్రాయకుండా ఉండలేకపోతున్నాను. వర్తమాన సమాజంలో అనేక, కొన్నిముఖ్య దురాచారాలకు పురుషులే కారణం అని భ్రమిస్తూ, అందుబాటులో ఉన్న అవకాశాలను అహంకారాలను జారవిడుస్తూ, అందని ఆకాశకుసుమాలకై అర్రులు చాస్తూ, అర్థంలేని ఆశలు ఆలోచనలకై తమ అందమైన జీవితాలను చేజేతులా వాడిన మోడుగా చేసుకొనే ప్రతితరం కంటే మిన్నగా ఈ తరంలో ఉన్న కొందరు స్త్రీమూర్తుల యధార్థస్వభావాలకు చక్కని రూపు నిచ్చారు ప్రొద్దుతిరుగుడు పువ్వు అనే కథలో రచయిత. వారికి మా అభినందనలు. లోకులక్కు కాకులు వ్రాసిన కవిత్వం లేఖ ఏ పదం ఉపయోగించాలోకాని చాలా బాగుంది.

కె. ఎస్. ఎస్. ప్రసాద్, కె. వి. ఎస్. వి. ప్రసాద్
ఎం. కాం (భట్టిప్రోలు)

హిందీ హీరోలు

అరుణ ముఖచిత్రం అత్యంత ఆకర్షనీయంగా ఉంది. హిందీ హిరోల ముఖచిత్రాలను కూడాప్రచురిస్తూండండి.

ఎం. ఆసిఫ్, ఎం. ఆరిఫ్ (అత్తిలి)

మధ్యతరగతి మర్యాదలు

'మధ్య తరగతి మర్యాదలు' ఈ నాటి మధ్య తరగతి కుటుంబాల ఆర్భాటాన్ని, సమస్యలు ఎత్తి చూపింది.

మళ్ల మల్లేశ్వరరావు (హరిపాలెం)

నచ్చింది

"స్టార్ట్ యిమిడియెట్లీ" అనే హాస్య కథ బాగా నచ్చింది. పాటకులు మెచ్చేటట్లుగా ప్రతి పేజీకి కార్టూన్, మంచి సీరియల్స్, కథలలో శ్రద్ధ చూపిస్తున్న మీకు మా అభినందనలు.

గనిసెట్టి నాగేశ్వరరావు, కృష్ణ (ఒంగోలు)

బాగాలేవు

25.6.82 పత్రికలోని జోక్స్ బాగుగా లేవు. 'దేవుడా ! చట్టానికి కళ్లియ్యి !' కథ మాత్రం బాగున్నది. డాక్టర్ కె. వెంకటేశ్వరరావుగారు ఇచ్చిన సలహాకు వారికి మెనీ, మెనీ థాంక్స్.

సాక ప్రేమ్‌చంద్, సాగర్, విద్యుల్లత, కిషోర్ బాబ్జి (దుగ్గిరాల)

ముద్దుగుమ్మ

ఆమని విరబూసిన అందాల పూబాలగా సీతాకోక చిలుక ద్వారా అందరి గుండెలలో నిలిచిపోయిన ముద్దుగుమ్మ "అరుణ".

తిరందాసు మారయ్య, మధుశ్రీ (గుంటూరు)

చాలా బాగుంది

నటి అరుణ ముఖచిత్రంతో వెలువడిన సంచిక చాలా బావుంది.

ఎస్. సుజన (మహబూబాబాద్)

(74 వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక


వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాధుని
నాగేశ్వరరావు పంతులుగారు
స్థాపితం : 1908
శివలెంక శంభుప్రసాదు
సంపాదకుడు :
[1938–1972]
శుక్రవారం : 16–7'–82
దుందుభినామ సం. ఆషాఢ బ. దశమి
సంపుటము 75 : సంచిక 45
సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

*

పోస్ట్‌లో ఏడాది చందా రు. 85–80
ఆరు మాసాల చందా రు. 42–90
విడి ప్రతి వెల రు 1–50
ఆంధ్రపత్రిక కార్యాలయము
గాంధీనగరం, విజయవాడ–520 003

విషయానుక్రమణిక

లోకంపోకడ ✱ డికెమెన్



సీరియల్

ప్రేమదేవత

భీశెట్టి శారదాలక్ష్మీరావ్

నెలరోజులు గడిచాయి!

శివకి పూర్తిగా స్వస్థత చేకూరింది.

కళ్ళు తెరిచింది లగాయతు, జడకుచ్చు లున్న పెట్టె మాత్రం విడిచిపెట్టలేదు. వీలున్నంత తొందరగా ఊరెళ్లి బాలను చూడా లనే ఉబలాటం ఎక్కువైంది.

సుధ వచ్చింది.

"సుధా! నాకు పూర్తిగా నయమైంది. దయతో సెలవిప్పిస్తే మా వూరు వెళ్ళొస్తాను" అని "డాక్టర్‌గారితో ఒక్క మాట చెప్పి వెళ్తాను" అంటూ గభాలున పైకి లేచాడు.

"డాక్టరుగారు ఊళ్ళో లెరు!" అంది సుధ.

"అంటే ?"

"నీకు తెలీదు. నెలరోజులుగా నువ్వు బెడ్ మీద వున్నావు. యిరవైరోజుల క్రితం ఆంధ్రదేశంలో మరచిపోరాని ఓ ఘోర దుర్ఘటన జరిగింది. దివిసీమ మొత్తం పెను తుఫానుకు గురై, వేలాది మందిని పొట్ట బెట్టుకుంది.

"ఆఁ!" భూమి కంపించినట్టు అదిరి పడ్డాడు శివ.

"వైద్య సదుపాయాలు చూడ్డానికి కరుణాకర్ అక్కడికే వెళ్ళాడు. పదిహేను రోజులు దాటింది..." సుధ చెప్పడం పూర్తి కాక ముందే "బాలా!" అంటూ గావుకేక వేసి బయటకు పరుగెత్తాడు శివ.

* * *

ప్రళయకాల మహమ్మారిలా తుఫాన్ రక్కసి తన కసి తీర్చుకొని, కదలిపోయిన తరువాత ఆ ప్రాంతమంతా నిర్మానుష్యంగా — నిస్తేజంగా—నిరామయమై వుంది.

ఊరులేదు—వాడలేదు!

(గత సంచిక తరువాయి)

ఇల్లులేదు — పొలంలేదు!!

జనంలేరు — ధనంలేదు!!!

అంతా శూన్యం ...

జలమయం ... !!

...భయంకర నిశ్శబ్దం ...

అగమ్యగోచరం ...

కాని —

'శివ పార్వతుల' దేవాలయం మాత్రం చెక్కుచెదర లేదు.

శివ దేవాలయం దగ్గరకు వచ్చాడు.

అతని గుండె బ్రద్దలయింది.

తన బాల ఎక్కడ?

తన ఇల్లెక్కడ?

అమ్మమ్మ...ఎక్కడ??

అసలు ఊరెక్కడ???

ఆ నిర్జన ప్రదేశంలో ఏకాకిగా నిలిచి శూన్యంలోకి చూస్తున్న శివకి కన్నీరు కడవలైంది.

> **జరిగిన కథ 2–** మేనత్త మేనమామ బిడ్డలు శివ – బాలలు. శివ చక్కటి చిత్రకారుడు. బాల నాట్య మయూరి. ఒకరంటే మరొకరికి ఎనలేని ప్రేమ. ఆ కొండల్లో, కోనల్లో ఆడుతూ, పాడుతూ ఏ అదుపూ అడ్డూ లేకుండా సంచరిస్తుంటారు ఆ ప్రేమికులు. బాల అన్న సత్యం కొనితెచ్చిన జడకుచ్చుల్ని వదిన కనకం మంటల్లోకి విసురుతుంది. అది చూచిన శివ యిల్లు వదలి పట్నంలో సుధా పబ్లిసిటీలో చేరి కష్టపడి బంగారు జడ కుచ్చులు కొంటాడు. ఇంతలో నిచ్చెనమీద నుండి జారి పడి కరుణాకర్ ఆస్పత్రిలో చేరతాడు.

ఎదురుగ్గా దేవాలయం గోడల మీద కోతి బొమ్మ జడకుచ్చులతో వున్న బాల బొమ్మ కనిపించడంతో శివకి మరింత దుఃఖం పొంగు కొచ్చింది.

పరుగెత్తికెళ్లి ఆ బొమ్మలకు తల బాదు కున్నాడు.

"బాలా...! బాలా...!" అంటూ గుండెలు పగిలేలా పిలిపిస్తుంటే – అతని ఆర్తనాదానికి ప్రకృతి మాత హృదయం తరుక్కుపోయింది. 'శివ పార్వతులు' నిస్సహాయంగా చూస్తూ వుండిపోయారు.

అంతలో —

"బాబూ! శివా!" అన్న పిలుపు లీలగా విన్పించింది.

చప్పున తల తిప్పి చూశాడు శివ.

సాధు తాత!

వెయ్యేనుగుల బలమొచ్చినట్టు పరుగెత్తు కొచ్చి, "తాతా!" అంటూ అతని ఒడిలో వాలిపోయాడు శివ.

"అయిపోయింది బాబూ! సర్వనాశనం అయిపోయింది. గంగమ్మ తల్లి పగబట్టి — వూళ్ళకు వూళ్ళనే తన పొట్టన బెట్టుకుంది" అంటూ బావురు మన్నాడు సాధు తాత.

"తాతా! బాల, నాయనమ్మల జాడ ఏమైనా తెల్సిందా?" శివ ఆత్రుతను అణచుకోలేక గబ గబా అడిగాడు.

"ఎలా తెలుస్తుంది బాబూ! తుఫానొచ్చి యిరవైరోజులయ్యింది. ఆ రాత్రి నేను పక్కూరులో వున్నాను – గనుక ప్రాణాలు దక్కాయి. 'ఎవరైనా కనిపిస్తారేమో'నని రోజూ ఈ దేవాలయం దగ్గరకు వస్తున్నాను

నాయనమ్మ, సత్యం, కౌశికం, ఆఖరికి బాల... ఒక్కరూ మిగిలినట్లు లేదు బాబూ!''

శివకు నెత్తిమీద పిడుగు పడినట్లయింది. కాళ్లకింద భూమి ఒక్కసారిగా కృంగినట్లనిపించింది.

''బాలా!'' అంటూ దిక్కులు పిక్కటిల్లేలా రోదించాడు శివ!

* * *

అతని కళ్లకు గోడమీదున్న 'బాల'రూపం ప్రకోపించిన ప్రకృతి గావించిన విలయతాండవంలా నర్తించడం కన్పించింది

* * *

దివి సీమలో–

జల ప్రళయానికి బలైపోగా మిగిలినవారి కోసం పునరావాస సౌకర్యాల ఏర్పాటు జరుగుతున్న ప్రాంతాలన్నీ గాలించాడు– శివ.

నిరాశే మిగిలింది.

అన్న పానీయాలు మర్చిపోయాడు.

నిద్రాదేవి– పిలుపుకందని దూరమైంది.

బికారిలా తయారయ్యాడు.

కన్ను మూసినా, తెరచినా బాలే!

* * *

రోజులూ...

వారాలూ...

నెలల తరబడి 'బాల' కోసం అన్వేషించాడు. ఫలితం కన్పించలేదు. పిచ్చివానిలా పట్నం వీధుల్లో పడ్డాడు– శివ.

చేతిలో బంగారు జడకుచ్చులున్న పెట్టెను మాత్రం విడిచిపెట్టలేదు.

మతిలేని వానిలా తిరుగుతోన్న శివకు అన్న పానాదులు లేని కారణం చేత కాళ్లు తేలిపోతున్నాయ్. బైర్లు కమ్మిన కండ్లకు దారీ తెన్నూ కనిపించటం లేదు. గమ్యం తెలీని నడకతో ఎదురుగ్గా వస్తోన్న కారుకింద తూలి పడ్డాడు.

ఆ కారు డాక్టర్ కరుణాకర్‌ది.

సడన్ బ్రేకుతో కారాపి– శివని చూసి ఆశ్చర్యపోయాడు– డాక్టర్ కరుణాకర్.

''శివా! ఏమిటిలా తయారయ్యావ్!'' ఆశ్చర్యంగా ప్రశ్నించాడు కరుణాకర్.

డాక్టర్‌ని చూడ్డంతోనే శివకు దుఃఖం ఆగింది కాదు.

జరిగింది చెప్పాడు.

నా అన్న వారంతా బలైపోయారు.

నా బాల కూడా చచ్చిపోయింది.

''ఇక నాకీ బ్రతుకెందుకుడాక్టర్?'' చిన్న పిలాడిలా బావురుమన్నాడు శివ.

బాలను శివ ఎంత గాఢంగా ప్రేమించి, ఆరాధిస్తున్నాడో కరుణాకర్‌కి అర్థమైంది.

జాలితో అతని హృదయం ఆర్ద్రమైంది శివని కారులో ఎక్కించుకొని ఆస్పత్రిలోని తన ప్రయివేట్ రూమ్‌కి తీసుకెళ్లాడు కరుణాకర్

* * *

''శివ! కనీ వినీ ఎరుగని ఘోర తుఫాను వల్ల నీలాంటి వారెంతోమంది అనాథలయ్యారు పోయినవారి గురించి దిగులు పడక ఆత్మ స్థైర్యంతో ముందడుగు వేయాలి. నా మాట విను నీలో అపూర్వమైన కళ వుంది ఆ కళా జ్యోతిని వెలికితీసి ప్రపంచానికి వెలుగునివ్వు. ప్రఖ్యాత కళాకారునిగా రూపు దాల్చు. అమరమూర్తియైన నీ బాల సజీవ మూర్తియై నిలిచిపోవాలి. నీ ఔన్నత్యానికి గర్వించడమే కాక ఆమెకు ఆత్మ శాంతి కూడా లభిస్తుంది'' డాక్టర్ కరుణాకర్ మాటలకు శివ ఉత్తేజితుడయ్యాడు.

అవును!

తను ఏకాకి !!

తాను, వచ్చి సాధించే దేముంది.



ప్రేమ దేవత

తన లక్ష్యాన్ని చిత్రలేఖనంపట్ల కేంద్రీకరించాలి.

అపురూపమైన కళా ఖండాలు రూపొందించాలి.

''అంతే !!!

డాక్టర్ కరుణాకరం ప్రోత్సాహంతో శివ 'ఆర్టు గ్యాలరీ'కి అంకితమయ్యాడు.

అజంతా,

అమరావతి,

ఎల్లోరా, తాజ్‌మహల్...

ప్రపంచ ప్రఖ్యాతి గాంచిన కట్టడాల చిత్రాలకు శివ కుంచెతో జీవం పోశాడు!!!

శివ గీసిన చిత్రాలు చూసి, దిగ్భ్రాంతుడయాడు— కరుణాకర్.

పెద్ద హాలులో—

'ఆర్ట్ ఎగ్జిబిషన్' ఏర్పాటు చేశాడు.

శివ వేసిన ఆయిల్ పెయింట్స్‌తో 'ఆర్ట్ గ్యాలరీ' మనోహర సుందర మహల్‌గా మారింది.

తండోపతండాలుగా వచ్చి చూస్తోన్న అభిమానులు శివ చిత్తరువులను చూసి, ఆశ్చర్యపోయారు.

'సజీవ చిత్రాలా'...!

—అన్నంతటి అనుభూతికి లోనయ్యారు.

ఎవరెంత ప్రశంసించినా— శివ మాత్రం కన్నెత్తి చూడలేదు. పన్నెత్తి మాటాడలేదు.

చిర్నవ్వుతో— మౌనంగానే తనపని తాను చేసుకుపోతుండేవాడు.

* * *

భారతీదేవి—

పూజా మందిరంలో శ్రీ వెంకటేశ్వర స్వామికి పూజ కానిచ్చి— హారతిచ్చి హాలులోకి వచ్చింది.

కరుణాకర్ మేడమెట్లు దిగి, కిందికి వచ్చాడు.

''అమ్మా! ఈవేళ నువ్వు నాతో తప్పకుండా రావాలి'' అన్నాడు.

భారతీదేవి చిర్నవ్వు నవ్వింది.

''ఎందుకు బాబూ...?''

''ఆర్ట్ గ్యాలరీ ఏర్పాటు చేశాను. ఈ రోజు అన్ని చిత్రాలను ప్రదర్శనలో చూపిస్తారు. ఆ చిత్రాలను చూస్తే ఎంతగానో ఆనందిస్తావు. కాదనకమ్మా!''

''నేనెందుకు బాబూ! కోడలూ, నువ్వూ

వెళ్లిరండి. అదే నాకు ఆనందం.'' చెప్పింది భారతీదేవి.

సరిగ్గా అదే సమయంలో—

మేడ మెట్లమీదికొచ్చి నిలబడింది బాల.

భారతీదేవి బాలను చూసింది.

'అమ్మా! త్రిపుర సుందరీ! ఒక్కసారిలా రామ్మా!''

బాల నిస్తేజంగా దిగి వచ్చింది.

''అబ్బాయి ఎక్కడికో తీసుకెళ్తానంటు న్నాడు— సరదాగా అలా వెళ్లిరామ్మా!''

''నేనా!''

బిత్తర చూపులు చూస్తూ అడిగింది బాల.

కరుణాకర్ తల్లికి ఏదో చెప్పబోయేడు. ఈలోగానే భారతీదేవి అంది.

''ముద్దూ, ముచ్చటా ఈ వయసులో కాకపోతే... యింకెప్పుడు బాబూ! ఇంత వరకూ యిద్దరూ కలిసి ఎక్కడికీ వెళ్లలేదు. ఈ రోజు తప్పక వెళ్లాలి'' అని కోడలితో ''అమ్మా! త్రిపురా! త్వరగా తయారై అబ్బాయితో వెళ్లు'' అంటూ పూజా మందిరం వేపు దారి తీసింది.

ఇద్దరూ కలిసి వెళ్లక తప్పింది కాదు.

*　　*　　*

ఆర్ట్ గ్యాలరీ—

మొత్తం కొవ్వొత్తి దీపాలతో—అందంగా అపురూపంగా అలంకరించబడి వుంది.

దేదీప్యమానంగా వెలుగుతోన్న ఆ దీపాల కాంతిలో ఒక్కొక్క 'బొమ్మ' ఒక్కొక్క కథ చెప్తుంది.

గ్యాలరీలోకి అడుగు పెట్టింది బాల.

ఎదురుగ్గా చూసింది.

ఒక్కసారి ఠక్కున ఆగిపోయింది.

తమ ఊరి దేవాలయం గోడల మీద— శివ గీసిన బొమ్మలకు— యీ బొమ్మలు ప్రతి రూపాలు.

'కోతి బొమ్మ'...

'జడకుచ్చులతో వున్న పదేళ్ల బాల...'

'చీపురుపుల్లలకట్ట' తలమీద పెట్టుకొని పచ్చని పొలాల గట్లమీద... వదిలంగా పరుగెత్తున్న పదారేళ్ల బాల...'

'వల్లెవాటు ఒంటికి చుట్టి, పారే ఏటిలో కెరటాలు తొక్కుతూ జలకాలాడుతున్న బాల...'

'చివురు కొమ్మల్లో చిలకలా కూచున్న బాల...'

'గడ్డి మొక్కల మధ్య గంధర్వ కన్యలా కూచున్న ఆమె మోమును తేనె పుష్పమని భ్రమ చెందిన భ్రమరం... తన చుట్టూ తిరుగుతూంటే... భీతహరిణలా బిత్తర చూపులు చూస్తున్న బాల...'

ఇలా ఎన్నో... బొమ్మలు...

అంటే... ఈ బొమ్మలన్నీ 'బావ' గీసినవేనా?

బాల కళ్లు గిర్రుమన్నాయ్—

మొత్తం చిత్తరువుల వేపు దృష్టి పారించింది.

ఏ బొమ్మను చూసినా... అద్దంలో తన ప్రతిబింబాన్ని చూసుకున్నట్టుంది— బాలకు.

ఆమెకు తెలీకుండానే ఆమెలో ప్రకంపన ప్రారంభమైంది.

సందేహం లేదు!

అన్నీ బావ గీసిన బొమ్మలే!

బాల మనసులో కోటి కోయిలలు ఒక్కసారి గొంతెత్తి కూశాయ్.

ముఖం కళకళ్లాడింది.

అధరాలు అదిరాయి— అమితానందంతో.

మనసు పూలరథంలా గాలిలోకి ఎగిరింది.

ఉత్సాహం... ఉద్వేగం...

ఆనందం... ఆశ్చర్యం...

లోపల గదిలో—

అంతవరకూ ఎవరికంటా బడకుండా ఒక ప్రత్యేకించిన రూములో 'బాల' ఆయిల్ పెయింట్‌ని పూర్తిచేసి— బంగారు జడ కుచ్చులు ధరింపజేయడానికి సిద్ధమౌతున్న 'శివ'కి ఆ చిత్తరువులోంచి ''బాల'' మధురమైన రాగాలాపనతో తననే పిలిచినట్టయి ఉలిక్కి పడ్డాడు శివ.

అతని అంతరంగం...

బాల ఊహల్లో తేలి పోయింది.

ఆ ఆనందమే గానమై, ప్రాణమై... ప్రతిధ్వనించింది.

ఆ పాటకు—

ప్రాంగణంలో నిలబడ్డ 'బాల' ఒక్కసారి త్రుళ్లిపడింది.

కాళ్లు శ్రుతి కలిపాయ్.

చేతులు నటరాజ భంగిమనందుకున్నాయ్.

గజ్జెలు ఘల్లు ఘల్లు మన్నాయ్.

శివ పాట తారస్థాయి నందుకుంది.

గానంలో లీనమైంది— బాల.

ఇద్దరూ ఊహా జీవులే!

ఇద్దరిదీ ఊహా ప్రపంచమే!!

పరిసరాలు కన్పించలేదు.

పరుల మాట విన్పించలేదు.

శివ పాడుతూ ముందుకొచ్చాడు.

బాల వర్తిస్తూ భావనా జగత్తులో కెగిరిపోయింది.


ఆ దీపాల వెలుగులో—ఆ దేదీప్య కాంతిలో 'బాల' నృత్యం చూసి కరుణాకర్ ఆశ్చర్య పోయాడు.

బాలలో యింతటి కళా నైపుణ్యం వుందా?

శివ—బాలలు ఆట పాటలకు శ్రోతలు చెవులు రిక్కించారు.

పాట చరమాంకం చేరింది.

అంతే!



ప్రేమ దేవత

ఉన్నట్టుండి ఒక్కసారి బాల చీరకు వెలుగుతోన్న కొవ్వొత్తి అంటుకుంది.

బాలకు తెలియదు.

శివ చూశాడు.

బాల...!

తన... అందాల బాల!

బ్రతికే వుంది!

తనకోసం వచ్చింది!!

తనను వెదుక్కుంటూ వచ్చింది!!!

శివ ఆనందం తరంగాల మీద పూల పడవలా తేలిపోయాడు.

కాని... అప్పటికే—

ఒక్కసారి చీరలు అంటుకున్న జ్వాలలు ఉవ్వెత్తున పైకి లేచాయ్.

"బాలా!" అంటూ ముందు కురికాడు శివ.

ఆ పిలుపుకి ప్రాంగణం ప్రతిధ్వనించింది.

బాల ముందుకి చూసింది. ఎదురుగ్గా తన ప్రాణం.

"బావా!" అంటూ శివవేపు పరుగెత్తింది.

అగ్ని జ్వాలలు...

బాలను రక్షించాలి...

శివ ఒక్కూపున ముందు కురికాడు.

పైన వేలాడుతోన్న ఆయిల్ పెయింట్‌కి నిప్పంటుకొని— అమాంతంగా ముందుకు దూసుకువస్తోన్న 'శివ' కళ్లమీద పడింది.

అంతే!

"బాలా!" అంటూ కెవ్వుమని కళ్లు మూసుకున్నాడు— శివ.

* * *

ఆస్పత్రిలో—

డాక్టర్ కరుణాకర్ 'శివ' కళ్లకు కట్టు కట్టాడు.

* * *

బాల—

గదిలో వున్నా ఆమె మనస్సంతా 'బావ' చుట్టూనే పరిభ్రమిస్తోంది.

'బావకు ఎలా వుందో?'

'కంటికి ప్రమాదం జరుగలేదు కదా?'

ఎలా తెలుస్తుంది?!

ఎవర్ని అడగను?

ఏలా కలుసుకోను?

ఏలా వెళ్లగలదు?

దైవం — దయ్యం

మానవుడే దైవం
మహితాత్ముడైతే
మానవుడే దయ్యం
మలినాత్ముడైతే

జనని

ఒంటిమీద ఈగ వాలితే
ఓర్వ నశిస్తుంది వెంటనే.
నవమాసాలు గర్భస్థ శిశువుని
ప్రేమతో భరిస్తుంది జనని!

— చలా రాధాకృష్ణ శర్మ

తనినాడు ఓ బంగారు పంజరంలో చిలక.

బయట పడలేదు.

బావను కలుసుకోలేదు.

క్షణక్షణానికి శివకోసం ఆమెలో ఆరాటం అధికం కాసాగింది.

* * *

శివ కళ్లకు కట్టు కట్టి— డాక్టర్ కరుణాకర్ గబగబా తన ప్రయివేట్ రూమ్ లోనికి వచ్చాడు. అలసటగా కుర్చీ లో కూర్చున్నాడు.

అతనిలో ఆలోచనలు కందిరీగల్లా ముసురుకున్నాయ్.

ఆర్ట్స్ గ్యాలరీలో—

శివ బొమ్మలను చూసి, బాల ఎందుకలా ప్రవర్తించింది?

ఆలోచనలు...

ఎడతెరిపిలేని ఆలోచనలు...

ఉన్నట్టుండి — ఒక్కసారి డాక్టర్ కరుణాకర్ మనసులో ఏదో తళుక్కుమంది.

అమాంతంగా పైకి లేచాడు.

* * *

"అయ్యో తల్లీ! ఎంత ప్రమాదం తప్పింది!" అంటూ కోడలికితప్పిన ప్రమాదం గురించి విని, నిర్ఘాంతపోయింది భారతీదేవి.

ఇంతలో కరుణాకర్ వచ్చాడు.

"అవునమ్మా! పాపం 'శివ' ఆ సమయంలో మన 'త్రిపుర'ను రక్షించకపోతే— త్రిపుర మనకు దక్కేది కాదు" అన్నాడు వస్తూ.

'శివ' మాట ఎత్తడంతో ఒక్కసారి కలవరపడింది బాల.

కరుణాకర్ ఆమె ముఖ కవళికలు గమనించాడు.

"పోనీలే బాబూ! భగవంతుడు చల్లగా చూశాడు" అంది నిట్టూరుస్తూ భారతీదేవి.

"కాని... శివ కళ్ళు అగ్నికి బాగా దెబ్బ తిన్నాయ్. ఆపరేషన్ చేస్తే కళ్ళు రావచ్చు. లేదా శాశ్వతంగా గుడ్డివాడు కావచ్చు..."

షాక్ తింది- బాల. "లేదు... బావ గుడ్డివాడు కావడానికి వీల్లేదు"అని మనసులో ఆందోళనను ఆపుకోలేక- "డాక్టరుగారూ శివ..." ఏదో చెప్పబోయి పొంగుకొస్తున్న దుఃఖాన్ని అపుకుంటూ ఆగిపోయింది—బాల.

"పాపం! తనని రక్షించడంతో శివ కళ్ళకు ప్రమాదం జరిగిందని తెలిసి బాల కంపించి పోతోంది. నా తల్లికి ఎంత జాలిగుండె!" భారతీదేవి- బాలను గుండెలకు హత్తు కుంటూ, కొడుకుతో అంది.

కరుణాకర్- "అవునమ్మా! అంతే!" అంటూ భారంగా అక్కడ్నుంచి కదిలాడు.

*　　*　　*

బెడ్‌మీద-

శివ పడుకొని వున్నాడు.

క్రమంగా తెలివి వస్తోంది. కాని, అంతా చీకటి. చేతులతో కళ్ళు తడుముకున్నాడు. బ్యాండేజీ చుట్టబడి వుంది. గభాలున విప్పుకోబోయాడు.

"ఆగుశివా!" డాక్టర్ కరుణాకర్ వస్తూ అన్నాడు.

"డాక్టర్ గారూ! నాకేమీ కనిపించడం లేదు..." ఆందోళనగా అడిగాడు శివ.

"ప్రమాదం లేదు. అగ్నిసెగ బాగా తగలడం వలన కళ్ళకు కట్టు కట్టవలసి వచ్చింది. అంతే!" అన్నాడు— యింజక్షన్ యిస్తూ.

"డాక్టరుగారూ! నా బాల బ్రతికే వుంది. ఆర్ట్ గ్యాలరీలోకి వచ్చింది. ఒక్కసారి కళ్లారా చూడాలి. మనసారా మాట్లాడాలి. దయచేసి నా కట్లు విప్పండి... డాక్టరుగారూ'" ప్రాధేయపూర్వకంగా రెండు చేతులూ ఎత్తి నమస్కరించాడు- శివ.

అదిరిపడ్డాడు కరుణాకర్!

అతని మనసులో ఆందోళన- అలజడి- ఉవ్వెత్తున లేచాయ్.

అయితే, శివ ఆరాధ్య దేవత 'బాల'న్న మాట!


సప్త సముద్రాలు ఒక్కసారి పొంగి, తనపై పడినట్లనిపించింది— కరుణాకర్‌కి.

"డాక్టరుగారూ! బంగారు జడకుచ్చులు తెస్తానని నా బాలకి ప్రమాణం చేసి మరీ చెప్పాను. ఇదిగో... ఆ పెట్టె. ఈ జడ కుచ్చుల్ని సంపాదించి, నా బాల కోర్కె తీర్చాలన్న తపనతోనే, బాలను, ఉన్న ఊరిని, కన్నవారిని... అందర్నీ విడిచిపెట్టి యింత దూరంవచ్చాను. జడకుచ్చుల్ని సంపాదించాను. నా బాలకు అందించాలని ఆనందంగా వెళ్లిన నాకునిర్మానుష్యమైనఊరు,వల్లకాడైనిరాశను మిగిల్చింది. అప్పట్నుండీ మతిలేని వాడినై గతిలేని నేను- గమ్యం తెలీక- బాలను వెదుకుతున్నాను. దైవికంగా ఇప్పుడు కనిపించింది. ఈ జడకుచ్చుల్ని నా ప్రాణప్రదంగా ఎలా దాచుకున్నానో చూడండిడాక్టరుగారూ" అంటూ పక్కనే వున్న పెట్టెను తడిమి గుండెల దగ్గరకు తీసికున్నాడు— శివ.

దాక్టర్ కళ్ళు జలపాతాలయ్యాయ్!

శివ ఆపలేదు.

"మీకు తెలీదు డాక్టర్‌గారూ! నన్ను చూడకపోతే బాల ఒక్కక్షణం కూడా వుండ లేదు. బాలను నేను వెదుకుతున్నట్టే ...



ధర్మపథం

బులుసు వేంకటరమణయ్య

భగవానుడంటే

గీతోపదేశం చేసిన కృష్ణభగవానుని గూర్చి చెప్పినప్పుడు భగవద్గీతలో "శ్రీ భగవానువాచ—" అనే కాన ఒస్తుంది. "శ్రీకృష్ణ ఉవాచ" అని చెప్పినట్లు కానరాదు. అందువల్ల భగవానుడంటే అవతార పురుషుడే అని అందరికీ అర్ధమవుతుంది. ఇతరులను భగవచ్ఛబ్దంలో పేర్కొనడం తప్పనే భ్రాంతి కూడా కలుగుతుంది.

భగవాన్ సత్యసాయిబాబా "చిన్నకథ"లో సంగ్రహంగా చెప్పిన నీతిని విపులీకరిస్తూ 'ధర్మపథం' చెపుతూ, వారి నామం ఉదహరించడం ధర్మం కాబట్టి 'భగవాన్ శ్రీ సత్యసాయి చిన్న కథ ననుసరించి" అని వ్రాయడం జరుగుతున్నది. వారిని "భగవాన్" అని సంబోధించడం సహించని ఒక వ్యక్తి ఒకే రోజు రెండు జాబులు వ్రాసి రెండు ఊళ్ళలో పోస్టు చెయ్యగా నాకు అందాయి. నాకు భగవద్గీత అంటే ఏమిటో తెలియదని, కనీసం దానిని చూచి అయినా ఉండనని, చూసివుంటే అలా వ్రాసి వుండనని, మహాపీయులు నిందాపూర్వకంగా ఏమేమో వ్రాశాడు. అంతకు ముందు మరొక వ్యక్తి నేను సాయిబాబా 'భజన'ను మానితే బాగుంటుందన్నాడు. మొదటివ్యక్తి ఉద్రేకంతో నాకు వేదాంతాది శాస్త్రజ్ఞానం లేదని, ధర్మపథం పేరుతో హిందూమత విరుద్ధ ధర్మాలను బోధిస్తూ జనుల హృదయాలను కలుషితం చేస్తున్నట్లు వ్రాశాడు. నేను శాస్త్రజ్ఞుడనని చెప్పలేదు. శాస్త్రజ్ఞుల కోసం వ్రాయనూ లేదు. జనసామాన్యానికి ఉపయోగపడేవని తోచిన వాటిని సులభ మార్గాన తెలుపగోరి వ్రాస్తున్నాను. లేఖకుని వంటి శాస్త్రజ్ఞునకు నచ్చకపోతే ఏమీ చెయ్యలేను.

భగవచ్ఛబ్దానికి భగవంతుడనే ఒక్క అర్థమే కాదు. పూజ్యుడనే అర్థం కూడా ఉన్నది. సందేహం వుంటే నిఘంటువులు తిరగవెయ్యవచ్చు. మహానీయులని తోచిన పూజ్యులను 'భగవాన్' అని చెప్పడం సంప్రదాయ సిద్ధమే కాని విరుద్ధం కాదు. సర్వ మతాలకూ సంబంధించిన విషయాలు చెప్తున్నాను కాని, హిందూ మతాన్ని ఉద్ధరిస్తున్నట్లు చెప్పలేదు కూడా. లేఖకుడు భగవచ్ఛబ్దార్థాన్ని గ్రహించగలడని అనుకుంటున్నాను.

ప్రేమదేవత

నన్ను కూడా బాల వెతుకుతోంటోంది. నా బాల పచ్చపావడా కట్టుకొని, జడకుచ్చులు పెట్టుకొని, పూలజడ వేసుకుంటే, ఎలా వుంటుందో తెల్సా డాక్టర్‌గారూ ? కావ్యానికందని కమనీయరూపం, చిత్రానికందని చిద్విలాసం, శిల్పి మలచలేని మెరుపుతీగ. ప్రపంచంలోని అందాన్నంతటినీ కూడగట్టి, తన నైపుణ్యాన్ని చాటుకోవాలని సృష్టికర్త తీరిగ్గా తీరికూర్చుని చేసిన అపరంజి బొమ్మ— నా బాల. ఈ డ కుచ్చుల్ని నా బాల చూసినప్పుడు ... ఆ కళ్ళల్లో కనిపించే... కాంతిని చూడాలి. తృప్తిని చూడాలి ఆనందాన్ని చూడాలి. అందుకే నా కళ్ళు తెరిపించి, చూపును ప్రసాదించండి. ఒక్కసారి బాలను చూసి, శాశ్వతంగా గుడ్డివాడ్నయి పోయినా ఫర్వాలేదు. —"

శివగద్గద స్వరంతో విలపిస్తోంటే డాక్టర్ కరుణాకర్ కళ్ళు చెమ్మగిల్లాయ్.

కర్చీఫ్‌లో కళ్ళొత్తుకున్నాడు.

"త్వరలోనే నీకు కళ్ళొచ్చేలా చేస్తాను. ధైర్యంగా వుండు." అని చెప్పి—అక్కడుంచి బయర్దేరాడు.

"బాలా !"

— శివ కోసం అల్లాడిపోతున్న బాల — కరుణాకర్ పిలుపుతో తిరిగి చూసింది.

బిత్తర పోయాయి ఆమె కళ్ళు.

డాక్టరు శివ, తమ ప్రేమ గురించి చెప్పాడా ?

చెప్తే కరుణాకర్ భావాలెలా వుంటాయ్.

తన జీవితం ఏమౌతుంది ?

కళ్లెత్తి కరుణాకర్ వేపు తేరపార జూసింది— బాల.

నిశ్చలంగా, స్థిరంగా నిలబడి వున్నారు. కరుణాకర్.

"పాపం ! శివ పరిస్థితి తలంచుకుంటే దయనీయంగావుంది. ఏ వూరు అని అడిగినా, ఎవరున్నారని అడిగినా ఏం చెప్పడం లేదు. ఎంతడిగినా తనకు ఎవరూ లేరని మాత్రం అంటున్నాడు.", అన్నాడు గంభీరంగా కరుణాకర్.

బాల కళ్ళు దించుకొని, నిశ్చలంగా ఉండిపోయింది. మనసంతా ఆలోచనలతో సుళ్ళు తిరుగుతోంది.

'అంటే— తను ఈ డాక్టరుకు భార్యనయ్యానన్న సంగతి — శివకు తెలిసిందా ? తెలిసే నిజం చెప్పలేదా ?'


ఆమె ఆలోచనలు ఓకొలిక్కిరాక ముందే— కరుణాకర్ అందుకున్నాడు.

"చూడు బాలా ! నేను డాక్టర్‌ని. నా ఆశయాల్ని పూర్తిచేయవలసినబాధ్యత నీ మీద కూడావుంది. పాపం శివ మానసికంగా బాగా దెబ్బతిని వున్నాడు. కొన్నాళ్ళు నువ్వు—అతనికి నర్సుగా సపర్యలు చేస్తే..."

"నేనా !" దెబ్బతిన్న లేడిలా త్రుళ్లి పడింది— బాల.

"తప్పేముంది ! ఒక ప్రాణిని కాపాడవలసిన ధర్మం మన మీద వుంది. రెడీగా వుండు. ఇప్పుడే వస్తాను." అంటూ బాల జవాబుకు ఎదురు చూడకుండా గబ గబా అక్కణ్ణించి నడిచాడు— కరుణాకర్.

(ఇంకా ఉంది)



సర్పంచిగా ఎన్నికయిం తర్వాత ఏదో రకంగా ప్రధానమంత్రి కావాలని— బతికుండగానే శిలావిగ్రహం ఏర్పాటు చేయించుకోవాలి— క్యూలో నిలబడకుండా కి ర స నా యి లు— డొనేషన్లు కట్టకుండా పిల్లలకు కాన్వెంటులో సీట్లు సంపాదించాలని రామ్మూర్తి ఎప్పుడూ ముచ్చట పడలేదు సరికదా నిజంగా ఆశ పడలేదు.

అసాధారణమైన కోరికలు రామ్మూర్తికి లేవు— అతగాడికున్న చిన్న కోరికల్లా సొంత యిల్లు కట్టుకోవాలని. అందుక్కారణం అతను అద్దెకుంటున్న ఇల్లు అగ్గిపెట్టెలా వుండే రేకుల షెడ్డు కాదు. కరెంటు బిల్లు గురించి అతను గాని— నీళ్ల పంపు గురించి రామ్మూర్తి భార్యగాని ఇంటి యజమానితో వెరైటీ కోసం కూడా పోట్లాడి ఎరగరు.

"ఈ అద్దె కొంపల్లో నేనింక సంసారం చెయ్యలేను... సుబ్బారావుగార్లా మనం కూడా ఎంచక్కా ఇల్లు కట్టుకుంటే...?!"— అని ఆవిడ రామ్మూర్తి చెవిలో మల్టీస్టోరీ బిల్డింగు కట్టలేదు.

రామ్మూర్తికి మందంటే మోజు లేదు— పెళ్లాంతో చట్టాపట్టా లేసుకుంటూ సినిమాలకు తిరగాలన్న షోకు అసలు లేదు. మూడు ముక్కలు తిప్పి గుర్రాలమీద పరిగెత్తి బేంకుల పొట్ట పెంచాలని బొత్తిగా లేదు. అతగాడికున్న ఇష్టమల్లా పూల మొక్కలు పెంచటం, విరగబూసిన పూలను చూస్తూ సమస్యల్ని— ప్రపంచాన్ని మర్చిపోవడం అంటే ప్రాణం.

అవసరమైతే అప్పడగడానికి సంకోచిస్తాడేమోగాని ఎవరింట్లోనేనా కొత్త రకం పూల మొక్క కన్పిస్తే మాత్రం కించిత్ కూడా మొహమాట పడకుండా అడిగి తెచ్చి ఇంట్లో పాత్తాడు.

రామ్మూర్తి ఏ యింట్లో అద్దెకున్నా ఆ యిల్లు అరణ్య మధ్యలో వున్న పర్ణశాలగా మారిపోతుంది. అందుకే రామ్మూర్తి భార్య సంసారం కాకుండా వనవాసం చేస్తున్నట్లు ఫీలవుతుంది.

"అయినా ఈయనకు ఇదేం వెర్రో! కొంపనిండా అడ్డమైన మొక్కలు తెచ్చి పాత్తారు. చోటు చాలకపోతే నా నెత్తినో డబ్బా పెట్టి అందులో ఏ మర్రిచెట్టో పాతేలా వున్నారు..."— అని పలుమార్లు మనసులోనూ, సాధ్యమైనన్ని సార్లు భర్తతోనూ అంది. ఎదురుగా రంభ డ్యాన్సు చేసినా చలించని రుషిగార్లా రామ్మూర్తి ముఖంమీద హాసరేఖల్ని గీసేసి జారుకునే వాడు.

ఇల్లు మారవలసి వచ్చినప్పుడు మాత్రం చాక్లెట్లు దొరకని చిన్న పిల్లాడిలా బావురుమంటాడు. ఎంతో ప్రేమగా పెంచుకున్న మొక్కల్ని విడిచి వెళ్లాలంటే గుండె చితికి పోయేది. అలా చీటికి మాటికి గుండె నలిగి పోవడం మంచిది కాదని ఇల్లు కట్టుకోవాలన్న కృత నిశ్చయాని కొచ్చేడు రాంమూర్తి.

నానా అవస్థలు పడి ఆఫీసులో హవుస్

లోన్ గొంతు కేసుకుంటున్నాడు. పెళ్లయ్యాకా ఇద్దరు పిల్లలకు తండ్రికావడం మినహా మరో విషయంలో ప్రయోజకత్వం చూపించని మొగుణ్ణి చూసి బోల్డంత సంతోషించింది రాంమూర్తి భార్య.

..ఇంటి చుట్టూ అందమైన పూల మొక్కలు... పూలతీగెలు ప్రహరీ చూట్టూ, మత్తుగా కదిలే చెట్లగాలి అతని కళ్లల్లో కదిలి కంటిమీద కునుకు లేకుండా చెయ్యడంతో వుబ్బితబ్బిబ్బయ్యేడు... అతగాడి ఆనందానికి అవధి లేదు.

* * *

గాలికి కొట్టుకొచ్చినట్లు అక్కడక్కడ నాలుగైదు ఇళ్లు పూర్తయ్యేయి. అతను కొనుక్కున్న స్థలం దగ్గర మరోజత ఇళ్లు పునాదులు దాటేయి అవి మినహా, అక్కడ పనిచేసే కూలీల పాకలు తప్ప మరేం లేవు.

ఇంటి పని గురించి మూడు నెలలు ఆఫీసుకు సెలవు పెట్టేడు తన స్థలంలో వున్న తుప్పల్ని కొట్టించేడు. చుట్టూ అందాకా తీగతో కంచెలా ఏర్పాటు చేయించేడు ఓ మూలగా సిమెంటు రేకులతో సిమెంటు వగైరాదులు వుంచడానికి అవుట్ హవుస్‌లా కట్టించేడు

మంచిరోజు చూసి ఇంటికి పునాదివేసేడు.

ఇంటిపని ప్రారంభం కాగానే ప్రహరీ చుట్టూ చెట్లు కూడా నాటించేడు. పనికి అడ్డంరాని చోట్ల పూల మొక్కలు నాటించేడు

రోజూ వుదయం నుంచి సాయంత్రందాకా ఎండలో నుల్చుని పన్జేయడం చెడ్డ చిరాకనిపించింది కనీసం ఓ గంట విశ్రాంతి తీసుకోడానికి చుట్టుపక్కల ఓ చెట్టుకూడాలేదు... వున్న ఒక్క చెట్టు కిందా ఓ చిన్న పాక తల దాచుకుంది.

పచ్చగా గుండ్రంగా వుండే రాంమ్మూర్తి పట్టుమని పది రోజులకే చిక్కిపోయిన వాన పాములా తయారైయ్యేడు.

ఆనవాయితీగా ఆ రోజు...

ఎండ ఫుట్‌బాల్ ఆడేస్తోంది. వెచ్చటి గాలి రాంమూర్తి చెంప వాయించేస్తోంది దాహంకి తట్టుకోలేక అప్పటికే చాలాసార్లు మూర్ఛ రోగిలా నీళ్లు తాగేడు. తన భార్యకు పసుపు, కుంకుమలు నిలవాలంటే చెట్టు నీడకు చేరాల్సిందేననిపించిన వెంటనే మెల్లగా చెట్టు నీడకు చేరేడు.

"కడుతున్న యిల్లు మీదేనేటి బావూ?!!" వెనక నుంచీ వచ్చిన ప్రశ్నకు సమాధానంగా తిరిగి చూసేడు.

"ఏటి బావూ... అలాగే నుల్చుండిపోనారు... మంచంమీన కూకోండి" అన్న ఆతగాడి వొంటిమీద మాసిన పంచె– ఎలభై సంవత్సరాలు మిగిల్చిన అనుభవం తాలూకు మొహంమీద చారలు... నీరసంగా వున్న చూపులు... చూడంగానే సదరు పాకకి యజమాని అతనేనని ఇట్టే పోల్చేసుకోవచ్చు.

కాళ్లూ పీక్కుపోతుండడంతో మొహమాటం పక్కకుతోసి మంచం మీద కూర్చున్నాడు రాంమూర్తి.

"పొదు ఎండ చంపేస్తోంది" – అని మొహం తుడుచుకున్నాడు రాంమూర్తి.

"మంచినీళ్లుగాని పుచ్చుకుంటారేటి ?"

"కాసిని...!"

పాక యజమాని మంచినీళ్ల కోసం ఆర్డరు జారీ చేసేడు.

"పని పెక పెక జరిగిపోతుంది కావోసు!!" మౌనంగా వున్న రాంమూర్తితో అన్నాడు.

ఇంతలో మంచినీళ్లువచ్చేయి. అందుకుని గబగబా తాగేడు.

'ఇంతకీ నీ పేరు చెప్పలేదు..."

"సింహాచలం..." అని సిగ్గుపళ్లేడు.

"మీది విశాఖ పట్టణమా ?!"

"అవును బావూ! ఇట్టే పోల్చేసుకున్నారు. కాని పన్లు సేసుకుంటూ సిన్నగా స్వదేసం సేరినా."

కొద్ది క్షణాలు ఇద్దరి మధ్య ఏ మాట కదల్లేదు.

సింహాచలం తన సంసారం గురించి–పిల్లల గురించి–కష్టాల గురించి గుక్క తిప్పకోకుండా, సాగదీసి చెప్పేడు. రాంమూర్తి మనసు వకచక వెన్నలా కరిగిపోయింది...అతని బుల్లి మెదడు ప్రపంచం గురించి పట్టించుకోవడం మొదలుపెట్టింది.

దేశ దరిద్రానికి సింబాలిక్‌గ్గా వున్న సింహాచలం ముగ్గురి పిల్లల్తో సాయంత్రం దాక కాలక్షేపం జరిగిపోయింది.

సాయంత్రం మొక్కలకి నీళ్లు పొయ్యడంలో సింహాచలం పిల్లలు సాయంచేసేరు. అందుకు ప్రతిఫలంగా జేబులో చిల్లరడబ్బులు వాళ్లకు పంచేడు రాంమూర్తి.

పట్టుమని పది చీమలు కూడా పట్టని ఆ చిన్న పాకలో ముగ్గురు పిల్లలు – భార్య– అతగాడు ఎలా వుండగల్గుతున్నారో ?! – రాత్రిపూట అందరూ కల్సి ఎలా సర్దుకు పడుకుంటారు ?! ... వర్షం వస్తే ?! నిజంగా ఎంత నరకం... ?! ... లాంటి ధర్మసందేహాలు రాంమూర్తిని రాత్రి కునుకు పట్టబోతుండగా చుట్టు ముట్టేయి. కొద్ది పరిచయంలో పేదవాళ్లయినా వాళ్లిచ్చిన మర్యాద–గౌరవం–సంస్కారం రాంమూర్తిని తీవ్ర ఆలోచన్లకు గురి చేసింది.

తనుగా ఆ సంసారానికి ఏదేనా సహాయం చెయ్యగల్నా ?! – అన్న ప్రశ్న రాంమూర్తి ముందు వికృతంగా నిల్చింది.

సమాధానం దొరకలేదు ఆ రాత్రి.

* * *

సింహాచలంతో పరిచయం అయినప్పటి నుంచి రాంమూర్తికి ఎండలో నుల్చునే బాధ తప్పిపోయింది. ప్రతిరోజూ మధ్యాహ్నంపూట చెట్టు కింద నులక మంచంలో చిన్న కునుకు తియ్యడం కూడా అలవాటయ్యింది.

సింహాచలం భార్యకు రాంమూర్తంటే చాలా గౌరవం.

తనింటి పనిలోనే సింహాచలాన్ని కుదిర్చేడు –రాత్రిపూట ఇంటికి కాపలాగా నియమించేడు. అంత చిన్నపాకలో కుక్కుకుపోయి, కూరుకుపోయి రోజులు దొర్లించేస్తున్న వాళ్ల సంసారాన్ని పెద్ద ఇంట్లో వుంచలేడు – తను చెయ్యగలిగింది అంతకు మించి లేదు గనుక ఆ కుటుంబానికి ఆర్థికంగా సహాయం చెయ్యగల్గుతున్నానన్న మానసిక తృప్తి కలిగింది రాంమూర్తికి.


అనుకున్న ప్రకారం ఇల్లు పూర్తయ్యింది. పెద్ద ఆర్భాటం లేకుండా గృహప్రవేశం చేసేడు. ఆ సందర్భంలో సింహాచలం కుటుంబానికి కొత్త బట్టలు కూడా పెట్టేడు.


రాంమూర్తి వూహించినట్లు గృహప్రవేశం నాటికి ప్రహరీ చుట్టూ అందంగా చెట్లు పెరిగేయి. సన్నజాజి పందిరి బాగా పెరిగింది. మల్లెపొదలు విస్తరించుకున్నాయి. గులాబీలు విచ్చుకున్నాయి. తన అభీష్టం మేరకు అన్నీ జరగటం అదృష్టంగా భావించేడు.

రాంమూర్తి ఇంటి వరండాలో నుల్చుని చూస్తే చెట్టుకింద సింహాచలం పాక నమ్మకమైన నౌకర్లా పొలైట్‌గాను – అతి బీదగానూ ఒదిగిపోయి కన్పిస్తుంది ఆ చిన్న పాకలో వాళ్లు పడే ఇబ్బందుల్ని తల్చుకున్న ప్రతిసారీ రాంమూర్తి మనసు వికలమౌతుంది.









జ్ఞాని

ఏదోరకంగా ఆర్థికంగా సహాయం చెయ్యడం మాత్రం మానలేదు... అయినా తృప్తి చెంద లేదు రాంమూర్తి.

* * *

కష్టాల్లో దేవుడ్ని రిక్వెస్టుచేసి కొండెక్కి గుండు చేయించుకోవడం, ఉత్తర క్షణం దేవుణ్ని మర్చిపోవడం ఆనవాయితీ. రాంమూర్తి కూడా సామాన్యుల జాబితాలో చేరడంతో దేవుడి గారికి కోపం వచ్చింది. అంతటితో ఆగక తన ఉనికి గుర్తు చేసేడు.

ఆ రోజు... రాంమూర్తి ఆఫీసుకు రాగానే గుండాగినంత పనయ్యింది. చేతిలో ట్రాన్స్‌ఫర్ ఆర్డరు చూసుకోగానే మతిస్థిరం తప్పింది.

ఏది ఏమైనా సరే వూరు మారాల్సిన పరిస్థితి.

గట్టిగా ఆరునెలలు కాకుండానే ఇంత దారుణం జరగడంతో మొగుడితో పాటు రాంమూర్తి భార్య కూడా తల్లడిల్లి పోయింది.

గుండె నాపరాయి చేసుకుని బదిలీ గురించి బెంగపడటం మానేసేడు రాంమూర్తి. అతని దిగులల్లా మొక్కల గురించి, వాటిన్ని వదిలి వెళ్లటం అంటే బతికుండగానే నరకం పోతున్నట్లనిపించింది. ఇల్లు ఇతర్లకి అద్దెకివ్వడం తప్పనిసరి. వాళ్ళు తనంత శ్రద్ధగా మొక్కల్ని పెంచుకుంటారా ?! — అన్న దారుణమైన అనుమానం.

తన బాధ ఎవ్వరికీ చెప్పుకోలేదు ... తన సమస్యకు పరిష్కారం తోచలేదు. అనుక్షణం మొక్కల్ని తల్చుకోగానే కళ్లు చెమర్చేవి. చాటుగా గుక్కపెట్టడం మినహా మరేం చెయ్యలేక పోయేడు రాంమూర్తి.

సతమతమౌతున్న రాంమూర్తికి మెరుపులా ఓ ఆలోచన తళుక్కుమంది — వుత్తర క్షణం సింహాచలంకి కబురు పెట్టేడు.

"...అది సింహాచెలం. మా ఆఫీసులో పన్చేసే ఆయనకు అద్దెకిస్తున్నాను. నాకు మొక్కలంటే ఎంత ప్రాణమో తెల్సుగా ?... జాగ్రత్తగా చూస్తానని చెప్పేరు గాని ... ఎంతేనా మనంత శ్రద్ధగా..."

"అదేటి బాప్లూ! మీకు దిగులెందు కండే ?! మావుగాని లేవా ?! నా పేణంతో సమానంగా సూసుకుంతాను మీరేటీ దిగులెట్టు కోకండి" —అని సింహాచెలం హామీ ఇచ్చేడు.

"నీ మీద నాకా నమ్మకం వుంది. నువ్వు చూసుకుంటావని తెల్సు. నీకో ఏర్పాటు చేస్తాను. సిమెంటు వుంచడం కోసం కట్టిన రెండు గదులూ శుభ్రం చేయిస్తాను. ఆ చిన్న పాకలో నీ సంసారం ఇబ్బందులు పడే బదులు మీరు అందులో వుండండి. నాకు అద్దివ్వఖర్లేదు. మొక్కల్ని జాగ్రత్తగా చూస్తే చాలు."

"అదేటి బావూ ! మీకులాంటి పెద్దోరిళ్లల్లో మా వెందుకండి...? ! నాను పాకలో వున్నా తవరి కోసరం ఆ పాటి సహాయం సెయ్యనా" అని తన భక్తి ప్రకటించేడు.

"నా కలాంటి బేధాలు లేవని తెల్సుగా. నువ్వు నాకు చేసిన సహాయంముందు ఇదెంత? నా మాట కాదనకు" అంటూ రాంమూర్తి సింహాచెలాన్ని మొహమాటంలో పెట్టేడు. మొక్కలంటే రాంమూర్తికి గల ప్రేమకి, తన లాంటి వాడికి ఇస్తున్న గౌరవం - ఆదరణ తల్చుకోగానే సింహాచెలం తన అంగీకారాన్ని — సహకారాన్నీ అందిస్తానని మనస్ఫూర్తిగా హామీ ఇచ్చేడు.

రాంమూర్తి పెరట్లోని రేకుల షెడ్డుని శుభ్రం చేయించేడు. నివాస యోగ్యంగా తయారయ్యింది. తన కుటుంబానికి ఓ ఆసరా కల్పిస్తున్నందుకు సింహాచెలం అమితానంద పడ్డాడు. రాంమూర్తి భార్య కూడా భర్త చేస్తున్న మంచి పనికి అడ్డు చెప్పలేదు.

రాంమూర్తి గొప్ప మనసుకి జోహార్లర్పించేడు.

* * *

హైద్రాబాదు నుంచి బదిలీ అయివచ్చి చాలా రోజులైనా రాంమూర్తికి ఇంటి మీద మొక్కల గురించి దిగులు మాత్రం పోలేదు. నెలకు రెండుసార్లు సింహాచెలం మొక్కలు ఎలా ఎదుగుతుంది—ఏ మొక్కలు ఎన్ని పూలు పూసింది ఆదిగాగల వివరాల్తో వుత్తరాలు రాయిస్తున్నాడు. వుత్తరం అందుకున్నప్పుడల్లా మనసు ప్రశాంతంగా వుండేది రాంమూర్తికి.

అనుకోకుండా ఆఫీసు పని మీద హైద్రాబాదు వచ్చే అవకాశం వచ్చింది. ముందుగా సింహాచెలంకి వుత్తరం రాసే సమయం చిక్కలేదు.

హైద్రాబాదు వచ్చింది ఆఫీసు పని మీదే అయినా మనసంతా ఇంటిమీద, మొక్కల మీదే వుంది. గబగబా పని ముగించుకొని స్వంత ఇంటి దారి పట్టేడు.

పదినెలల్లో ముఖ్యంగా తను ఇల్లు కట్టుకొన్న ప్రాంతంలో వచ్చిన మార్పులు చూడం గానే ఆశ్చర్యం వేసింది రాంమూర్తికి. అరగజం చోటు లేకుండా ఇళ్లు వెలిసేయి... మంచి రోడ్లు వేసేరు. కార్పొరేషన్ వీధి దీపాలు, బస్‌స్టేజీలు, కిరాణా దుకాణాలు...

దగ్గరౌతున్న ఇల్లు చూడంగానే అడుగులు వేగంగా పడ్డాయి ... చెట్లు బాగా ఎదిగిపోయున్నాయి, చెట్ల మధ్య గూటిలో పక్షిలా ఇల్లు ఆనందంలో వుక్కిరిబిక్కిరైయ్యేడు. గబగబా సింహాచెలంకి, మనసులో అతని సహాయంకి కృతజ్ఞతలు చెప్పుకొన్నాడు.

గేటు దగ్గర నుంచి వరండాదాకా నీలం పూల పందిరి. విరబూసిన పూలు స్వాగతం చెప్పేయి. అవధిలేని ఆనందం రాంమూర్తిని మరో లోకంలోకి లాక్కుపోయింది.

రాంమూర్తి ఇంట్లో అద్దెకుంటున్న ఆసామి శిలలా బిగుసుకుపోయిన యజమానిని చూసి పలకరించేడు. కుశల ప్రశ్నలు ముగిసింతర్వాత ఇబ్బందిగా కప్పుడు కాఫీ తాగి సింహాచెలం కోసం పెరటి వైపుకి వెళ్లేడు.

అక్కడ కూడా మొక్కలు అందంగా పెరిగేయి. రాంమూర్తికి విపరీతమైన ఆనందంలో గుండె ఢడేల్‌మని పగిలేలావుంది. దానికి కారణం సింహాచెలం కావడంతో అతగాడ్ని అభినందించండే ఆలోచన్లు స్థిరంగా వుండేలా లేవనిపించి—

"సింహాచెలం..."—అని పిలవలేదు, దాదాపు అరిచేడు.

ఆ అరుపుకి ఓ స్త్రీ బయట కొచ్చింది.

ఎదురుగా మొక్కల్ని చూస్తూ తనలో తాను నవ్వేసుకుంటున్న రాంమ్మూర్తిని చూసి పిచ్చివాడనుకుంది. రాంమూర్తి తన్మయత్వం లోనించి బయటకొచ్చి మరోసారి పిలవబోయేడు.

"సింహాచెలంలేడా" అడిగేడురాంమూర్తి,

"అతనుండేది ఇక్కడ కాదు..."

"మీరు...?!!" ఆప్రయత్నంగా అడిగేడు.

"ఈ ఇంట్లో అద్దెకుంటున్నాం..." బోల్డంత ధీమాగా అంది.

మరో ప్రశ్న వేసే లోపలే ఆవిడ వెళ్లిపోయింది.


రాంమ్మూర్తి బయటకు ఎలా వచ్చాడో అతనికే తెలియదు.

రోడ్డుమీదకొచ్చి యాంత్రికంగా ఆగేడు.

ఎదురుగా కొత్తగా వెలుస్తున్న ఇంటి పక్కన చెట్టుకింద పాక ఇదివరకటి లాగానే వుంది. పాకలో దీపం మినుకు మినుకు మంటోంది సింహాచెలం పాక వినయంగానూ, సిన్సియర్‌గానూ కన్పించలేదు.

సింహచెలాన్ని పలకరించాలనిపించలేదు. అతగాడి లౌక్యం తల్చుకోగానే అడుగులు వడివడిగా పడ్డాయి రాంమూర్తికి. ఇంత కాలం అద్దెకిచ్చి తనకు కనీసం ఒక్క మాట కూడా వుత్తరంలో ఆ విషయం రాయని సింహాచెలంని తల్చుకోగానే అసహ్యమేసింది.

రాంమూర్తి ఇప్పుడు మొక్కల గురించి ఆలోచించటం లేదు, మనుషుల గురించి తప్ప !!





16-7-1982 శుక్రవారంమొదలు 22-7-1982 గురువారం వరకు

★మేషం:—చాల విధాల మేలున్నది. అధికారుల వలన జరుగవలసిన పనులుంటే సుకరంగా నెరవేరుతాయి. రచనా విధానముయినా, పత్రికా ప్రకటనా వ్యవహారాలైనాసుకరంగా జరిగేమార్గమున్నది. స్త్రీలకు:—ధనలబ్ధి, విద్యా వినోదావకాశాలు గల దినం.

★వృషభం:—శ్రమకు తగిన ఫలితమున్నది. ధనాదాయానికి అవకాశం గల దినం. నూతన వ్యవహారాలు తెలిసికొనే అవకాశముంటుంది. క్రొత్త వస్తువులు కూడా సేకరించుటకు అవకాశం గలవారం. స్త్రీలకు:—సుఖ శాంతులకు, నగలు సేకరించుకొనే అవకాశమున్నది.

★మిధునం:—పత్రికా ప్రకటనదారులకు, కథకులకు, రచయితలకు, ఉపాధ్యాయులకు, సర్వవిధాలా మేలైన వారం. బాగా అర్థం చేసికొని మెలగితే, శ్రమిస్తే మీకు సదవకాశాలుంటాయి. స్త్రీలకు: శ్రద్ధాసక్తుల వలన అనేక కార్యాలునెరవేరే అవకాశం ఉన్నది. ఇరుగుపొరుగు సహాయం పొందగలరు.

★కర్కాటకం:—మీతో స్నేహంగా ఉండే వారే మిమ్ముల వ్యతిరేకిస్తారు. చుట్టుప్రక్కల వారితో ఏవో గొడవలు రానున్నవి. జాగ్రత్త! చాల మందికి రాజకీయంగా మేలు జరుగుతుంది. స్త్రీలకు:—విద్యా వినోద కార్యక్రమంలో జోక్యం, ఉద్యోగం చేసే వారికి ప్రగతి సూచక వారమే.

★సింహం:—అయినవారో, బంధువర్గీయులో, మిత్రులో సమీపానికి రానున్నారు. శుభ కార్య నిమిత్తంగా సంభాషణలు కావింపనున్నారు. ఒకటి రెండు విషయాలలో మోసం ఏమయినా జరుగుతుందేమో కూడా గమనించి, హుషారుగా ఉండాలి. స్త్రీలకు:—వస్తువాహనసేకరణకు, నూతనవస్తుసేకరణకు అవకాశం గల వారం.

★కన్య:—విలువగల వస్తువులు పారేసుకొనే అవకాశం ఉంటుంది. మతిమరపు వలన ఏదో విశిష్ట వస్తువు పోగొట్టుకొంటారు. ఆరోగ్య విషయంగా కూడా బాగా శ్రద్ధ వహించవలసినవారమే. స్త్రీలకు: నూతనోద్యోగావకాశాలు, నూతన విషయ సేకరణకు అవకాశాలు, రాజకీయంగా కొందరకు అనుకూలత గలదని గ్రహించాలి.

★తుల:—ఈ రాశివారు బలవంతంగా రాజకీయాలలో ప్రవేశించటం, ప్రకాశించినట్లు ప్రకాశించటం, ఇబ్బంది పడటం, వెనుకంజ వేయటం సంభవం. వ్యాపారం వారమంతా యధాతథంగానే ఉంటుంది. స్త్రీలకు:—చిక్కిన అవకాశాలు జారిపోవటం, ధనాభావంతో చిక్కుల్లో చిక్కుకొనటం అనుభవనీయం కాగలదు.

★వృశ్చికం:—ఆలోచనలకేమి? విదీ విరామం లేకుండా తోచేలాగుంటుంది. వ్యాపార, వ్యవసాయ, రాజకీయరంగాలలో అభివృద్ధి కనిపిస్తుంది. ధన రాబడికి ఇబ్బందిలేదు. స్త్రీలకు:—వస్తుసేకరణకు, విందు వినోదాలతో కాలక్షేపం సంభవం.


★ధనుస్సు:—చేయిజారిపోయిన ధనం అందటం, అవసరాలుతీరటం, ఒకానొక వ్యాపార విషయంలో చిక్కుల నుండి తప్పించుకోవటం, బంధుసహాయానికి లోటు లేక పోవటం గమనిస్తారు. స్త్రీలకు: నూతన ఆలోచనలకు లోటులేదు. నూతనవస్తుసేకరణకు అవకాశమున్నది.

★మకరం:—గ్రహించండి, శ్రమించదగినవారం. కళాసాహిత్య రంగాలలో అనుకూలత, ఆదాయం అభివృద్ధి, 'బ్యాంకు', 'వైద్య' వృత్తులు ప్రకాశించటం గమనిస్తారు. నటవర్గానికి మేలైన వారం. స్త్రీలకు:—సుఖసంతోషాలకు, కుటుంబానందానికి లోటులేని వారం.

★కుంభం:—చిత్ర నిర్మాతలైతే క్రొత్త 'ఫిల్ము' ఆరంభించటానికి, నటకులైతే కొన్ని అవకాశాలు పొందటానికి, ఆదాయంలో కించిత్తు వృద్ధికి శుభ కార్యతత్పరతకు అవకాశం గల వారం. స్త్రీలకు: ధనలబ్ధి, విందు భోజనం— సర్వానుకూలతకు అనుకూలవారం.

★మీనం:—మీ తాలూకు వస్తువులు పోవటమో భూమి తగాదా ఏదైనా తలెత్తటం, చెల్లించవలసిన డబ్బునుగూర్చిన వత్తిడి, చిక్కిన ఒకటిరెండు అవకాశాలు జారిపోవటం, ఇరుగు పొరుగు తగాదాలతో చికాకులు ఏర్పడుతాయి. స్త్రీలకు:— మనశ్శాంతి లోపం, ఉన్నత విద్యావకాశాలు అతి కష్టంమీద లభ్యం కావటం అనుభవానికి రాగల అంశాలు, గ్రహించాలి.

-విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి*



చెట్టంత మనిషి

పులికంటి కృష్ణారెడ్డి

"ఏడుస్తున్నావా బావా ?"

ఏడుస్తున్నది నేను !— అడుగుతున్నది పుష్పలత !!

నా ఎదురుగా పుష్పలత. పుష్పలత ఎదురుగా నేను. ఒకరికెదురుగా ఒకరు కూర్చున్నాం—అందాల ఆ తోటలో, ఒక చెట్టునీడలో, పూ పొదల మాటుతో ! —

ఎవరు ఏ మాత్రం ముందుకు వంగినా మూతిలో మూతి పెట్టేనట్లుటుంది. అంత దగ్గరగా కూర్చుని చూస్తూ కూడా ఆ అమ్మాయి అడుగుతూ ఉంది.

ఏమని చెప్పాలి ?

నేను ఏడుస్తున్నాను. నిజమే ! రాయలసీమలో బానకుబాన పాతాళగంగను పైకి తెచ్చినా సాగని కాలువను చూచి సతమతమయ్యే సన్నకారురైతులా కాదు. ఎండిన కట్టెలాంటి తనువులో ఎంతసేపు చివికినా చేపని రొమ్మల్ని చూస్తూ గుక్కపట్టి ఏడుస్తున్న పసిపాపలాకాదు. ఉన్న ఒక్కగానొక్క కొడుకును మతకలహాలకు ఆహుతిచేసి 'అయ్యో !' మని విలపిస్తున్న తల్లిదండ్రుల్లాకాదు. మారణ హోమాల్ని చూస్తూ సహించలేక మధనపడే మానవతావాదిలా కాదు ఉన్నట్లుండి పదవి ఊడిపోతే లోలోన ఉడికిపోతున్న మంత్రిలాగా ఏడుస్తున్నాను.

నా గుండెలు ఉడుకుతున్నాయి. ఉడుకుతున్న గుండెలనుండి ఆవిర్లు లేస్తున్నాయి. లేచిన ఆవిర్లు కనుకొలకుల్లో తొంగి చూస్తున్నాయి. తొంగి చూస్తూ నిలబడలేక ఎవరో మెడబట్టి ముందుకు నెట్టేనట్లు చెప్పకుండా చెందకుండా చెంపలమీదపడి అక్కడ కూడ నిలబడలేక జారిపోతున్నాయి.

పుష్పలత చూస్తూ ఉంది. చూస్తూ కూడా 'ఏడుస్తున్నావా బావా ?' అని అడుగుతూ ఉంది. బదులు చెప్పడం అనవసరం. అందుకే తల వంచుకొన్నాను.

అంతవరకు చెంపలమీద ధారలు కట్టిన కన్నీళ్లు రూపాంతరం చెందినాయి. బొట్లు బొట్లుగా నేల రాలుతున్నాయి. సంజ వెలుగులుపడేసరికి ఆ కన్నీటి బొట్లు గుండుముత్యాల్లా మిలమిలామెరుస్తున్నాయి.

పుష్పలత కిలకిలా నవ్వింది.

పిల్లికి చెలగాటం ! ఎలుకకు ప్రాణ సంకటం !!

పీటలమీదికి పోబోయే పెండ్లికూతురిలా భాగ్యనగరం అలకరించుకొంటూ ఉంది. ఆమెకు అలంకరిస్తున్న రవ్వల నగల్లా అక్కడొకటి అక్కడొకటి విద్యుద్దీపాలు వెలుగుతున్నాయి. పదుచు దనం హొయలు కురిసి 'పబ్లిక్ గార్డెను' మురిసిపోతూ ఉంది. నేను వంచిన తల ఎత్తకుండా ఏడుస్తూనే ఉన్నాను.

"బావా !"

పిలిచింది పుష్పలత.

పుష్పలత యిప్పుడేకాదు. నాకు పరిచయమయిన నాటినుండి 'బావా !' అని పిలుస్తూనే ఉంది.

అసలు పుష్పలతతో పరిచయమే అనుకోని విధం.

ఆనాడు ఎర్రని ఎండలో భాగ్యనగరం వీధుల్లో నడుస్తున్న అభాగ్యుల మధ్య పొగరుమోతు శ్వేతాశ్వంలా తెల్లటి అంబాసిడర్ కారు దూసుకపోతూ ఉంది. ఆ కార్లో ఒక ప్రక్కన నేను కూర్చున్నాను. నా ప్రక్కన ఆమె. ఆమె ప్రక్కన

పుష్పలత కూర్చున్నారు. ఆ 'ఆమె!' ఎవరన్న కుతూహలం ఎవరికైనా కలుగుతుంది. పేర్లు వగైరాలు వివరించి విసిగించడం నా అభిమతంకాదు. అట్లా వివరిస్తే ఆమెను కించపరచినట్లవుతుంది కూడా! అందుకే ఆమెను ఆమెగానే పేర్కొంటాను. ఎందుకంటే ఎవరి ప్రక్కనైనా అదే రీతిలో కూర్చోనగల ఆమెకు ఎవ్వరూ ఏ స్థానాన్ని ఇవ్వలేరు. అయితే ఒక్కమాట మాత్రం నిజం! ఆమె లేకపోతే జీవితమే లేదనుకొంటున్న రోజులవి!—

"నాన్నకు పక్షవాతం. పేదోళ్ళ బతుకులతో ఆడుకోవాలంటే ఈ దేవుడికెందుకో యింత పక్షపాతం. నాన్నగారికి ఒక కాలూ చెయ్యీ పడిపోయింది. మంచాన పడివున్నారు. "నువ్వు ముందా? నేను ముందా?" అని ఆయనతో పంతం వేసుకొన్నట్లు అమ్మ ఈ పొద్దో రేపో అంటూ వుంది. ఎంతో కష్టపడి యం. ఏ. దాకా చదివిస్తే కొరకరాని బతుకులకు కొరగాని చదువయింది. ఏం చెయ్యమంటారు చెప్పండి?— అందరూ వెంటబెట్టుకొని కులుకుదామనుకొనే వాళ్ళే కాని, కంట తడి తుడిచే వాళ్ళు కనబడడంలేదు. సాటి స్త్రీగా మిమ్మల్ని ఆశ్రయించినాను. ఏవి చేసినా మీరే దిక్కు. ఇవి చేతులుకాదు అక్కయ్యా!"

తారు రోడ్డు మీద కారు వేగంతో ఎకసక్కెము లాడుతూంటే— పుష్పలత తన గోడు వెళ్ళబోసుకొంటూ ఉంది. చేతులు కాదంటూ, ఆమె చేతుల జోలికి పోకుండానే!—

"చూద్దాంలే పుష్పా!" అంటూ ఆమె తల పంకించింది. ఆమె అట్లా అంటూవుంటే రాజకీయ దర్పం సర్పంలా బుసలుకొట్టింది.

"అయితే నీవు నాకు మరదలివన్నమాట!" అన్నాను— అంతవరకు వివరించిన ఆమె కథనంతా కంచికి పంపి— కడపట అనిన 'అక్కయ్యా!' అన్న మాటను ఆసరాగా తీసుకొని. అప్పుడు అక్కడ నా మగబుద్ధి చాలా చురుకుగా పనిచేసింది.

పుష్పలత ఆదోరకంగా నావైపు చూచింది.

ఆ పరిస్థితిలో కూడా ఆమె కండ్లు నవ్వుతున్నాయి.

"మన హైందవ సంప్రదాయంలో బావ మరదలికి ఎంతటి గౌరవాన్ని యిస్తాడో—అంతటి గౌరవాన్ని యివ్వగల సంస్కారం మీకుంటే నిజంగా నేను మీ మరదల్నే!"

బాగా గురిపెట్టి కొట్టవలసినచోటనే కొట్టింది పుష్పలత. ఎంతయినా ఎం. ఎ. దాకా చదువుకొన్న అమ్మాయికదా?—

పుష్పలత కొట్టిన దెబ్బ అప్పట్లో చీమ కుట్టినట్లనిపించలేదు కానీ— నా ప్రక్కన కూర్చున్న ఆ 'ఆమె!' నా మగబుద్ధిమీద మోచేతితో దాడి చేసింది. కడుపులో దేవినట్లయింది. అలవాటు పడినాను కాబట్టి తమాయించుకొని 'నీకా సందేహం ఎందుకొచ్చింది లతా?" అన్నాను.

"మీకు సందేహం లేకుంటే నాకూ ఎలాంటి సందేహం లేదు"

అంతే!— ఆరోజు నుండి నేను బావ, పుష్పలత మరదలు. అప్పటినుండి 'బావా!' అని పిలుస్తూనే ఉంది. ఇప్పుడుకూడా 'బావా' అని పిలిచింది. అయితే

చెట్టంత మనిషి

ఎంత తీపిని రంగరించిందో ఈ పిలుపులో! ఎంత జాలిని మేళవించిందో ఈ పిలుపులో!!— చెవుల్లో అమృతం కురిసినట్లయింది.

ఆమెవైపు చూడకుండా ఉండలేకపోయాను.

చూస్తే — కిలకిల నవ్వులు ఆమె కన్నుల్లో మిలమిలా మెరుస్తున్నాయి.

అసలు కన్నులతో నవ్వడమంటే పుష్పలతకు మహా సరదా!

మరొకప్పుడైతే—

"మరదలి కన్నుల్లో మధుర దరహాసాలు
బావకై పూచిన ముద్దమందారాలు" — అన్న పల్లవినందుకొంటే— కసక్కమని కొరికినట్లుగా ఆమె బుగ్గలు ఎరుపెక్కేవి. ఎరుపెక్కిన ఆ బుగ్గల్ని చూడడమంటే ఒక 'పెగ్' వేసినంత సంబరం.

అంత యిష్టమయిందా నవ్వు!—

అయినా ఈ రోజు చూడలేకుండా తల వంచుకొన్నాను.

ఎడమచేతి నడిమివ్రేలిని సరిగ్గా సగంలో చీలిన నా గడ్డం చీలికకు ఆనించి అలవోకగా నా తలను పైకి లేపింది పుష్పలత — గోవర్ధనగిరి నెత్తిన గోపాలుడిలా.

కన్నీటి తెరల మధ్య నే నామెను చూస్తున్నాను.

జాలచూపుల కెరటాలతో ఆమె నన్ను ముంచి వేస్తూ ఉంది.

'పబ్లిక్ గార్డెన్ రోడ్డు'లో రొదచేస్తూ పరుగిడుతున్న వాహనాల్లా నా తల నిండుకు ఆలోచనలు. ఒకదాన్ని దాటి మరొక్కటిగా దౌడు తీస్తున్నాయి. విద్యుత్కాంతుల్లో 'పబ్లిక్ గార్డెన్' తన అందాన్ని 'పబ్లిక్' చేస్తూ ఉంది. ఎవరో కలిగినవాడి పాపభీతికి ప్రతీకగా రూపొందిన దేవాలయం. అల్లంత దూరంలో గుట్టమీద వెండి వెలుగుల్లో కన్నుల పండువుగా వెలిగిపోతూ ఉంది. వీటన్నింటితో ప్రభావితం కాలేని నా గుండె నలిగిపోతూ ఉంది.

"లతా! పల్లెపల్లెకూ ఓ బస్సు అంటున్నది ప్రభుత్వం. అటువంటి ఈ రోజుల్లోకూడా మూడు బస్సులు మారి నాలుగు మైళ్ళు నడిస్తేనే కానీ

ప్రశ్న

విన్నటి నా వాళ్ళు
దీర్ఘదర్శులై
అదే పనిగా శ్రమిస్తే
నేటి
నా జాతి సుఖ పడుతున్నది
నేటి నా వాళ్ళు
దీర్ఘసూత్రులై
ఇదే పనిగా నిద్రిస్తే
రేపటి
నా జాతి ఏం కానున్నది?

— తిరునగరి

చేరుకోలేని మారుమూల గ్రామంలో పుట్టినాను. చదివిన చదువుకంటే లోకాన్ని చదివిందే ఎక్కువ. ఆ లోకజ్ఞానాన్ని పెట్టుబడిగా పెట్టినాను. ఈ ప్రయత్నం ఫలించి పదిమందికీ మంచి జరుగుతుందనుకొన్నాను. కానీ..."

"అంతా విన్న సంగతే కద బావా!"

"నా యీ ప్రయత్నంలో ఎంతో నీకు చెప్పినా ననుకొన్నా — చెప్పకుండా మిగిలిపోయిందికూడా ఎంతో వుంది. అనుభూతుల్ని మాత్రం నీకు వివరించినాను కానీ — పడిన అవస్థల్ని ఏకరువు పెట్టలేదు."

"మవ్వేన్నయినా చెప్పు బావా! మతిలేనివాడిలా మవ్విలా మథనపడడం..."

"బాగా లేదంటావ్!"

"బాగా లేదుకాదు, భావ్యం కాదంటాను."

"ఏం చెయ్యమంటావు లతా! ఆ అనుబంధం, ఆత్మీయతలు మనస్సులో మెదిలినపుడు జరిగినదంతా కనుల ముందు రంగుల చిత్రంలా రమ్యంగా కనుపిస్తుంది. పడిన శ్రమను గుర్తు చేస్తుంది. కొన్ని యేండ్లు తరబడి పడిన శ్రమ నవ్వులపాలయిందని తోచేసరికి గుండె పగిలిపోతుందేమో? — అనిపిస్తుంది."

"అది ధీరుడి లక్షణం కాదు బావా!"

"ధీరుడైనా, వీరుడైనా, మనిషే కదా? మనిషికి మనస్సుంటుంది కదా?"

"మనస్సున్న మనిషి కాబట్టే నిన్ను మనిషిగా ఆలోచించమంటున్నాను."

"అంటే..."

"అంటేనా బావా! ఒక డాక్టరున్నాడు. అతని వద్దకు వచ్చే పొయ్యే ప్రాణాలతో వున్న ఒక రోగిని తీసుకొనివస్తారు. డాక్టరుగా అతని కర్తవ్యం యేమంటావ్? సర్వశక్తులు ధారపోసి అతనిని బ్రతికించడం. అట్లా బ్రతికించిన వ్యక్తి ఒక శాస్త్రజ్ఞుడే అనుకో! ఆ శాస్త్రజ్ఞుడు తన పరిజ్ఞానాన్ని ప్రజా సంక్షేమం కోసం వినియోగించకుండా జాతి వినాశనానికి ఉపకరించే మారణాయుధాల్నే కనిపెట్టాడనుకో! దీనికి డాక్టర్ ఎంతవరకు బాధ్యుడంటావ్?

"నన్నడిగితే డాక్టరలాంటి వ్యక్తిని బ్రతికించడమే తప్పంటాను."

"అక్కడే పొరబాటు పడుతున్నావు బావా! — ఒక వ్యక్తిని బ్రతికిస్తే అతడు యింతమంది ప్రాణాల్ని తీస్తాడని డాక్టర్‌కు తెలియదు. ఒకవేళ తెలిసినా డాక్టర్ — డాక్టరుగా తన కర్తవ్యాన్ని నెరవేర్చక తప్పదు. తాను బ్రతికించిన ఆ వ్యక్తిని గురించి ఆ డాక్టర్ వాపోవడమెట్లో నీ యేడుపూ అంతే!" —

"అయితే నాది వట్టి యేడుపేనంటావా?"


"కాకుంటే మరేవిటి బావా?"

"అయితే ఆమెను అందల మెక్కించడం నా అవివేకమంటావ్!"

"అందల మెక్కించడం అవివేకం కాదు. ఎక్కించినానని యేడవడమే అవివేకం!"

"అయితే ఏడవకుండా నవ్వమంటావా?"

"నవ్వమని నేను చెప్పలేదు. అయితే బాధ పడద్దని మాత్రం చెపుతాను. ఎందుకంటే బావా?



అడవిలో పువ్వులు పూస్తాయి. అవి మనిషికంట పడకుంటే అడవి పూలే అవుతాయి. మనిషి కాలి క్రింద పడితే నలిగిపోతాయి. మనిషి చేతపడితే— ఆ మనిషి ఒక పూజారి అయితే శివుడి శిరస్సునే చేరుతాయి. ఆ పూలను శివుని శిరస్సున చేర్చిన పూజారే మరలా శిరస్సువంచి ఆ పూలకే మొక్కుతాడు. తాను మొక్కడమేకాదు లోకమే మొక్కుతూవుంటే ఉప్పొంగిపోతాడు. కానీ ఆ పూలకు జరుగుతున్న గౌరవ మర్యాదల్ని చూచి నీ మాదిరి ఉక్రోషపడడు."

"అయితే నాది పట్టి ఉక్రోషమేనంటావా ?"

"ఉక్రోషమనను కానీ ఉబలాటమంటాను."

"ఉబలాటమా ! దేనికి ?"

"గుర్తింపు కోసం !"

"శ్రమపడినపుడు తగిన గుర్తింపు కోరడం కూడా తప్పేనంటావా ?"

"తప్పనను. కానీ తపన వద్దంటాను."

"అయితే నాది కేవలం తపనేనంటావ్ !"

"కాకుంటే మరేమిటి బావా ? ఒక మనిషి పదిమందీ కాళ్ళతో తొక్కుతున్న మట్టినే సేకరిస్తాడు. నీళ్ళుపోసి తామూ తొక్కుతాడు. తొక్కిన మట్టిని ముద్దచేస్తాడు. ఆ మట్టి ముద్దను ఒక దేవతామూర్తిగా రూపొందిస్తాడు. మట్టి ముద్ద మూర్తిగా రూపొందిన మరుక్షణం నుండి వేలాదిమంది భక్తులు చేతులెత్తి ఆ మూర్తికి మొక్కుతారు. ముడుపులు కడతారు. మొక్కులు చెల్లిస్తారు. ఆ మట్టికి మహత్తునిచ్చిన నిర్మాత్యుడు ప్రక్కన్నే ఉంటాడు. అయితే అతని నెవరూ గుర్తించరు. మరి ! గుర్తించలేదని అతడేమన్నా బాధపడుతున్నాడా ? లేదే ! పైగా తన రూప కల్పనకు జరుగుతున్న పూజా పునస్కారాలను చూచి పులకరించిపోతున్నాడే కానీ నీ మాదిరి పొక్కి పొగలడంలేదు."

"అయితే నేను పొక్కిపొగులుతున్నానంటావా?"

"కాకపోతే మరేమిటి బావా ?"

"నేను పొక్కిపొగలడం నా కోసం కాదు లతా!"

"మరి ?"

"నా యీ కృషితో పదిమందికీ మేలు జరుగుతుందనుకొన్నాను. మేలు జరగకపోతేపోయింది. కీడు జరుగుతూవుందే !"

"ఇప్పుడు నీకొక కథ చెప్పాలి బావా !"

"ఇంకమూ నాకు కథలు వినే ఓపిక వుందను కొంటున్నావా లతా ? విని విని చెవులు తూట్లు పడినాయే !"

"కథంటే కథగాదు బావా ! కనులముందు జరిగిన వాస్తవం."

"అయితే చెప్పు."

"మా ఊళ్ళో బావా ! ఒక పేదరాలి పెద్దమ్మ. ఆ పేదరాలి పెద్దమ్మకు ఒక ముద్దుల కొడుకు. పేరు నాగరాజు. నాగరాజు తెలివితెటలా ? అద్భుతం. అందులో లెక్కలంటే అతడికి నీళ్లు తాగి నట్లే. నాగరాజు తెలివితేటల్ని మెచ్చుకొని మాఊళ్లో నలుగురూ నాలుగువిధాల సహాయపడినారు. ఆ పేద రాలు కూడా పట్టరానివాళ్ల కాళ్లపట్టి చేతులుపట్టి నాగరాజును చదివించింది. నాగరాజు పట్టుబట్టి యింజనీరింగు పట్టభద్రుడైనాడు.

మా ఊరు చుట్టూ కొండలూ కోనలు. ఆ కొండల్లో పుట్టి పారుతుంది నాగులేరు. చిన్న ప్పటి నుండి నాగరాజుకు ఆ నాగులేరుమీద కన్ను. ఏనాటికైనా నాగులేరుకు ఆనకట్ట కట్టి ఆ ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలన్నది నాగరాజు కోరిక. ఇంజనీరు కావడంతో ఆ కోరిక మరింత బలపడింది.

రాయలసీమ సంగతి నీకు తెలియందేముంది బావా? జీవనదులు లేవు. రాయల కాలంలో కట్టిన చెరువులు. అవీ అంతంతమాత్రంగా మిగిలినాయి. కాగా రాయలసీమలో సేద్యానికి బావులే గతి. ఆ బావుల్లో తొలికోడి కూసేవేళకాడ కదిలకట్టి పొద్దు నడిమిట్టకొచ్చేదాకా 'రావన్న రావో!' అని మోట తోలితే ఎకరా పంటకు తడిపడడం దుర్లభం. దీనికితోడు ఈ సీమ మీద కరువు రక్కసికి ఎనలేని ప్రేమ. మూడు మూన్నాళ్లకు బొట్టూ కాటుక పెట్టి పిలిచినట్లు వచ్చి కూర్చుంటుంది. ఆ సమ యాల్లో త్రాగడానికి నీళ్లు లేక తినడానికి తిండి లేక ఈ సీమ వాసులు 'అలో రామచంద్రా!' అని అలమ టిస్తారు. వానాకాలంలో నాగులేరు గట్లుత్రెన్ని పారు తుంది. ఆ నీళ్లను నిలవచేస్తే రైతుల బాధలు తప్పు తాయని నాగరాజు ఊళ్లో యువతరాన్ని ప్రేరేపించి నాడు. నలుగుర్నీ కూడగట్టుకొన్నాడు.

కానీ — ఊళ్ళో ఒక తరం మనుష్యులు నాగు లేరు జోలికి పోవడమంటే నాగుపాము జోలికి పోయి నట్లే అన్నారు. కొందరు నాగులేరుకంటే నక్కలేరు నయమన్నారు. మరీ పెద్దవాళ్లు పిల్లకాకికేం తెలుసులే ఉండేలుదెబ్బ?! అని ఎగతాళి చేసినారు.

అయినా నాగరాజు పట్టిన పట్టు వీడలేదు!

ఒక యింజనీరుగా ఒక్క దినం కాదు. రెండు దినాలు కాదు. చాలా దినాలు ఎంతో శ్రద్ధగా ఆ చోటును పరిశీలించినాడు. పరీక్షించినాడు. ప్రయోజనం ఉంటుందనుకొన్నపుడే పని ప్రారం భించినాడు.

బావా! మానవుడు ప్రకృతిని జయించి తన పరిధిలోనికి తీసుకొంటే— మానవ కళ్యాణమే జరుగు తుంది. లేకుంటే — చెడు జరుగుతుంది. నాగరాజు ఎన్నో కష్టాలను ఎదుర్కొన్నాడు. నష్టాలను భరించి నాడు. అవమానాల్ని సహించినాడు. రాళ్ల రప్పల పొలవుతున్న నాగులేటికి అడ్డుకట్టలు వేయించినాడు. తన ప్రయత్నం ఫలించినదని రొమ్మువిరుచుకొన్నాడు. అయితే బావా ! ఎక్కడో యేదో లోపం జరిగింది. ఉన్నట్లుండి ఆ కట్ట తెగిపోయింది. తెగిపోతే యేమయింది?— ఆ కట్టక్రింద ఎకరాలకొద్దీ పొలాలు నాశనమైనాయి. తెగిన కట్టకు అడ్డువేయాలని సాహసించిన యువకులు కొందరు బలి అయినారు. ఇందులో నాగరాజు తప్పెంత బావా!— అతని లక్ష్యం గొప్పది. ఆతని కృషి అంతకంటే గొప్పది. అయితే కట్ట కట్టడానికి ఎన్నుకున్న చోటే పనికిరానిది. అందుకే నాగరాజును చూచి నలుగురూ నవ్వినారు. హేళన చేసినారు. అప్పుడనుకొన్నాడు నాగరాజు నాగులేరుకంటే నక్కలేరేనయమని!"

"అయితే నన్నిప్పుడేం చేయమంటావు లతా?"

ఆ మాట అడుగుతూంటే చెట్టుమీద వాలిన ఒక పిట్ట రెట్టవేసింది. ఆ రెట్ట సరిగ్గా నా నెత్తిన్నే పడింది.

కిలకిలా నవ్వింది పుష్పలత!


ఆమె నవ్వుతున్నదెందుకో తెలుసు. అందుకే ఆమెవైపు కోపంగా చూచినాను. గ్రహించింది ఆమె!


"ఇప్పుడేం చేస్తావ్ బావా ?"

"దేనికేం చేయాలంటావ్ ?"

"పిట్ట నెత్తిన రెట్ట వేసింది కదా ?"

"ఏం చేస్తాను ?... తుడుచుకొంటాను."





"అంతేకదా ?... పిట్ట రెట్ట వేస్తుందా ? అని ఎగిరెగిరి పడవు. ఏడవవు. లేదా పైకెగిరి ఆ పిట్టను కొట్టలేవు. నోరు కదపకుండా తుడుచుకొంటావు. అదే విధంగా గుండెల్లో అనుభూతుల్ని కూడా తుడుచుకోమంటాము."

"అదెట్లా సాధ్యపడుతుంది లతా ?"

"ఎందుకు సాధ్యం కాదు బావా ? చావు బ్రదుకుల్లో వున్న రోగిని తీసుకవస్తే ప్రాణదానం చేసిన డాక్టర్ లాంటివాడివి. నలుగురి కాళ్ళకింద పడి నలిగిపోవలసిన అడవి పూలను శివుని శిరస్సున చేర్చిన పూజారి లాంటివాడివి. పదిమంది కాళ్ళకింద పడి నలుగుతున్న మట్టికి మహత్తు కల్పించిన మహనీయుడిలాంటివాడివి. విచ్చలవిడిగా పారుతున్న యేటికి ఆనకట్టను కట్టి ఒక ప్రాంతాన్ని సస్యశ్యామలం చేయాలని కాంక్షించిన యింజనీరు లాంటివాడివి, నీచేతనే కాకపోతే..."

"నా సంగతి అటుంచు లతా !—నేను లేకుంటే తాను బ్రతకలేనన్నదే !"

"అవసరం బావా ! అవసరం హత్యల్నే చేయిస్తుంటే... మాటలకేం కొదవ ?"

"అనకూడదు కానీ లతా ! ఏకాంతములో ఏకశయ్యమీద పొందవలసిన అనుభూతినంతా పొంది ఆ అనుభూతిలోనే జీవితం ఆఖరయితే ఎంత హాయిగా ఉంటుందో అని కలవరింతల్లో పలవరించిందే !"

"మగవాణ్ణి నమ్మించడానికి ఆడదానికి అంతకంటే అనువైన చోటు లేదు బావా !"

"పోనీ ! – చలం హీరో అమీరంతటి అదృష్టవంతుణ్ణి కాకపోయినా లతా ! ఒక రోజు, పూట గడవడానికి యిద్దరు కలిసి వేటాడుతున్న రోజుల్లో ఒక రోజు. ఒకానొక పారిశ్రామిక మిత్రుడింటికి వెళ్ళినాము. మేము వెళ్ళింది యాచకానికే అనుకో ! అయినా ఆ మిత్రుడు భోజరాజులా ఆదరించినాడు. ఆతిథ్యమిచ్చినాడు. అడిగిందీ యిచ్చినాడు. ఆనందాన్ని మోసుకొని ఆ రాత్రి అతనింటినుండి బయలుదేరినాం. దాదాపు మైలు దూరం నడిస్తేనే కానీ బస్సు అందదు. నడుస్తున్నాము. పుచ్చపూసినట్లున్న పండు వెన్నెల్లో తడుస్తున్నాము. ఆ మైదానంలో మనుష్యులు కంట పడకపోయేసరికి మైమరుస్తున్నాము. లతా ! ఆ మైదానం గుండెల్ని చీల్చుకపోతూ రైలు బాట. ఆ రైలుబాటే ఆ రాత్రి మాకు పూలపాన్పు అయిందంటే నమ్ముతావా ?"

"లోకంలో ఎన్నో నమ్మలేని విషయాలు జరిగిపోతున్నాయి. అందులో నిజమే ఉందనుకో ! – ఆ నిజం కోసం నీవు వివేకాన్ని కోల్పోతావా ?"

"అదెట్లా కోల్పోతాను ?"

"కోల్పోయినావు కాబట్టే కేవలం శారీరకమైన అనుభూతుల్ని మాత్రమే నెమరువేసుకొంటూ నలిగిపోతున్నావు."

"పిచ్చిదానా ! శారీరకమైన అనుభవాలా ? – ఆమాటకొస్తే అందులో యిద్దరంవూ యిద్దరంవే !– తలదన్నే దొకరైతే తాటిని తన్నేవాళ్ళింకొకరం !"

"మరెందుకీ మధన ?"

"ఈ మధన మానసికమయింది. నేను తనకు. నాకు తాను. ఈ ప్రపంచములో మేమిద్దరమే ! మేమిద్దరేమే ఈ ప్రపంచం. ఈ ప్రపంచములో నిత్యమయిందీ, సత్యమయిందీ మా అనురాగ మొక్కటే ! అందుకే ఆమె మాటిమాటికీ అంటూ ఉండేది – నా చేతుల్లోనే ప్రాణం వదలాలని !"

"ఆమె చేతుల్లో నీవా ? లేదు. నీ చేతుల్లో ఆమెనా ? అని నిర్ణయించేది మీరు కాదు."

60 వ్యాధులని గుర్తించే పరికరం !

రక్త, మూత్ర, యితర పరీక్షల ద్వారా అంటు వ్యాధులను అతి త్వరగా గుర్తించే పరికరాన్ని జపాను శాస్త్రవేత్తలు తయారు చేశారు. ప్రస్తుతం అమలులోవున్న పద్ధతుల ద్వారా ఒకేరోగ నిర్ధారణకు నాలుగు పరీక్షలు చేయ వలసి వుంటుంది. కాని దీని ద్వారా ఒకే సారి నలభై వ్యాధులను రెండు, మూడు సెకండ్లలో గుర్తింప వచ్చు. దీని యందు క్రొమాటాగ్రాఫిక్, స్పెక్ట్రోగ్రాఫిక్ పరికరాలతో పాటు ఒక చిన్న కంప్యూటరును ఉపయోగిస్తారు. ప్రస్తుతం పరిశీలనలో వున్న పరికరం ద్వారా దాదాపు అరవై రకాల వ్యాధులను గుర్తించటానికి వీలవుతుంది.

"కాదు కాబట్టే కదా ఈ యేడుపంతా !"

"అదే అనవసరమంటున్నాను."

"లతా ! కలలో యిలలో, మాటలో మనస్సులో, పూజలో పునస్కారాల్లో పునిస్త్రీగా పోవాలనుకొంటుంది ఒక స్త్రీ. అదొక అదృష్టమనుకొంటుంది కూడా. అయితే ఆమె ఆశించినదానికి విరుద్ధంగా అయిదవతనం పోగొట్టుకొంటుంది. ఆమె మానసిక ఆవేదన ఎట్లా వుంటుందంటావ్ ?"

"ఆడదాన్ని ! – నన్నే అడుగుతున్నావా బావా ఈ ప్రశ్న. సరే ! యిక్కడ నీవు గమనించవలసిన విషయం ఒకటుంది. పునిస్త్రీగా పోవాలనుకొన్న స్త్రీ తన భర్తను తాను చేజేతులా చంపుకోదు."

"అంటే ?"

"అంటే నా బావా ? ఆమెకు ఆమెగా దూరమయింది కానీ – నీవు దూరం చేయలేదు కదా ?"

"అవును."

"అందుకే మరచిపొమ్మంటాను."

"మరచిపోతాను లతా !... మరచిపోతాను. కానీ తాను మరొకరి ప్రక్కన చేరితే..."

ఆ మాట అంటూవుంటే – అరవిరిసిన పువ్వులా నవ్వింది పుష్పలత.

నవ్వుతూ నావైపు జాలిగా చూచింది పుష్పలత ! –

"ఇంత బేలవవుతావనుకోలేదు బావా ?"

"బేలనైనాను కాబట్టే చూస్తూ సహిస్తున్నాను."

"ఎంత పిచ్చోడివి బావా నువ్వు. ఏమయింది నీ అవగాహనాశక్తి ? – ఆ చెట్టును చూడు బావా ! – ఆ చెట్టును చుట్టుకొని పైకి ప్రాకుతున్న లతను చూడు బావా ! – ఆ చెట్టుమీది ప్రేమతో కాదు బావా ఆ లత ఆ చెట్టును చుట్టుకొనింది – ఆధారం కోసం. ఆ తీగను అలానే గమనించు. ఆ చెట్టును దాటి పైకి ప్రాకింది. ఆధారం కోసం మరో చెట్టును ఆశ్రయిస్తూ ఉంది. అది దాని స్వభావం. తన్ను కాదని ఆ లత మరొక చెట్టును ఆశ్రయిస్తున్నదని ఈ చెట్టు కుంగడంలేదు. కుమలడమూలేదు. ఎంతో నిబ్బరంగానే నిలబడి ఉంది. ఇదే బావా ! మనిషికి ప్రకృతి యిస్తున్న సందేశం ! – ఇప్పటికయినా తీరిందా నీ సందేహం ?"

ఒక్క ఊపులో కృతనిశ్చయంతో పైకి లేచినాను చెట్టంత మనిషి కావాలని ! ★

సీరియల్

మనసు కథ

వాసిరెడ్డి సీతాదేవి

(గత సంచిక తరువాయి)

ఫైలు తెరిచి పేజీలు తిప్పాడు.

"యస్ — ఇక్కడుంది " ఆమెలోని సుజాత సునందగా మారి బాదం చెట్టెక్కి కూర్చుంది. కింద శరత్‌బాబు నిలబడి ఉన్నాడు. నువ్వు దెయ్యానివి అంటాడు. కాదని తనంటుంది. అయితే బొట్టులేదేం అంటాడు "మా క్రిష్టియన్ పంతులమ్మకూడా పెట్టుకోదు అంటుంది క్రిష్టియన్ పంతులమ్మ ?" శరత్‌బాబు ఫైలు ముడిచి పక్కనపెట్టి ప్రసాదుకేసి చూశాడు.

"ఈ క్రిష్టియన్ పంతులమ్మ ఎవరూ ?" ప్రసాదు ఆశ్చర్యపోతూ అడిగాడు.

"అసోసియేషన్స్ఆఫ్ పర్సన్అండ్ పర్సనాలిటీస్! నిజ జీవితంలో ఆమెకు క్రిష్టియన్ పంతులమ్మలను ఎంతోమందిని చూసి ఉండొచ్చు. కాని వాళ్ళెవరూ తన జీవితంలో ఎదురు నిలిచినవాళ్ళు కాకపోవచ్చు. సునంద పేరు క్రిష్టియన్ పేరుగా సుజాత భావించి ఉండొచ్చు. డ్రీమ్‌లో సునంద క్రిష్టియన్ అయిపోయింది. క్రిష్టియన్ పంతులమ్మతో అసోసియేషన్ అయింది. డ్రీమ్స్‌లో జరిగేదే ఇది ఇప్పుడు రోజాను చూసిన సుజాతలో సంచలనం కలగడం సహజమే !"

"వాళ్ళిద్దరికీ ఉన్న పోలికలు మాటో ?"

"ప్రసాద్. మళ్ళీ నువ్వు మొదటికొస్తున్నావ్. 'పిచ్చి కుదిరింది తలకు రోకలి చుట్టూ'అన్నట్టుంది నీ ధోరణి ! సుజాతలో రెసిస్టెన్స్ ఇప్పుడే బ్రేక్ అవుతూంది. నిన్న నేను చేసిన ప్రయోగ ఫలితమే ఇది. 'దీన్ని యాక్టివ్ థెరపీ' అంటారు. వ్యాధి గ్రస్థలో గూడు కట్టుకొన్న ప్రతిఘటనను బలహీన పరచడమే యాక్టివ్ థెరపీ అంటారు. ఇప్పుడు సుజాతలో ప్రతిఘటన నశించిపోయింది. తర్వాత ట్రీట్‌మెంటుకు మార్గం సుగమమవుతుంది. రేపు ఉదయం ఏడుగంటలకు 'యాంబీవర్షన్' ప్రయోగం చేస్తున్నాను. గడియారంలోని పెండ్యులమ్‌లాగా, ఇంట్రావర్షన్, ఎక్స్‌ట్రావర్షన్ మధ్య ఊగిసలాడే మానసిక స్థితిని తెలియజేసేది యాంబీవర్షన్ టెస్టు. ఈ పరీక్ష పూర్తయాక సుజాత మానసిక రుగ్మత గురించి మరికొంత సమాచారం తెలుస్తుంది. ఆ తర్వాతే నీ సందేహాలకు సమాధానం చెప్పగలను" శరత్‌బాబు వాచీ చూసుకొన్నాడు.

"చాలా పొద్దుపోయింది ! నువ్వెళ్ళి పడుకో. గుడ్‌నైట్ !"

"గుడ్‌నైట్ !"

ప్రసాదు వెళ్ళగానే శరత్ తన పడక గదికేసి నడిచాడు. శరత్‌బాబు బెడ్‌మీదకు చేరి దిండు సర్దుకొంటూన్నాడు. ప్రసాదు ఖంగారుగా తలుపు తోసుకొని లోపలకొచ్చాడు.

"సుజాత కన్పించడంలేదు !" రొప్పుతూ చెప్పాడు. శరత్‌బాబు పక్కమీదనుంచి ఒక్క దూకు దూకాడు. బంగళా లైట్లన్నీ వెలిగాయి !

ఇద్దరూ కలిసి బంగళా అంతా గాలించారు.

నైట్ వాచ్‌మన్, నైట్ డ్యూటీ స్టాఫూ ఆవరణంతా గాలించారు. సుజాత ఎక్కడా కన్పించ లేదు. అంతటి చల్లగాలిలోనూ ప్రసాదుకు చెమటలు పడుతున్నాయి.

"ప్రసాద్, గాబరాపడకు. మనం అలా సముద్రపొడ్డుకు వెళ్ళి చూసొద్దాం. పద !" అన్నాడు శరత్‌బాబు.

"సముద్రపొడ్డుకా ?" ప్రసాదు గొంతు తడారి పోయింది.

"ఖంగారు పడకు. ఆమె ఏ అఘాయిత్యము చేసుకోదు. ఆమె, ఆ మానసిక స్థితిని దాటి పోయింది" శరత్‌బాబు వాచ్‌మన్ దగ్గర్నుంచి టార్చిలైట్ తీసుకొని బయలుదేరాడు. అతడ్ని మౌనంగా అనుసరించాడు ప్రసాదు.

ఇసుకలో కాళ్ళు దిగిపోతున్నాయి. సముద్రపు హోరు భీతావహాన్ని కలిగిస్తూ ఉంది. ప్రసాదు కాళ్ళుతీసి వేయలేకపోతూన్నాడు. తాడి చెట్టు ప్రమాణాన లేచి విరిగి పడుతూ ఘోష పెడుతున్న అలలను చూస్తుంటే ప్రసాదు గుండెలు చెదిరి పోతూన్నాయి. నవనాడులూ కుంగిపోతూన్నాయి.

శరత్‌బాబు చేతిలోని టార్చి నుంచి వెలువడుతున్న వెలుగులు, నురగలు కక్కుతూ ఒడ్డుకు చేరుతున్న సముద్రపు అలలమీద నాట్యం చేస్తున్నాయి.

సుజాత శవం— ఉప్పునీరు తాగి ఉబ్బిన శవం. తెల్లటి నురగల్లో — హే భగవాన్ ! చివరకు నాకు మిగిలింది ఇదా —

"ప్రసాద్ ! ప్రసాద్ !" శరత్‌బాబు ప్రసాదు వీపు తట్టి పిలుస్తున్నాడు. ప్రసాదు ఉలిక్కిపడ్డాడు.

"అదుగో. అటు చూడు !" శరత్‌బాబు టార్చి వెలుగును ప్రసరిస్తూ అన్నాడు.

"సుజాతా ! సుజాతా !"

"అరవకు ! నీకేమయినా మతిపోయిందా ?" కసిరి చెప్పాడు శరత్‌బాబు.

"రా. మాట్లాడకుండా నా వెనకే రా !" ప్రసాదును ఆజ్ఞాపించాడు. శరత్ అడుగులు ముందుకు వేశాడు. ప్రసాదు అతడ్ని అనుసరిస్తూ వేగంగా నడిచాడు.

టార్చి వెలుగు ఆమె ముఖంమీద పడింది. ఆమె తలెత్తి చూసింది. ఆమె కళ్ళు వెలిగి పోతూన్నాయి. గంభీరమైన ప్రశాంతీ, నిర్లిప్తతా ఆమెను ఆవరించి ఉన్నాయి.

"అయ్యో ! తొక్కేసారు. నా బొమ్మరిల్లు తొక్కేసారు. చూడమ్మా ! ఊఁ ఊఁ" చిన్నపిల్లలా ఏడుస్తోంది సుజాత. ఇసుక అంటిన చేతులు తిప్పి కళ్ళు తుడుచుకుంటూ ఏడుస్తున్నది.

శరత్‌బాబు తాము నడిచివచ్చిన త్రోవమీద టార్చివేసి చూశాడు.

వరుసగా తడి ఇసుకలో గుజ్జెన గూళ్ళు కట్టబడి ఉన్నాయి ! కొన్ని కాళ్ళక్రిందపడి చెదిరి పోయి ఉన్నాయి. సుజాతకు బాగా దగ్గర్లో ఉన్న గూళ్ళన్నీ కలగాపులగంగా తొక్కివేయబడి ఉన్నాయి.

సుజాత కళ్ళు తుడుచుకొని మళ్ళీ తన పనిలో మునిగిపోయింది. ఎడం కాలిమీద కూర్చొని కుడి కాలు ఇసుకలోకి దూర్చింది. రెండు చేతుల్లో తడి ఇసుక ఎత్తిపోసి అరిచేతులతో అణగ గొడుతోంది. కొద్దిక్షణాలు అలాచేసి కాలు బయటికి తీసింది. చెయ్యి గూటిలోపెట్టి చూసుకొన్నది. ఆనందంతో ఆమె వదనం వికసించింది. కేరింతలు కొడుతూ లేచింది. మళ్ళీ ఒంటికాలిమీద కూర్చుని మరో గూడుకట్టే పనిలో నిమగ్నమయిపోయింది.

ప్రసాదూ, శరత్‌బాబూ నిశ్చేష్టులయి పోయారు. చూస్తూ అలాగే ఉండిపోయారు.

సుజాత తన ఆటలో నిమగ్నమయిపోయింది. తన చుట్టూ ఉన్న పరిసరాన్ని పట్టించుకొనే స్థితిలో లేదు. తన ఆటలోనే తన్మయత్వాన్ని పొందుతూ ఉంది.

"పాపా ?" లాలనగా పిలిచాడు శరత్‌బాబు.

సుజాత తలెత్తి చూడకుండానే "ఉండమ్మా ! ఇది అవలేదూ ?" అన్నది. కాలిమీద వేసుకొన్న తడి ఇసుకను తపతపా బాదసాగింది.


"రేపు బోలెడన్ని కట్టుకొందువుగానిలే. పొద్దు పోయింది. రా అమ్మా సుజాతా !" శరత్‌బాబు వంగి సుజాత రెక్కపట్టుకొని లేవతీశాడు.

అది చూస్తూ సైకో ఎనాలిసిస్ట్ మాత్ర మూర్తిగా మారిపోయాడా అనుకొన్నాడు ప్రసాదు.

జరిగిన కథ — 20 : శివప్రసాద్‌కి ఇంతకుముందే పెళ్లయిపోయిందనీ, ఆమె పేరు సునందనీ, పుష్కర స్నానాలకు వెళ్లి కృష్ణానదిలో మునిగిపోయిందనీ అప్పట్నుంచీ పిచ్చివాడయ్యాడని చెప్తాడు శరత్ సుజాతకు. తనకింకా పెళ్లి కాలేదనికూడా చెప్తాడు. ప్రసాద్‌కి పిచ్చి అని నమ్మించి సుజాతను మద్రాసు తీసుకొచ్చి అసలు పిచ్చిదైన ఆమెకు అసలయిన ట్రీట్‌మెంట్ సాగిస్తుంటాడు శరత్.

క్షణాలమీద పరిస్థితిని అవగాహన చేసుకొని అందుకు అణుగుణంగా ప్రవర్తిస్తున్న డాక్టర్ శరత్‌బాబు తనకు స్నేహితుడేగాదు— డాక్టర్‌గా పూజనీయుడు, గౌరవనీయుడు. ఏం చేసి తను అతడి ఋణం తీర్చుకోగలడు ?

శరత్‌బాబు టార్చిలైట్ ప్రసాదుకిచ్చి, సుజాతను మెల్లమెల్లగా ఇసుకలో నడిపించసాగాడు. ఇసుకలో ఉన్న పిచ్చిక గూళ్ళను తిరిగి తిరిగి చూస్తూ



సుజాత అతడి పక్కనే నడిచింది.

ఆర్కాట్ నవాబు భవనంమీద ఉన్న గంట స్తంభం కొట్టూతున్న గంటలు దూరంగా వినిపిస్తున్నాయి. పన్నెండు గంటలయింది

మరో పదిహేను నిముషాల్లో శరత్‌బాబు సుజాతను తీసుకొని ఆనంద నిలయం బంగళాలోకి వచ్చాడు

గది ముందుకు రాగానే "ప్రసాద్ ! నువ్వు బయటే ఉండు ! పాపను నిద్రబుచ్చి వస్తాను !" అన్నాడు శరత్‌బాబు. సుజాతను తీసుకొని గదిలోకి వెళ్ళాడు.

పది నిముషాలు తర్వాత బయటికొచ్చాడు. ప్రసాదు పాలిపోయిన మొహం చూస్తూ బాధ పడ్డాడు శరత్‌బాబు.

"ఇప్పుడు బాధపడ్తావేంరా ప్రసాద్ ! మనం ఒక దారిన పడ్డామని నేను సంతోషిస్తుంటే నువ్విలా అయిపోతున్నావేంరా బాబూ ! నా మార్గం సుగమం అయింది. ఆమె మనసులోని రహస్య కవాటాలకు 'కీ' దొరికింది. నేరపరిశోధనచేసే డిటెక్టివ్‌కు క్లూ దొరికినట్టనుకో. షెర్లాక్ హోమ్స్‌కు క్లూ దొరికాక తిరుగులేదు. హంతకుడ్ని ఉరికంబం ఎక్కించేంత వరకూ నిద్రపోడు. అలాగే — "


"సర్ ఆర్థర్ కానన్ డైల్ సృష్టించిన షెర్లాక్ హోమ్స్‌ది కల్పన. కాని నా శరత్‌బాబు వాస్తవం ! అద్వితీయమైన మేధస్సు కలవాడు. ఏ రచయితా రచయిత్రి సృష్టించలేని మేధావీ, మనిషీ నా కళ్ళముందే ఫ్లెష్ అండ్ బ్లడ్‌తో నిలబడి ఉన్నాడు. ఐయామ్ రియల్లీ ప్రవుడ్ ఆఫ్ యూ!" అంటూ ప్రసాదు, శరత్‌బాబు రెండు చేతులు పట్టుకొన్నాడు. ప్రసాదులో చెలరేగిన ఉత్కంఠతా, ఉద్రేకమూ బయటపడే మార్గం కావాలి. ఆ మార్గాన్ని మూయడం మంచిది కాదని వింటూ నిలబడ్డాడు డాక్టర్ శరత్‌బాబు.

ప్రసాదులో ఉద్రేకం చల్లారింది. గుండెల నిండుగా గాలి పీల్చుకొన్నాడు అది చూసి శరత్‌బాబు తనలో తనే నవ్వుకొన్నాడు.

"ప్రసాద్ ! రేపు యాంబివలెన్స్ పరీక్ష చేయాల్సిన అవసరం లేదు. ఇప్పుడు ఆమె మానసిక స్థితి స్పష్టంగా విశదమవుతూంది. ఆమె మనసును ఆవరించిన మేఘాల రూపురేఖలు నాకు స్పష్టంగా కనిపిస్తున్నాయి. రేపు 'నియో కెథారిసిస్' టెస్ట్ చేద్దామనుకొంటున్నాను."

"అంటే ?"

"బాల్య దశలోని జ్ఞాపకాలను స్ఫురణకుతెచ్చే ఒక చికిత్సా విధానము. ఇంగ్లీషులో చెప్తేనే నీకు బాగా అర్థమౌతుందనుకొంటాను. ఎ థెరపటిక్ మెథడ్ విచ్ కన్‌సిస్ట్స్ ఇన్ మేకింగ్ కాన్షస్ ఛైల్డ్‌హుడ్ రిలేషన్స్. ఆ టెస్ట్‌లో చాలా విషయాలు బయటపడొచ్చు ! ఒ. కె. నేను వెళ్తున్నాను. కళ్ళు మూసుకుపోతూన్నాయి" శరత్‌బాబు ఆవలించాడు. వెళ్ళబోతూ ఆగి — "ప్రసాద్. మరో రెండు మూడు గంటలు నువ్వు మేలుకొని ఉండాలి. సుజాతను అబ్జర్వ్ చేస్తూ ఉండాలి. ఏమైనా కలవరింతలూ, పలవరింతలు చేస్తే నోట్ చేసుకో. గుడ్‌నైట్ — నో. నో.



ఇంకేం గుడ్‌నైట్ ! ఒంటిగంట దాటిపోయింది'' శరత్‌బాబు తన గదిలోకి వెళ్ళిపోయాడు.

27

''సార్ ! సార్ !''

శివప్రసాదు కళ్ళు తెరిచి చూశాడు. ఎదురుగా నర్సు నిలబడివుంది. అదిరిపడ్డాడు. ఒక్కసారిగా పక్కమీదనుంచి దిగాడు. రెండో బెడ్‌కేసి చూశాడు. సుజాతలేదు! గుండెలు దడదడలాడాయి.

''సుజాతా — సుజాత ఎక్కడా ? ఏమైందీ ?'' గాబరాపడిపోయాడు.

''మిమ్మల్ని డాక్టర్‌గారు పిలుస్తున్నారు !''

''సుజాత కేమయింది ?''

''షి యీజ్ ఆల్‌రైట్. కింద క్లినిక్‌లో ఉన్నారు. డాక్టర్‌గారు మిమ్మల్ని ఓ సారి అర్జెంటుగా రమ్మంటున్నారు.''

''డాక్టర్‌గారెక్కడున్నారూ ?''

''క్లినిక్‌లోనే ఉన్నారు. కన్‌సల్టింగ్ రూంలో ఉన్నారు. త్వరగా రండి !'' అని చెప్పి నర్సు వెళ్ళిపోయింది. శివప్రసాదు చొక్కా తగిలించుకొని బయలుదేరాడు. కళ్ళు మండిపోతున్నాయి. ఒళ్ళంతా విరగ్గొట్టినట్టుంది. తను పడుకొని ఎంతసేపయింది? మెట్లు దిగుతూ వాచీ చూసుకున్నాడు. ఎనిమిదింబావయింది. మూడు గంటలుకూడా నిద్రపోలేదన్నమాట. ఐదు దాటేంతర్వాత తను నిద్ర ఆపుకోలేకపోయాడు. సుజాత ప్రశాంతంగానే పడుకొన్నది ఐదుగంటల వరకు. తర్వాత ఏమైందో ?''

''రా ప్రసాద్. సారీ !''

ప్రసాదుకు అడుగు ముందుకు పడలేదు. శరత్‌బాబును రెప్పవాల్చకుండా చూస్తూ నిలబడిపోయాడు.

''ఏమిట్రా ? అలాగే నిలబడిపోయావ్ ? హేపీ న్యూస్ టు యూ ! సంతోషకరమైన వార్త చెప్దామని పిలిపిస్తే అలా రాయిలా బిగిసిపోయి నిలబడ్డావూ ?'' అన్నాడు శరత్‌బాబు.

ప్రసాదు తేలిగ్గా గాలి పీల్చుకొన్నాడు.

''ఈ సస్పెన్సుతో చచ్చిపోయాన్రా బాబు ?''

''ఇందులో సస్పెన్సేమిటిరా నీ తలకాయ ?''

మ న సు క థ

''సారీ అంటూ గ్రీట్ చేశావుగా మరి !''

''ఓహో. అదా ? ఐయాం సారీ'' అంటూ సీట్లో వెనక్కూ ముందుకూ ఊగుతూ పెద్దగా నవ్వాడు.

''తప్పనిసరి అయి నిన్ను నిద్రలేపినందుకు సారీ చెప్పాన్రా. రాత్రంతా మేలుకొని ఉంటావ్. ఏడు గంటలకు మీ గదికి వచ్చేసరికి నువ్వు ఒళ్ళు తెలియకుండా నిద్రపోతున్నావ్. అప్పటికే సుజాత లేచి స్నానంకూడా చేసి ఉంది.''

''ఇప్పుడెక్కడుంది ?''

''అదో ఆ రూంలో ఉంది'' అంటూ థెరపీ గదికేసి చూపించాడు శరత్‌బాబు. ప్రసాదు అటుకేసి నడిచాడు.

''పిలిచింది నేను ! అటు వెళ్తావేం ? ఆమెను గురించి వర్రీ అవొద్దు. ఆమె బాగానే ఉంది. నువ్వు వెంటనే బయలుదేరి సుజాత తండ్రి — పరబ్రహ్మరావును తీసుకురావాలి ! థెరపీ ఆఖరి దశకువచ్చాము.''

ప్రసాదు ఎగిరి గంతేసినంత పనిచేశాడు. శరత్‌బాబు ముందుకు వాలిపోయాడు ఉత్కంఠతో శరత్‌బాబు కళ్ళల్లోకి చూశాడు.

''అన్నీ తర్వాత చెప్తాను. ముఖంకూడా కడిగినట్టులేదు. ముందు నువ్వెళ్ళి నీ పనులన్నీ పూర్తి చేసుకొని ప్రయాణానికి సిద్ధమయిరా ?''

''డాక్టర్ ! ఓ సారి ఇలా వస్తారా ?'' సుజాత ఉన్న గదిలోనుంచి డాక్టర్ రోజా బయటికొచ్చింది. డాక్టర్ శరత్‌బాబు లేచాడు.

''నువ్వు ఇంకా ఇక్కడే ఉన్నావా ?'' హెచ్చరించాడు ప్రసాదును. అతడి సమాధానానికి ఎదురు చూడకుండానే చెకచెకా ఎదురుగా ఉన్న గదిలోకి వెళ్ళిపోయాడు. డాక్టర్ రోజా లోపల్నుంచి తలుపు మూసేసింది. అది ప్రసాదుకు ముఖంమీదే వేసినట్టనిపించింది.

తొమ్మిది ఇరవై నిముషాలయింది. ప్రసాదు వాచీ చూసుకొంటూ ఓ చేత్తో చిన్న సూట్‌కేసు పట్టుకొని బయటికి వస్తుండగా శరత్‌బాబు గదిలోకి వచ్చాడు.

''గుడ్ ! త్వరగా తయారయావ్ ? ఇప్పుడే బండి వుంది ?'' అన్నాడు శరత్‌బాబు.

''కోరమండల్ అందొచ్చు ! లేకపోతే తర్వాత ఏ ట్రైన్ దొరికితే దాన్లో వెళ్తాను. ఫ్లయిట్‌లో వెళ్తే వైజాగ్‌లో దిగి మళ్ళీ వెనక్కురావాలి. రైలయితేనే త్వరగా చేరుకోవచ్చు !''


''మీ మామగార్ని తీసుకొని నేరుగా ఇక్కడికి రాకు! వుడ్‌లాండ్స్ హోటల్లో దిగండి. అక్కడ్నుంచి ఫోన్ చెయ్యి. నేనొస్తాను.''

''సరే ! టైంలేదు. నేనొస్తా !'' ప్రసాదు సూట్‌కేసు పట్టుకొని గదిలోంచి బయటికొచ్చాడు. వెనకే శరత్‌బాబు నడుస్తున్నాడు. ఒక్కొక్కసారి రెండేసి మెట్లు దిగుతూ ప్రసాదు పరుగులుతీశాడు.

''ఒరేయ్ ! మెల్లగా !'' వెనకనుంచి అరు

క్రొత్త టెలిఫోన్లు !

టెలిఫోన్లను వుపయోగించడం ప్రారంభించి నూరు సంవత్సరాలకు పైగా అయింది. క్రొత్తల్లో టెలిఫోన్లను గురించి ఎన్నో సందేహాలు, భయాలు ఏర్పడ్డాయి. టెలిఫోన్ల వలన శాంతికి ప్రమాదం ఏర్పడగలదని కొంతమంది హెచ్చరించారు. కాలక్రమేణా భయాలన్నీ తొలగిపోయి కొంతమందికి టెలిఫోను కనీస సౌకర్యం అయింది. టెలిఫోన్లకు గిరాకీ పెరగడంతో, పరిశోధనలు ఎక్కువై క్రొత్తరకం టెలిఫోన్లు తయారవుతున్నాయి. పశ్చిమ జర్మనీలో తయారవుతున్న ''పిక్చరు టెలిఫోన్ల''లో అవతలి వ్యక్తిని చూడటానికికూడా వీలవుతుంది. మరో రకం టెలిఫోన్లలో రాగి తీగెలకు బదులు గాజు దారాలను వుపయోగించటం ప్రయోగాత్మకంగా ప్రారంభించారు. శాంతికి భంగకరం అని భావించేవారికి సమాధానంగా క్రొత్త వుపాయాన్నికూడా కనుగొన్నారు. ఎవరితోనూ మాట్లాడం యిష్టం లేనపుడు ''మా ఖాతాదారుడు విశ్రాంతి తీసుకుంటున్నాడు,'' అని సమాధానం చెప్పేస్థితిలోకి వస్తున్నాయి.



న్యూట్రమూల్ 'మొనగాడ'వండి
బలానికి దారాసింగ్ చెప్పే పాఠాలు
గట్టితనం పొందే మార్గంలో న్యూట్రమూల్ మీకు సహాయం చేయగలది– ఆరోగ్యంగా, మీరు చేసేవన్నీ గొప్పగా కనిపించేలా, గొప్పగా చేసేలా కూడా. న్యూట్రమూల్ మొనగాడివడం అంటే అదేమరి.
daCunha/GCM/69/82/TL
Nutramul
అమూల్ వారి
న్యూట్రమూల్
అమ్మకందారులు :
గుజరాత్ కో-ఆపరేటివ్ మిల్క్ మార్కెటింగ్ ఫెడరేషన్ లిమిటెడ్, ఆనంద్, గుజరాత్.



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

ఎ. వి. ఎస్. ఆర్. — పిమెంట్ నగర్

నాకు 31 సంవత్సరములు. నాకు 10 సంవత్సరముల నుండి కాళ్ళు తీపులుగా వుంటాయి. ఎక్కువ నడవలేను. ముఖ్యంగా కాళ్ళ పిక్కల దగ్గర ఎక్కువగా వుంటాయి. ఈ కాళ్ళ తీపువల్ల రాత్రి పూట చాలాసేపటి వరకు నిద్రపట్టదు. ఏ పని చేయుటకు ఉత్సాహము వుండదు. నీరసంగాను, నిస్సత్తువగాను వుంటుంది. ఒక్కొక్కరోజు ఈ తీపులు ఎక్కువగా వుంటాయి.

★ ఇంజక్షన్ బెరిన్ (బి—వన్) రోజుకి 2 సి.సి.లు వంతున వరుసగా రెండునెలలు చేయించుకోవటం మంచిది. రాత్రి పడుకొనేటప్పుడు ఒక గ్లాసు చిక్కని పాలు తాగటం, దంపుడు బియ్యపు అన్నం తినటం వల్ల ఈ లక్షణాలు నయమయ్యే అవకాశం ఉన్నది.

కె. ఎమ్. — సికింద్రాబాద్

నా వయస్సు 23 సంవత్సరములు. నాకు మెడక్రింద ఎడమ ప్రక్క కంతి పెరిగినది. జ్వరము వచ్చేది. ఎక్సరే తీసి టి. బి. అన్నారు. 2½ సంవత్సరములు వైద్యము జరిగినది. మొదటి మూడునెలలు ఇంజక్షనులు, మిగతా ఒక సంవత్సరము మూడునెలలు మాత్రలు వాడాను. ఆ తరువాత ఆపరేషన్ చేసారు. 8 నెలలకి మరలా కంతి పెరిగినది. ఎక్సరే తీయించి డాక్టరుకి చూపించగా ఏమీలేదు అన్నారు. ఏడురోజులు పెన్సిలిన్ ఇంజక్షనులు చేసారు. ప్రయోజనం ఏమీ కనిపించ లేదు.

★ ఇలా కంతులుగా (లింఫ్ గ్లాండ్స్) వాయటాన్ని ట్యుబర్క్యులస్ సెర్వైకల్ అడినైటిస్ అని అంటారు. క్రమ పద్ధతిలో చికిత్స జరిగినప్పుడు మళ్ళీ రాగల అవకాశం ఉండదు. కొన్నాళ్ళు మందులు వాడటం వల్ల గుణం కనబడుతుంది. అటు తర్వాత మానటమో లేక ఇంజక్షన్లు మాని మాత్రలు మాత్రమే వాడటం వలననో రోగం పూర్తిగా నయం అయ్యే అవకాశం ఉండదు. మీరు తిరిగి నిపుణులైన వైద్యులకి చూపించి చికిత్స పొందవలసి ఉంటుంది. రోగ నిర్ధారణ ఆ కంతులను బయాప్సీ చేయటం వల్ల జరుగుతుంది.

కె. ఎ. — మంచిర్యాల

నా వయస్సు 30 సంవత్సరములు. 5 సంవత్సరముల నుండి నా కనులు దురదగా వుండి కనుల నుండి పుసి దారంవలె సన్నగా రోజూ కనీసం పదిసార్లు వస్తున్నది. కొన్ని మందులు వాడినాను. కాని ప్రయోజనం కనిపించలేదు. కొన్ని రోజులు ఎక్కువగాను, కొన్నిరోజులు తక్కువగాను వచ్చును

★ ఈ లక్షణాలన్ని క్రానిక్ కన్‌జెన్‌క్టివైటిస్ అని అంటారు. పెర్రాకార్ట్రిల్ ఐ ఆయింట్‌మెంట్ రోజుకి రెండుసార్లుగా వరుసగా వారంరోజుల కళ్ళలో వేయటం మంచిది. దురద తగ్గటానికి పిరిటాన్, లేక అవిల్ మాత్రలు పూటకి అరమాత్ర చొప్పున రోజుకి రెండు పూటలుగా వరుసగా వారం రోజులు వాడండి.

వి. ఆర్. బి. — చీరాల

మానవుని శరీరానికి కురుపులు, గాయాలు ఉన్నప్పుడు పప్పుదినుసులు తింటే చీము పోస్తుందని భయపడతారు. ఇది ఎంతవరకూ నిజం ?

★ ఇది ఏ మాత్రమూ నిజంకాదు. చీము అనేది సూక్ష్మక్రిముల వల్ల ఏర్పడుతుంది. పప్పు దినుసులు తిన్న మాత్రాన చీము పోయటం అసంభవం. పప్పుదినుసులలో ప్రోటీనులు ఎక్కువగా ఉండటం వల్ల సూక్ష్మక్రిములు బాగా పెరిగే అవకాశం ఉంటుందని మాత్రమే చెప్పవచ్చును.

బి బి. — రాయఘడ

నా వయస్సు 22 సంవత్సరములు. మూడు పూటల పుష్టిగా భుజిస్తాను ఇంతవరకూ నాకు జ్వరముగాని, నీరసంగాని రాలేదు. ఇంతవరకూ నాకు ఎటువంటి అనారోగ్యం గూడా సంభవించ లేదు. కాని శరీరములో పెరుగుదల, లావగుట కన్పించలేదు. సన్నముగానే వున్నాను. దీనికి ఏ మందులు వాడవలెను ?

★ ఏ రోగ లక్షణమూ లేకుండా ఉండటమే మనిషికి కావలసినది. ఆహారం మామూలుగా తీసుకో గలిగి తన పని పాటలకి ఏ లోటూ లేనప్పుడు శరీరం లావుగా లేనంత మాత్రాన బాధపడటం అనవసరం. ఏ రోగ లక్షణమూ లేనందున మందులు వాడడం అనవసరం. ★

స్తున్నాడు శరత్‌బాబు. అదేమీ వినిపించుకొనే స్థితిలో లేదు. ధనస్సు విడిచిన బాణంలా దూసుకు పోతున్నాడు.

"మీ మామయ్యకు ఏమని చెప్తావురా ?" పైమెట్టుమీద నిలబడి కిందకు చూస్తూ పెద్దగా కేకపెట్టాడు శరత్‌బాబు.

చివరి మెట్టుమీద తక్కున ఆగిపోయాడు ప్రసాదు. తిరిగి, తలెత్తి పైకి చూశాడు.

"ఏం చెప్పమంటావ్ !" బిగ్గరగా అడిగాడు.

"ఏం చెప్పాలనుకొన్నావ్ ?"

"ఉన్న సంగతే ! సుజాతకు — "

"యూ ఫూల్ !"

"మరేం చెప్పమంటావ్ ?"

"మనవడు పుట్టాడని తాతయ్యకు చెప్పు !"

"మనవడా ?" ప్రసాద్ గొంతు కీచ్‌మంది.

"అవున్రా! పెళ్ళయి పదకొండునెలలయిందిగా? మనవడు పుట్టాడని చెప్పు. తాతయ్య సంతోషిస్తాడు !"

మనసు కథ

"నువ్వేంటో చెప్తావ్ ? నాకు బుర్ర తిరిగి పోతూంది !"

"దానికి మరమ్మతు తర్వాత చేస్తాగానీ నువ్వు నేను చెప్పినట్టు చెప్పు ! లేకపోతే ఆ ముసలాడు గుండాగి చావొచ్చు ! అలా పోయాడో మీ దంపతులిద్దరూ శాశ్వతంగా పిచ్చాసుపత్రిలోనే కాపురం చేయాల్సొస్తుంది ! అర్థమయిందా ? అందుకని మీ మామయ్యను భద్రంగా తీసుకురా. ఎంత త్వరగా తీసుకొస్తే అంత మంచిది. ఊఁ ! ఇహ వెళ్ళు ! కారు పోర్టికోలో నీ కోసం వెయిట్ చేస్తూంది !"

బిళ్ళంగోడులా లేచి పరుగెత్తుతున్న స్నేహితుడ్ని చూస్తూ డాక్టర్ శరత్‌బాబు నిట్టూర్పు విడిచాడు.

ఎంతటి మేధావి అయితేనేం ? బాధలున్న మనిషి. స్ట్రెస్ అండ్ స్ట్రెయిన్ మనిషిని కుంగదీస్తుంది. బుర్ర పనిచేయదు. తార్కికంగా ఆలోచించలేడు. పెళ్ళయిన తర్వాత మొదటి ఆరు నెలలే సుఖంగా ఉన్నాడు. ఇప్పటికి ఐదునెలలనుంచి సుజాతతో అవస్థ పడుతున్నాడు. ఆ జబ్బేంటో అతడికి అర్థంకాదు. భార్యకు చెప్పలేదు. ఆమెమీద అతడికున్న ప్రేమానురాగాలే ఆమెను ఇంతవరకూ కాపాడాయి. అతడి ఓర్పూ, సానుభూతే ఆమెకు రక్షాకవచం అయింది. మరొకడయితే పిచ్చిముండను నాకేసి కట్టేవని మామను నాలుగు దులిపి పెళ్ళాన్ని పుట్టింట్లో వదిలి చక్కాపోయేవాడు — శరత్‌బాబు చిన్ననాటి స్నేహితుడి వ్యక్తిత్వాన్ని గురించి ఆలోచిస్తూ ఒక్కొక్క మెట్టే దిగి క్లినిక్‌లో కొచ్చాడు.

"తమాషాగా ఉందే ? నాకూ అలాంటి చీరే ఉంది !"

"నేను హైదరాబాద్ వచ్చినప్పుడు గద్వాల శారీ షాపులో కొన్నాను !"

"నేనూ అక్కడే కొన్నాను! పోయిన సంక్రాంతికి కొన్నాను !"

శరత్‌బాబు డోర్ తెరుస్తూ, అలాగే పట్టుకొని ఉండిపోయాడు. ఆశ్చర్యంగా చూశాడు.

(ఇంకా వుంది)


మీకు మీరుగా గమనించండి!

ఇతర డిటర్జెంట్ ఉతికే బిళ్ళ లకన్నా బరువు రెండు రెట్లు ఎక్కువ. ధర కేవలం కొద్ది పైసలు ఎక్కువ!

300 గ్రాములు రూ. 3·20 (స్థానిక పన్నులు అదనం)

టోటల్

నీలి డిటర్జెంట్ ఉతికే బార్



మొదటి "నిజమైన" డిటర్జెంట్ బార్!

టోటల్ - ఉతికే బార్ రీతిలో ఉన్నది. మరియు అధికమైన శుభ్రపరిచే నీలి డిటర్జెంట్ శక్తి ఉన్నది. మరి ఇంకేమి? పొదుపుగ ఉతికేందుకుగాను ఇది ఐదు చేతికనువైన భాగాలు కలిగివుంది.

కేవలం కొద్దిపైసల హెచ్చుకే రెండు రెట్లు బరువు!

ఒక నిర్దిష్టమయిన డిటర్జెంట్ కేక్ 125 గ్రాముల బరువు కలదానికి మీరు ఎంత ఖర్చుపెడుతున్నారు? 250 గ్రాముల "టోటల్" ధర కేవలం రూ. 2.67. (300 గ్రాములకి రూ. 3.20). అదీను మామూలు డిటర్జెంట్ కేక్‌లకన్న రెండు రెట్లు బరువు ఎక్కువ. కేవలం కొద్ది పైసల హెచ్చుకే!

ఉతుకుటకు చేతికనువుగా ఐదు భాగాలు.

ఆంధ్రప్రదేశ్, బీహార్ మరియు తమిళనాడులలో దొరుకును.

కర్నాటక సోప్స్ అండ్ డిటర్జెంట్స్ లిమిటెడ్, బెంగుళూరు వారి ఒక నాణ్యమయిన ఉత్పాదన.
మార్కెట్ చేయువారు: మైసూరు సేల్స్ ఇంటర్నేషనల్ లిమిటెడ్, బెంగుళూరు

MCA-TDB-51-Tel

మా అయ్యని సంపేత్తావని ఓ గుంపు సేరింది !'' అందా పిల్ల. అప్పుడు దాని గొంతు వణికింది, కళ్ళలో నీళ్ళు తిరిగై.

అప్పటి కర్థమైంది నాకు — తాగుబోతు వెధవలంతా యేదో తగూపడి బుర్రలు పగలగొట్టు కొంటున్నారని.

''నేనేం చేసేదే? అయితే ! పోలీసుల కాడికి పోకపోయ్యినా ?'' అన్నాను విసుగ్గా.

''మాంపోతే ఆళ్ళు పట్టించుకోరని మా బందుగులంటన్నారయ్యా !''

''అయితే కొట్టుకొ చావమను, నాకు వేరే పనేంలేదా ?'' అని విదిలించి, దాన్ని పొమ్మన్నట్టు సూచిస్తూ వెనక్కి తిరిగాను.

బల్లమీద నేను సగం రాసిన కథ తాలూకు కాగితాలు కనిపించినై.

నాకు ఎదురు తిరిగిన పాత్ర అకస్మాత్తుగా కేకలేయడం ప్రారంభించింది — ''నీ నీతులేమైనై ? నీ ఔదార్యం ఏ పుట్టకెక్కింది ? నీ నౌకర్నే కాపాడలేవా ?'' అన్నవ్వుతూ.

''అయ్యా !'' రత్తి దీనంగా పిల్చింది.

అటు తిరిగాను. ఆ క్షణం — ''దాని తండ్రి పరిస్థితిలో నేనూ, దాని చోట్లో నా కొడుకూ వుంటే ?'' అనిపించింది. నా వళ్ళు జలదరించింది.

వణుకుతున్న చేత్తో ఫోనెత్తి, పోలీస్ స్టేషన్‌కి లైను కలిపాను.

నా గొంతు వినంగానే కంగారు పడిన ఎస్సైని సముదాయించి, నా నౌకరు సమస్య వివరించి, పది నిమిషాల్లో వస్తున్నాను, బలగంతో సిద్ధంగా వుండమని చెప్పాను.

వెనక నించి వెక్కిళ్ళు వినిపిస్తుంటే, వులిక్కిపడి అటు తిరిగాను.

''మా అయ్యను సంపేత్తారా బాబూ ?'' అమాయకంగా అడుగుతూ ఏడుస్తుందా పిల్ల.

సహజంగా మంచివాడ్నవడం వల్లో, కాకుంటే మంచివాడ్నని నన్ను నేనే హిప్నటైజ్ చేసుకొన్నందు వల్లో ఆ పరిస్థితి నన్ను కదిలించింది.

''పద'' అంటూ బైటకి నడిచాను.

ఆ పిల్లని నాతో కార్లో ఎక్కించి తీసికెళ్లటం నాకసహజంగా తోచలేదప్పుడు ! పది నిమిషాల్లో పోలీస్టేషన్ ముందు కారాపి దిగాను. ఎస్సై స్టేషన్లోంచి ఎదురొచ్చాడు.

''వెళ్దామా ?'' అడిగాను వెంటనే.

''కరెక్ట్ స్పాటెక్కడో తెల్సా మీకు ?'' అడిగాడు ఎస్సై.

''ఇదిగో యీ పిల్లుందిగా! యిది మా నౌకరు కూతురు'' అన్చెప్పాను.

ఇంతలో హెడ్ కానిస్టేబుల్ మా దగ్గరకొచ్చి ఎస్సైతో ''సార్ ! డియెస్పీగారు ఫోన్చేస్తున్నారు'' అన్నాడు.

''ఒక్క నిమిషం'' అంటూ లోపలికెళ్ళాడు ఎస్సై.

రత్తిని అక్కడున్న బల్లమీద కూర్చోమన్చెప్పి, నేనూ లోపలికెళ్ళాను.

అప్పటికే ఎస్సై ఫోన్లో చెబుతున్నాడు — ''ఔన్సార్ ! ఇప్పుడే రిపోర్టు చేసారు. వారి నౌకరు కూడా వున్నాట్ట ... అక్కడికే బయల్దేరుతున్నాం'' అని అవతల్నించి వినిపించే మాటల్ని ఓ నిమిషం విన్నాడు.

అతని ముఖంలో రంగులు మారసాగాయి ''—అట్లాగా సార్ ! ఓహో అదా విషయం... సరే సార్... మీరూ ఓమాట వారితో చెబ్తే—'' అని యింకో నిమిషం విని, నాకేసి తిరిగాడు ఎస్సై. మౌత్‌పీస్‌కి చెయ్యడ్డంపెట్టి — ''డీయెస్పీ సాబ్ మీతో మాట్లాడతార్ట !'' అని చెప్పి ఫోను నాకందించాడు.

ఫోనందుకోని —''హల్లో ! గుడ్ మార్నింగ్'' అన్నాను.

డీయెస్పీ అవతల్నించి గబగబా చెప్పసాగాడు — ''సార్ ! ఆ గూడెం గలాటా చిన్నది కాదండి ... దాని వెనక చాలా భాగోతం వుంది... అన్నట్లు హైదరాబాద్ నించి ధర్మయ్య గారొచ్చారు మీకు తెల్సా ? వారు మీకు బాగా స్నేహితులు కదా ! వారితో మాట్లాడండి... ఆ గొడవ విషయం మీకు చెప్పే విధంగా చెబ్తారు... నేనిప్పుడు వారి దగ్గర్నించే మాట్లాడుతున్నాను, ఓ రెండ్నిమిషాలు లైన్లో వుండండి.''

మౌత్‌పీస్‌కు చెయ్యడ్డం పెట్టి, యస్సైకేసి తిరిగి ''ధర్మయ్యగారొచ్చారా ! ? నాకు తెలియనే లేదే !'' అన్నాను.

''ఔన్సార్ ! గంట క్రితమే వచ్చారు.'' అన్నాడు ఎస్సై.

ఇంతలో ధర్మయ్యగారి గొంతు వినిపించింది ఫోన్లో —

''హలో బాగున్నారా? ఏమిటి విశేషాలు ?'' అని కుశలం కనుక్కోసాగారాయన.

''ఆ బాగానే వున్నా సార్ ? ఏమిటి వచ్చే ముందు యింటిమేషన్లేదు, వచ్చింతర్వాతైనా కబురు చేయలేదు—'' అని నిష్ఠూర మాడబోయాను.

''అర్జంటు పనొత్తగిలి అనుకోకుండా వచ్చాను... చాలా సీరియస్ విషయం... సాయంత్రం నేనే మీ దగ్గరి కొద్దామను కొంటున్నాను, యీ పని పూర్తవగానే ! అన్నట్టు— ఆ గూడెం గొడవలో మీ కేమిటి యింట్రస్టు ?'' అడిగారు ధర్మయ్యగారు.

''మా నౌకర్ని, ఆ గూడెం వాళ్లని మరి కొందర్ని తంతావని ఎవరో వచ్చార్ట ! వాడి కూతురు యేడుస్తూ నా దగ్గరి కొచ్చింది... వెంటనే పోలీస్ రిపోర్టిచ్చాను. స్టేషన్లోంచి రాంగానే మీ విషయం తెల్సింది.''

''అలాగా... మీక్కొన్ని విషయాలు చెప్పాలి— ఎస్సై ఆ సంగతి చూస్తాడ్లేగాని —మీరర్జంట్‌గా యిక్కడికి రండి'' అని ఆహ్వానించారాయన.

''గెస్ట్‌హౌస్‌లోనే కదా బస ?'' అడిగాను.

''ఔను... చాలా అర్జంటు, వెంటనే రండి'' అని ఫోను పెట్టేసారాయన.

నేనూ ఫోను పెట్టేసి, నా ముఖంలోకి ఏదో వెతుకుతున్నట్టు చూస్తున్న యస్సై దగ్గర శలవు తీసుకోని బైటకొచ్చాను.

నన్ను చూడంగానే కళ్ళు తుడుచుకొంటూ లేచి నించుంది రత్తి. నా మనసు చివుక్కుమంది.

''ఆసే ! ఎస్సైబాబు వెళ్ళి ఆ తగూ సర్దేస్తార్లేగాని, నువ్వు మా యింటికెళ్ళు. గూడేనికి పోకప్పుడే !'' అని మరో మాటకు తావివ్వకుండా చకచకా వెళ్ళి, కారెక్కి స్టార్టు చేసాను.

* * *

''ఏదో కథల్రాసుకోడం, వ్యాపారంలో డబ్బులు సంపాదించుకోడవేగాని మీకీ రాజకీయాలు తెలియవాయ్ ! మొత్తం ఆ గూడెంలో యేడుగురు రౌడీవెధవలు చేరి, రెండువేల వోట్లు గుప్పిట్లో పెట్టుకొన్నారు .. మనం ప్రజల ముఖాలు చూట్టం లేదనీ, వాళ్ళ కష్టాలు పట్టించుకోడం లేదనీ ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు ఆ గూడెం తగూ జోలికి మనం పోగూడదు... అర్థమైందా ? మీ నౌకరు పేరేవిటన్నారు ?'' అడిగారు ధర్మయ్య గారు.

ఎయిర్‌కండిషన్ చేయబడ్డ ఆ గదిలో, మెత్తని సోఫాల్లో నేనూ, ధర్మయ్యగారు, ఇద్దరు ఉన్నతాధికారులు, మరో ముగ్గురు పెద్దమనుషులూ కూర్చోనున్నాం.

''మా నౌకరు పేరు రాములు... కొల్లు రామయ్య అనుకొంటా'' అన్నాను.

''కొల్లు రామయ్య'' అని రెండు మూడు సార్లనుకోని ధర్మయ్యగారు లాల్చీ జేబులోంచి ఓ కాయితం తీసి మడత విప్పి చూసి — ''కొల్లు రామయ్య'' అనే ఒక్క మాటనే ఓ నిమిషం రాగయుక్తంగా పాడుకోని, ఆపి, డియెస్పీకేసి అదో రకంగా చూసారు.

విషయంలో లొసుగెక్కడుందో నా కర్థమైంది. పదేళ్ళుగా నా దగ్గర పన్చేస్తున్న నా నౌకరు శక్తిని గుర్తించనందుకు నాకు విచారం కూడా వేసింది !

''వాళ్ళకి సౌకర్యాలు కల్పించి, వాళ్ళ మన్నన పొంది, ఓట్లు సంపాదించాలేగాని... యీ విధంగా—'' అని నసుగుతున్న నన్ను ధర్మయ్యగారు మధ్యలోనే ఆపేసారు.

''మా యిబ్బందులు మాకూ వుంటయ్. మేధావులైన మీలాటి మా సానుభూతిపరులే అర్థం చేసుకోకపోతే ఎట్లా ? కాసేపా సంగతి మానేసి మిగతా విషయాలు మాట్లాడండి — అన్నట్లు — మీ రచనలకి ప్రభుత్వ ఎవార్డుకోసం యేవీ ప్రయత్నం చేయడం లేదా ? అంత బాగా రాస్తారు కదా ... ఈ సారి నేనూ మీ విషయం కదిపి చూస్తాను'' చిర్నవ్వులో అన్నారు ధర్మయ్యగారు.

నా వళ్ళు పులకరించింది ! నిజానికి అలాంటి ఎవార్డు నా కెప్పుడో రావల్సింది. ధర్మయ్యగారి వంటి స్నేహితులున్నా, నా శక్తిమీద నాకున్న నమ్మకం అంతదాకా అడ్డదార్లు తొక్కనీయలేదు నన్ను.

''అఁ ! ఎవార్డులేదేముందిలెండి ! మీ వంటి వారి అభిమానం చాలదూ — '' అని నాన్చాను.

''భలేవారే ! అదేవన్నమాట ? మనమేమైనా అక్రమంగా అడుగుతున్నామా ... మన వద్ద అర్హత వుంది ... అందుకని గుర్తింపుకోసం మనవంతు ప్రయత్నాలు మనం చేస్తాం. ఈసారి నేను మీ గురించి సజెస్ట్ చేస్తాను'' అన్నారాయన.

నా మీదా నా రచనలమీదా ఆయనకున్న అభిమాన మలాటిది మరి !

తర్వాత ఓ అరగంట ఆయన ప్రస్తుతం నేను

మా అయ్యని సంపేత్తా వని ఓ గుంపు సేరింది!" అందా పిల్ల. అప్పుడు దాని గొంతు వణికింది, కళ్ళల్లో నీళ్ళు తిరిగై.

అప్పటి కర్థమైంది నాకు — తాగుబోతు వెధవలంతా యేదో తగూపడి బుర్రలు పగలగొట్టు కొంటున్నారని.

"నేనేం చేసేది? అయితే! పోలీసుల కాడికి పోకపోయ్యినా?" అన్నాను విసుగ్గా.

"మాంపోతే ఆళ్ళు పట్టించుకోరని మా బందుగులంటన్నారయ్యా!"

"అయితే కొట్టుకొ చావమను, నాకు వేరే పనేంలేదా?" అని విదిలించి, దాన్ని పొమ్మన్నట్టు సూచిస్తూ వెనక్కి తిరిగాను.

బల్లమీద నేను సగం రాసిన కథ తాలూకు కాగితాలు కనిపించినై.

నాకు ఎదురు తిరిగిన పాత్ర అకస్మాత్తుగా కేకలేయడం ప్రారంభించింది — "నీ నీతులేమైనై? నీ ఔదార్యం ఏ పుట్టికెక్కింది? నీ నౌకర్నే కాపాడలేవా?" అన్నవ్వుతూ.

"అయ్యా!" రత్తి దీనంగా పిల్చింది.

అటు తిరిగాను. ఆ క్షణం — "దాని తండ్రి పరిస్థితిలో నేనూ, దాని చోట్లో నా కొడుకూ వుంటే?" అనిపించింది. నా వళ్ళు జలదరించింది.

వణుకుతున్న చేత్తో ఫోనెత్తి, పోలీస్ స్టేషన్‌కి లైను కలిపాను.

నా గొంతు వినంగానే కంగారు పడిన ఎస్సైని సముదాయించి, నా నౌకరు సమస్య వివరించి, పది నిమిషాల్లో వస్తున్నాను, బలగంతో సిద్ధంగా వుండమని చెప్పాను.

వెనక నించి వెక్కిళ్ళు వినిపిస్తుంటే, వులిక్కిపడి అటు తిరిగాను.

"మా అయ్యను సంపేత్తారా బాబూ?" అమాయకంగా అడుగుతూ ఏడుస్తుందా పిల్ల.

సహజంగా మంచివాడ్నవడం వల్లో, కాకుంటే మంచివాడ్నని నన్ను నేనే హిప్నటైజ్ చేసుకొన్నందు వల్లో ఆ పరిస్థితి నన్ను కదిలించింది.

"పద" అంటూ బైటకి నడిచాను.

ఆ పిల్లని నాతో కార్లో ఎక్కించి తీసికెళ్లటం నాకసహజంగా తోచలేదప్పుడు! పది నిమిషాల్లో పోలీస్‌స్టేషన్ ముందు కారాపి దిగాను. ఎస్సై స్టేషన్లోంచి ఎదురొచ్చాడు.

"వెళ్దామా?" అడిగాను వెంటనే.

"కరెక్ట్ స్పాటెక్కడో తెల్సా మీకు?" అడిగాడు ఎస్సై.

"ఇదిగో యీ పిల్లుందిగా! యిది మా నౌకరు కూతురు" అన్చెప్పాను.

ఇంతలో హెడ్ కానిస్టేబుల్ మా దగ్గరకొచ్చి ఎస్సైతో "సార్! డియెస్పీగారు ఫోన్జేస్తున్నారు" అన్నాడు.

"ఒక్క నిమిషం" అంటూ లోపలికెళ్ళాడు ఎస్సై.

రత్తిని అక్కడున్న బల్లమీద కూర్చోమన్చెప్పి, నేనూ లోపలికెళ్ళాను.

అప్పటికే ఎస్సై ఫోన్లో చెబుతున్నాడు — "ఔన్సార్! ఇప్పుడే రిపోర్టు చేసారు. వారి నౌకరు కూడా వున్నాట్ట ... అక్కడికే బయల్దేరుతున్నాం" అని అవతల్నించి వినిపించే మాటల్ని ఓ నిమిషం విన్నాడు.

అతని ముఖంలో రంగులు మారసాగాయి "—అట్లాగా సార్! ఓహో అదా విషయం... సరే సార్... మీరూ ఓమాట వారితో చెబ్తే—" అని యింకో నిమిషం విని, నాకేసి తిరిగాడు ఎస్సై. మౌత్‌పీస్‌కి చెయ్యడ్డుపెట్టి — "డియెస్పీ సాబ్ మీతో మాట్లాడతార్ట!" అని చెప్పి ఫోను నాకందించాడు.

ఫోనందుకోని —"హల్లో! గుడ్ మార్నింగ్" అన్నాను.

డియెస్పీ అవతల్నించి గబగబా చెప్పసాగాడు — "సార్! ఆ గూడెం గలాటా చిన్నది కాదండి ... దాని వెనక చాలా భాగోతం వుంది... అన్నట్లు హైదరాబాద్ నించి ధర్మయ్య గారొచ్చారు మీకు తెల్సా? వారు మీకు బాగా స్నేహితులు కదా! వారితో మాట్లాడండి... ఆ గొడవ విషయం మీకు చెప్పే విధంగా చెబ్తారు... నేనిప్పుడు వారి దగ్గర్నించే మాట్లాడుతున్నాను, ఓ రెండ్నిమిషాలు లైన్లో వుండండి."

మౌత్‌పీస్‌కు చెయ్యడ్డం పెట్టి, యస్సైకేసి తిరిగి "ధర్మయ్యగారొచ్చారా!? నాకు తెలియనే లేదే!" అన్నాను.

"ఔన్సార్! గంట క్రితమే వచ్చారు." అన్నాడు ఎస్సై.

ఇంతలో ధర్మయ్యగారి గొంతు వినిపించింది ఫోన్లో —

"హలో బాగున్నారా? ఏమిటి విశేషాలు?" అని కుశలం కనుక్కోసాగారాయన.

"ఆ బాగానే వున్నా సార్? ఏమిటి వచ్చే ముందు యింటిమేషన్లేదు, వచ్చింతర్వాతైనా కబురు చేయలేదు—" అని నిష్ఠూర మాడబోయాను.

"అర్జంటు పనగ్గిలి అనుకోకుండా వచ్చాను... చాలా సీరియస్ విషయం... సాయంత్రం నేనే మీ దగ్గరి కొద్దామను కొంటున్నాను, యీ పని పూర్తవగానే! అన్నట్టు— ఆ గూడెం గొడవలో మీ కేమిటి యింట్రస్టు?" అడిగారు ధర్మయ్యగారు.

"మా నౌకర్ని, ఆ గూడెం వాళ్లని మరి కొందర్ని తంతావని ఎవరో వచ్చార్ట! వాడి కూతురు యేడుస్తూ నా దగ్గరి కొచ్చింది... వెంటనే పోలీస్ రిపోర్టిచ్చాను. స్టేషన్లోంచి రాంగానే మీ విషయం తెల్సింది."

"అలాగా... మీక్కొన్ని విషయాలు చెప్పాలి— ఎస్సై ఆ సంగతి చూస్తాడ్లేగాని —మీరర్జంట్‌గా యిక్కడికి రండి" అని ఆహ్వానించారాయన.

"గెస్ట్‌హౌస్‌లోనే కదా బస?" అడిగాను.

"ఔను... చాలా అర్జంటు, వెంటనే రండి" అని ఫోను పెట్టేసారాయన.

నేనూ ఫోను పెట్టేసి, నా ముఖంలోకి ఏదో వెతుకుతున్నట్టు చూస్తున్న యస్సై దగ్గర శలవు తీసుకోని బైటకొచ్చాను.

నన్ను చూడంగానే కళ్ళు తుడుచుకొంటూ లేచి నించుంది రత్తి. నా మనసు చివుక్కుమంది.

"అసే! ఎస్సైబాబు వెళ్ళి ఆ తగూ సర్దేస్తాడ్లేగాని, నువ్వు మా యింటికెళ్ళు. గూడేనికి పోకప్పుడే!" అని మరో మాటకు తావివ్వకుండా చకచకా వెళ్ళి, కారెక్కి స్టార్టు చేసాను.

* * *

"ఏదో కథల్రాసుకోడం, వ్యాపారంలో డబ్బులు సంపాదించుకోడవేగాని మీకీ రాజకీయాలు తెలియవాయ్! మొత్తం ఆ గూడెంలో యేడుగురు రౌడీవెధవలు చేరి, రెండువేల వోట్లు గుప్పిట్లో పెట్టుకొన్నారు .. మనం ప్రజల ముఖాలు చూట్టం లేదనీ, వాళ్ళ కష్టాలు పట్టించుకోడం లేదనీ ప్రచారం చేస్తున్నారు. ఇప్పుడు ఆ గూడెం తగూ జోలికి మనం పోగూడదు... అర్థమైందా? మీ నౌకరు పేరేమిటన్నారు?" అడిగారు ధర్మయ్య గారు.

ఎయిర్‌కండిషన్ చేయబడ్డ ఆ గదిలో, మెత్తని సోఫాల్లో నేనూ, ధర్మయ్యగారు, ఇద్దరు ఉన్నతాధికారులు, మరో ముగ్గురు పెద్దమనుషులూ కూర్చోనున్నాం.

"మా నౌకరు పేరు రాములు... కొల్లు రామయ్య అనుకొంటా" అన్నాను.

"కొల్లు రామయ్య" అని రెండు మూడు సార్లనుకోని ధర్మయ్యగారు లాల్చీ జేబులోంచి ఓ కాయితం తీసి మడత విప్పి చూసి — "కొల్లు రామయ్య" అనే ఒక్క మాటనే ఓ నిమిషం రాగయుక్తంగా పాడుకోని, ఆపి, డియెస్పీకేసి అదో రకంగా చూసారు.

విషయంలో లొసుగెక్కడుందో నా కర్థమైంది. పదేళ్ళుగా నా దగ్గర పన్జేస్తున్న నా నౌకరు శక్తిని గుర్తించనందుకు నాకు విచారం కూడా వేసింది!

"వాళ్ళకి సౌకర్యాలు కల్పించి, వారి మన్నన పొంది, ఓట్లు సంపాదించాలేగాని... యీ విధంగా—" అని నసుగుతున్న నన్ను ధర్మయ్యగారు మధ్యలోనే ఆపేసారు.

"మా యిబ్బందులు మాకూ వుంటయ్. మేధావులైన మీలాటి మా సానుభూతిపరులే అర్థం చేసుకోకపోతే ఎట్లా? కాసేపా సంగతి మానేసి మిగతా విషయాలు మాట్లాడండి — అన్నట్లు — మీ రచనలకి ప్రభుత్వ ఎవార్డు కోసం యేవీ ప్రయత్నం చేయడం లేదా? అంత బాగా రాస్తారు కదా ... ఈ సారి నేనూ మీ విషయం కదిపి చూస్తాను" చిర్నవ్వుతో అన్నారు ధర్మయ్యగారు.

నా వళ్ళు పులకరించింది! నిజానికి అలాంటి ఎవార్డు నా కెప్పుడో రావల్సింది. ధర్మయ్యగారి వంటి స్నేహితులున్నా, నా శక్తిమీద నాకున్న నమ్మకం అంతదాకా అడ్డదార్లు తొక్కనీయలేదు నన్ను.

"అఁ! ఎవార్డుల్దేముందిలెండి! మీ వంటి వారి అభిమానం చాలదూ — " అని నాన్నాను.

"భలేవారే! అదేవన్నమాట? మనమేమైనా అక్రమంగా అడుగుతున్నామా ... మన వద్ద అర్హత వుంది ... అందుకని గుర్తింపుకోసం మనవంతు ప్రయత్నాలు మనం చేస్తాం. ఈసారి నేను మీ గురించి సజెస్ట్ చేస్తాను" అన్నారాయన.

నా మీదా నా రచనలమీదా ఆయనకున్న అభిమాన మలాటిది మరి!

తర్వాత ఓ అరగంట ఆయన ప్రస్తుతం నేను

చేస్తున్న రచనల గురించి, నేను ఆయన రాజకీయాలను గురించి అడుక్కొంటూ కాలక్షేపం చేసాం. ఇంతలో టెలిఫోన్ మోగింది.

డియెస్పీ రిసీవర్ తీసి, మాట్లాడసాగారు — "ఆఁ! ఎస్ ఎస్! ఉన్నారమ్మా! యిక్కడేవున్నారు! యిదిగో . . మాట్లాడతారు" అంటూ రిసీవర్ని నాకందిస్తూ — "మీ వైఫ్ ఫోన్ చేస్తున్నారు" అన్నారు.

నా కెందుకో కంగారు వేసింది — "హలో శాంతా! ఏవయింది? నేనిక్కడున్నానని నీకెలా తెల్సు?" అనడిగాను.

"పోలీస్టేషన్‌కి ఫోను చేస్తే, ఎస్సై మీరక్కడ వున్నారని చెప్పారు. ఏవండీ! మన రాములు కూతురొచ్చి, దాని తండ్రిని, వాడివైపువార్ని ఎవరో చంపడానికొచ్చారని చెప్పింది. ఇంతలో మన సురేషూ, వాడి ఫ్రెండు ఆనంద్ వచ్చి ఈ విషయం విని గూడేనికి వెళ్ళారు—నేనెంత చెప్పినా వినకుండా—నా కెందుకో భయంగావుంది... మీరూ ఆ గొడవ సంగతి రత్తిని తీసికెళ్ళి ఎస్సైతో చెప్పొర్దుగా! ఏవైంది?" అని అడగసాగింది శాంత.

నాకు చమటలు పోసాయి, ఒక్కసారిగా చేతులు వణకసాగాయి. అయినా సాధ్యమైనంత గంభీరంగా— "నువేం కంగారు పడకు! నేను తీసుకొస్తాలే సురేషునూ, వాడి స్నేహితుణ్ణీ ... యేం భయంలేదు" అని ఫోను పెట్టేశాను.

"డియెస్పీ సాబ్! నా నౌకరు కూతురు నా కొడుకునూ, వాడి ఫ్రెండ్‌నీ వెంట బెట్టుకోని గూడేనికి వెళ్ళిందట. వెంటనే పోదాం పదండి" అంటూ కంగారుగా లేచి నించున్నాను.

డీయెస్పీ ఆశ్చరంగా ధర్మయ్యగారి ముఖం వంక చూసాడు.

"ఏంటి సార్ ఆలోచన? పదండి! నా కొడుకసలే చాలా రేష్‌ఫెలో! వాడికి అన్యాయాన్నెక్కడ చూసిన వళ్ళు మండుతుంది... ఆ గొడవలో ఏమౌతాడో ఏంటో" అని తొందర పెట్టాను.

డీయెస్పీ యేంచేద్దామన్నట్టు ధర్మయ్యగారి కేసి చూసాడు. నేనూ ధర్మయ్యగారి కేసి తిరిగాను. ఆయన ముఖంలో ఆశ్చర్యం, అప్రసన్నతా కనిపించినై నాకు.

"ఈ కాలంలో పిల్లలంతా యింతేనండీ ... ప్రతీది వీళ్ళకే కావాలి! ఏ మాత్రం అనుభవం వుండదు... వీళ్ళకెందుకు చెప్పండి యీ గొడవలు? వాళ్ళ మానాన్న వాళ్ళు చదువులేవో చూసుకోక!"

మ లు పు

అని విసుగ్గా అన్నారాయన.

"ప్లీజ్ ధర్మయ్యగారూ! ఆ విషయాలన్నీ తర్వాత! ముందు వాడ్ని రక్షించాలి... లెటజ్ గెట్ గోయింగ్... క్విక్" అన్నాను.

టైము చూసుకొంటూ, ధర్మయ్యగారు యేమాత్రం కంగారు పడకుండా స్పష్టంగా, దృఢంగా చెప్పారు— "మనం మరో గంటదాకా ఆ ఛాయలక్కూడా వెళ్ళానికి వీల్లేదు, వెళ్ళడం లేదు" అని.

నా కప్పటి కర్థమైంది.

రాజకీయంలో నా కొడుక్కీ, నా నౌకరికీ ఒకటే విలువని — అది తన కడ్డొచ్చిన ప్రతీవారినీ నీ, నా భేదాలూ, ఎలాటి మినహాయింపులూ లేకుండా దహించేస్తుందనీ! నా మతి పోయింది!

ఒక్కసారిగా నాకు ఒళ్ళు తెలీని వుద్రేకం కలిగింది. రాతి బొమ్మల్లా, గుడిలోని విగ్రహాల్లా కూర్చొనున్న వారందర్నీ సంబోధించి పళ్ళు కొరుకుతూ చెప్పాను—"ప్రజాస్వామ్యపు ముసుగులోని యీ నాటకం ఎంతో కాలం సాగదు" అని!

ఆ క్రూర జంతువులున్న గుహలోంచి ఒక్క వుదుట్న బైటికొచ్చి, నా కార్లో కూర్చుని, స్టార్ట్ చేసి, పిచ్చి వేగంతో నడపసాగాను.

ఉన్మాద స్థితిలో గూడెంలోకి కారును తిప్పి, నిర్మానుష్యంగా వున్న ఆ ఎగుడు దిగుడు యిరుకు వీధుల్లో కారును వేగంగా పోనిస్తూ వెతుకుతున్నాను నా కొడుకు కోసం, దొమ్మీ జరుగుతున్న స్థలం కోసం.

ఆ మలుపు తిరగంగానే కారును షడన్ బ్రేక్‌తో ఆపాను.

అక్కడ కనిపించింది నాకు — ఓ పదిమంది గొడ్డళ్ళతో, కత్తులతో, కర్రలతో ఒకతన్ని పొర్లించి చావగొడుతుండటం. నా కారు శబ్దం విని వారా కార్యక్రమం ఆపి నావైపు తిరిగారు.

ఆ రక్తం మడుగులో వున్నది సురేషే!?

నా రక్తం పొంగింది, నా కండలు బిగుసుకొన్నై.

నా ఔదార్యం, నా బోధనలు నా కొడుకుని ఆ క్రూరుల బారినించి కాపాడలేవు!

"అరేయ్" అని దిక్కులు పగిలేలా అరుస్తూ, కారులోంచి యినపకడ్డీ తీసుకోని కిందకి వురికాను.

వాళ్ళు ఆశ్చర్యంగా నా వంక ఓ క్షణంసేపు చూసి, తెప్పరిల్లి అక్కడ్నించి ఒక్క పరుగుతీసి మాయమైనారు.

ఆరడుగుల దృఢమైన నా శరీరం చూసి వారు పారిపోలేదనీ, వారి పని పూర్తయినందునే నిష్క్రమించారనీ నాకు తెల్సు.

ఆత్రంగా పరుగు తీసాను, రక్తం మడుగులో కొట్టుకొంటున్న ఆకారం దగ్గరికి.

ఈ దురదృష్టవంతుడు యెవరో నాకు తెలీని వృద్ధుడు! నా సురేషు కాదు!! పట్టలేని సంతోషంతో వాడికోసం వెతకసాగాను

ఆ సంతోషం ఎంతోసేపు మిగలలేదు — నా అన్వేషణలో దొరికిన ఏడో శవం నా సురేషుది! ఎనిమిదోది వాడి స్నేహితుడిది!!

నన్ను ఎక్కడ్లేని నిర్లిప్తతా ఆవరించింది. నా మనసు మొద్దుబారింది.

దురదృష్టవశాత్తు ఆపాటి అదృష్టం కూడా నాకు మిగల్లేదు, మరో రెండు శవాలు చూసే నా హృదయం పగిలింది!

కాళ్ళూ, చేతులూ లేని రామయ్య మొండెం, ఆ మొండెం గుండెల మీద వళ్ళు తూట్లు తూట్లుగా పొడవబడ్డ రత్తి శవం!

పదేళ్ళ పసిపాప! రెండు గంటల క్రితం — నా గదిలో— తన తండ్రిని రక్షించమని వేడుకొన్న మాయలు తెలియని పిల్ల!

"నా తండ్రిని చంపేస్తారా?" అని దీనంగా అడిగిన ఆ పిల్ల, తన తండ్రి గుండెలపై కవచంలా అడ్డుపడి ప్రాణాలు విడిచిందా?

నా గుండె పగిలింది! నా కళ్ళనించి నీళ్ళు జల జలా రాలాయి.


ఏ రాజకీయం కోసం, ఏ న్యాయం కోసం, ఏ ధర్మ సంస్థాపనార్థమయ్యా పదేళ్ళ పసిపిల్ల ప్రాణం బలి పెట్టబడింది??


ఒక్క గుడిసె తలుపూ తెరుచు కోవడంలేదు, మరో మనిషి వీధిలోకి కాలు బెట్టడం లేదు.

ఇంతలో సైరను మోగించుకొంటూ పోలీస్ వాన్లు, తదితర వాహనాలు మహావేగంతో వచ్చి ఆగాయక్కడ.

పోలీసులు, వారి ఫొటో గ్రాఫర్లు బిల బిల మంటూ దిగి, శవాల్ని గాలించి ఫొటోలు తీసారు. పది నిముషాల్లో శవాల్ని ఎక్కించుకోని అంబులెన్సులు వెళ్ళిపోయాయి.

అప్పుడు తలుపులు తీసుకోని, జనం గొల్లున యేడుస్తూ వీధుల్లోకి వచ్చారు!









సంపూర్ణ పోషకాహారంలో వుండవలసినవన్నీ కలిసివున్న రుచికరమైన పదార్థం


సిరిలాక్®

ఇన్‌స్టెంట్ వీట్ మిల్క్ సీరియల్


దీనిని తయారు చేయడం చాలా సులభం.
—దీనితో ముందుగా మరగబెట్టిన
గోరువెచ్చని నీరు చేర్చండి.



ముందుగా మరగబెట్టిన నీటితో సెరిలాక్ చేర్చండి



బాగా కలపండి



వెంటనే యిచ్చేందుకు తయారు

ఇవ్వగలిగినంత కాలం మీ పాపకి చనుపాలు యివ్వండి—మీరు యివ్వగలిగిన మంచి ఆహారం అదే. 4 నెలల ప్రాయం వచ్చేసరికి పాపకి ఎక్కువగా పోషక పదార్థాలు కావాలి. ఘన పదార్థాలు తీసుకో డానికి పాప సిద్ధంగా వుంటుంది. సిరిలాక్ యివ్వడం వలన, పాలు యివ్వడం మానకుండా పాప ఆహారంలో ఘన పదార్థాలు ప్రవేశ పెట్టడం గురించి మీ డాక్టర్‌ని సంప్రదించండి.


మీ పాపకి సరిఅయిన పాళ్లలో పోషక పదార్థాలు అందించడానికి సిరిలాక్‌లో గోధుమ పిండి, పూర్తి మీగడ పాలు మరియు చక్కెర ఉన్నాయి. పిండి పదార్థాలు మరియు క్రొవ్వు పదార్థాలు శక్తి నివ్వడానికి, మాంసకృత్తులు పెరుగుదలకి, విటమిన్లు మరియు ఖనిజాల లోపాల నుండి రక్షణ కలిగించడానికి దీనిలో ఉన్నాయి. సిరిలాక్—మీ పాప బాగుగా, ఆరోగ్యంగా పెరగడానికి.

సిరిలాక్-పాలు వుండనే వున్నాయి

SAA/FSL/C/2258 TEL

NESTLÉ





మలుపు

అరగంటలో గూడెం జనంతో, ఊళ్లోని ప్రజలతో ఆ ప్రదేశం నిండిపోయింది. వారిలో నా స్నేహితులు, అనుచరులూ, నా కంపెనీల్లో పని చేస్తున్న ఉద్యోగస్తులు వున్నారు.

ఎవరెవరో నా చుట్టూచేరి ఏదో అడుగుతున్నారు, స్వాంతన వచనాలు పలుకుతున్నారు.

అప్పుడు నా సెక్రటరీ, శాంతని వెంటబెట్టుకొని అక్కడి కొచ్చాడు.

నిస్తేజంగా నిలబడి వున్న నా దగ్గరకొచ్చి — "ఏమైందండీ మన సురేషుకు ?" అనడిగింది శాంత.

ఏం చెప్పాలో నాకు తోచలేదు. గొల్లున యేడవసాగింది శాంత !

ఇంతలో ధర్మయ్యగారు మా దగ్గరికి గబ గబా వచ్చారు. నా భుజం చుట్టూ చేయివేసి, నన్ను దారుస్తున్నట్లు నించున్నారు.

విలేఖర్లు ఫొటోలు తీసుకొన్నారు ! బహుశా రేపటి పేపర్లలో పడొచ్చు — ధర్మయ్యగారు వెంటనే వచ్చి సానుభూతి తెలిపారు అనే వ్యాఖ్యానంతో !!

అంతేగాదు — ధర్మయ్యగారు స్టేట్‌మెంట్ కూడా యివ్వొచ్చు — తన వర్గంలోని నా నౌకర్ని, నా కొడుకును, వాడి స్నేహితుడ్ని ముగ్గుర్నీ — కేవలం ముగ్గుర్నే — చంపేసారని, యిది అప్రజాస్వామికమైన ప్రత్యర్థుల పిరికి చర్యనీ, దోషుల్ని వెంటనే పట్టుకొని శిక్షిస్తామని.

ధర్మయ్యగారి చేతుల్లోంచి తప్పుకొని, నా సెక్రటరీని పక్కకు పిల్చి చెప్పాను — "శాంతని తీసుకొని హాస్పిటల్‌కి వెళ్లు. వాళ్లు సురేష్ బాడీని యివ్వగానే యింటికి రండి" అని.

"మరి మీరూ ?" అడిగాడు నా సెక్రటరీ ఆశ్చర్యంగా.

"ఇంట్లో వుంటాను" నేను నటిస్తున్న నిబ్బరానికి ఆశ్చర్యపోతున్న నా సెక్రటరీకి ఆ మాటలు చెప్పి, నా కారు దగ్గరకొచ్చాను.

* * *

నా గదిలోకి అడుగుపెట్టగానే — నేనంతకు ముందు సగంలో వదిలేసిన నా రచన తాలూకు కాగితాలు రెపరెపలాడుతూ కనిపించాయి.

"రావయ్యా రా ! యిప్పుడర్థమైందా నా కడుపుమంట ? రా ! మన సమస్యలకు సరైన పరిష్కారముంది, ఖచ్చితమైన లక్ష్యముంది, శాస్త్రీయమైన మార్గముంది ! వచ్చి నాతో కలువ్!" అంటూ ఆహ్వానించింది నా నాయక పాత్ర.

ఆప్యాయంగా ఆ కాయితాలు, కలం చేతిలోకి తీసుకొన్నాను, బల్లముందు కూర్చుంటూ. ఆ పాత్ర కిప్పుడు మనస్ఫూర్తిగా సహాయ పడుతున్నాను. బాహ్యలోకం మర్చిపోయాను. నా రచన చకచకా సాగుతోంది.

కానీ నాకు తెల్సు — ఈ రచనకు ప్రభుత్వ బహుమానం లభించదనీ, బహుశా నిషేధింప బడవచ్చు కూడా ననీ !! అయినా నా రచన అగదు— ముంచుకొస్తున్న భవిష్యత్తు వలెనే !! ●


NEW
SOLDIER
Washable Oil Bound Distemper
NEROLAC
ACRYLIC EMULSION
WITH SILICONE
GOODLASS NEROLAC PAINTS LTD
NEROLAC

ప్రశ్నావళి

కె. రామలక్ష్మి

ఎస్. ఎమ్. – నాయుడుపేట

నేను ఒక అమ్మాయిని ప్రేమించాను. నాకు లెటర్సు కూడా రాసింది. ఇటీవల యీ విషయం వాళ్ల పెద్దలకి తెలిసింది. అప్పటినుంచి ఆ అమ్మాయి లెటర్సు రాయిడంలేదు. నాతో మాట్లాడ్డంలేదు. కాని నేనా అమ్మాయిని మరిచిపోలేకుండావున్నాను...

★ ప్రేమించడమంటే— పెద్దలకు తెలియకుండానే ప్రేమించాలని లేదు తమ్ముడూ. భార్యను పోషించ కల్గిన స్తోమతుండి గుండెలో దమ్ము వుంటే – వారి పెద్దలనడిగి – పెళ్లి చేసుకొనే ప్రయత్నం చేయవచ్చునే!

ఎం. ఎస్. హెచ్. ఎస్. – నర్సారావుపేట

ప్రేమ ఫలిస్తే పెళ్లి అంటారు. మరి ఫలించకపోతే ?

★ త్యాగం !!

ఎస్. జె. ఎన్. సిద్ధవటం

నేరస్తులని సంస్కరించడంపోయి ఆ నేరం తనూ చేస్తూ ఇతరులకు గుణపాఠంగా తయారు చేస్తూ ఇదే న్యాయం అంటోంది. ఇదే చట్టం అంటోంది. ఇదేం ప్రభుత్వ వైఖరి ?

★ ప్రభుత్వ వైఖరికేంగాని – నేరస్తులని సంస్కరించడం ఎంత అవసరమో – శిక్షించడం కూడా అంతే అవుసరం. నేరం సుఖ జీవనానికి దారి కాకూడదు. అప్పుడు "హాయిగా ఏ నేరమో చేసి – జైల్లో కూర్చోడం మెరుగు, యివతల వుండి – రెండు పూట్ల భోజనానికి డింకీకొట్టే కంటె" అన్న అభిప్రాయం బలపడవచ్చు !

వి. ఎస్. సి. – వెంకటాచలం

లోకంలో ప్రేమించి మోసం చేసే ఆడవారిని ఏమి చేయాలి ?

★ మరిచిపోవాలి – మీకేం ప్రమాదం రాదు కనుక !!

కె. వి. ఆర్. – భట్టిప్రోలు

నేను ప్రేమిస్తున్న ప్రేయసి నన్ను ప్రేమిస్తోందో లేదో తెలుసుకోడానికి చిట్కా సెలవివ్వండి ?

★ ఏముందీ ప్రేమించనట్టు నటించడమే. అయినా – ప్రేమిస్తోందో లేదో తెలియకుండానే ప్రేయసి ఎలాగయిందయ్యా వెంకటరమణా !

వై. ఎస్. ఆర్. – గుంటూరు

సెన్సారింగుపై మాకున్న అభ్యంతరాలు సెన్సారాఫీసరుగారికి తెలియ చేయమన్నారు. అలాగే ఎడ్రసు కూడా తెలుపకలరు. వారికి తెలుగు తెలుసా అని అనుమానం ?

★ ఏం ఫరవాలేదు. తెలుగు తెలిసినవారిని అడుగుతారులెండి. రీజినల్ సెన్సార్ ఆఫీసర్, శాస్త్రి భవన్, మద్రాసు 35. వారి చిరునామా.

టి. వై. ఆర్. – కోవెలకుంట్ల

పెళ్లి చేసుకోడం అంటే బురద గుంటలో పడిపోవడమేనని – నా వుద్దేశ్యం. ఇందుకు మీ సలహా ?

★ ఒకొక్కప్పుడు ఒంటరితనం కంటే బురద గుంటలో హాయి వుంటుంది – పెళ్లి చేసుకోకపోతే ఫరవాలేదు. పెళ్లి బురదలో పడడం అనుకోవడమే– పొరపాటు.

వి. వి. ఆర్. – అనకాపల్లి

జీవితంలో ఎవరిని నమ్మాలి ?

★ మనస్సాక్షిని.

ఎమ్. డి. సి. వి – మంచిర్యాల

మీరు రాసిన మొదటి నవల ఏది ?

★ అవతలిగట్టు. 1956.

జె. ఎస్. ఎస్. – తక్కెళ్లపాడు

ఆడవారి మాటలకు అర్థాలు వేరులే అన్నారు. మీ విషయంలో కూడా అట్లాగే నమ్మమంటారా ?

★ అది 'ఆడంగివారి మాటలకి' అని వుండాలి. నేను ఆడదాన్నే కాని ఆడంగిని కాను.

కె. వి. – అనంతపురం

ఈ దౌర్భాగ్య దేశం ఎన్ని సంవత్సరాలకు బాగుపడుతుందంటారు ?

★ ప్రస్తుత పరిస్థితులను పట్టి చూస్తే – మనం కాదుకదా – మన మనవల తరం కూడా చూడదు – ఈ దేశం బాగు.

వి. ఎమ్. ఆర్. – జగదేవ్‌పూరు

మీ ఆడజాతికి యిదేం పోయేకాలమండీ ! తనకు యిష్టమైన మగవాడు ప్రేమించకపోతే నడిరోడ్డున పట్టుకుని అల్లరి చేస్తుంది ?

★ మీరు చాలా పొరబడుతున్నారు. ప్రేమించని మగవాడిని ద్వేషిస్తుందేమోగాని – నడిరోడ్డున పడి తన పరువూ తీసుకోదు – ఏ ఆడదీ.


మధు – మానేపల్లి


నిన్న కన్యాశుల్కం నేడు వరకట్నం ? రేపు ?


★ మళ్లీ కన్యాశుల్కమో ? కాంట్రాక్టో ! చెప్పలేం.

కలవారికి లేనివారికి భేదం రష్యాలో కూడా వర్తిస్తుందా ?

★ మహారాజులాగ !






మాదాల రంగారావు సారధ్యంతో
శ్రీశ్రీ సమర్పించు
నవీన్ ఆర్ట్ పిక్చర్స్
మహాప్రస్థానం

సినిమా



"వయ్యారి భామలు-వగలమారి భర్తలు"లో ఎన్.టి. రామారావు, శ్రీదేవి

పూలపల్లకీలో పేకాట బాకీ

గోపాల్ (నూతన్‌ప్రసాద్) గాభరాగా ఇంట్లోకి పరుగున వచ్చి, దభాలున తలుపు మూసేశాడు. కంగారుగా చూసిన భార్య పావని (లక్ష్మీచిత్ర)తో "ఎవరైనా అడిగితే నేను లేనని చెప్పు. పొరబాటున తలుపు తీసేవు ?" అని హెచ్చరిక చేశాడు.

ఇంతలో కొందరు వచ్చి, బయట తలుపు బాదసాగారు : "రేయ్ ! ఒక్కసారి బయటకు రారా ! రేయ్, గోపీగా ! నీ అంతు తేలుస్తాం... నీ పేకాట బాకీ మీ అబ్బ తీరుస్తాడ్రా ? ఒరేయ్ ! మగతన ముంటే బయటకు రారా ! ఆడదాని నీడలో బతికే నువ్వొ ఒక మనిషివేన్రా ? బయటకు రాకపోయావో చూస్తాం !" ఎంత ఎలుగెత్తి అరిచినా ప్రయోజనం లేకపోయేసరికి వాళ్ళందరికీ విసుగెత్తి వెళ్లిపోయారు.

పావని దిగాలుగా చూస్తూ, "వాళ్ళనే మాటలు వినలేకపోతున్నానండీ," అంది.

"వినమని నీతో ఎవరన్నారు ? ఆఁ... సరే.. నువ్వు వెంటనే వెళ్లి, పెళ్ళిలో మీ నాన్న ఇస్తానన్న అయిదు వేలూ పట్టుకురా !" అన్నాడు గోపాల్.

"అర్థాంతరంగా అయిదు వేలు కావాలంటే ఎలాగండీ ? ఇల్లు కూడా తాకట్టులో ఉంది !"

"మీ నాన్న ఇల్లు తాకట్లో పెట్టుకుంటాడో, రోట్లో తల పెట్టుకుంటాడో నా కనవసరం. నువ్వెళ్లి తీసుకురాకపోతే – నేనే వెళ్లి తాడోపేడో తేల్చేస్తాను."

"ఆఁ ఆఁ... వద్దులెండి. నేనే వెళ్తాను."

"ఆఁ... అదీ – పతి భక్తంటే అలాగుండాలి. చేతికి అయిదు వేలూ రానీ... చక్రం మరోసారి తిప్పుతా !"


పావని నిట్టూర్పుస్తూ వంట గదికేసి వెళ్లి పోయింది.

సి. ఉమామహేశ్వరరావు స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కోనేరు అమ్మాజీ నిర్మించే శ్రీ దుర్గా మూవీ ఎంటర్‌ప్రైసెస్ "పూలపల్లకీ" చిత్రంలో ముచ్చెర్ల అరుణ, దేవికారాణి, ప్రతాప్ పోతన్, శ్రీధర్, పి. ఎల్. నారాయణ, భానుచందర్ నళినీకాంత్ ఇతర పాత్రధారులు.

("పతిజ్ఞ"
మోహన్‌
క వి



"రాముడు కాదు కృష్ణుడు"లో
అక్కినేని నాగేశ్వరరావు



విశేషాలు

-జి. వి. జి.

"చలాకీ చెల్లెమ్మ"లో ఇంట్లోనే చందాలు

నాగేంద్ర (మోహన్)కు ఇంట్లోనే పరోపకారిలా నటిస్తూండడం మామూలు. ఆ రోజు పూజ గదిలో హారతి వెలిగించి అలాగే ఉండిపోయాడు. తల్లి (పుష్పలత) "ఏమిటి నాయనా?" అని పలకరించేసరికి, తేరుకున్నట్లు నటిస్తూ, "అమ్మా, భగవంతుడు ఇన్ని తేడాలెందుకు పెట్టాడా అని?... అదేనమ్మా. నిన్న చూశానని చెప్పలా – అనాథ పిల్ల? మనకేమో అష్టయిశ్వర్యాలూ ఇచ్చాడు... మరి వాళ్ళకి? ప్చ్! ఆ అమ్మాయిని తలచుకుంటే నా మనసేదోలా అయిపోతుందమ్మా. ఆ అమ్మాయికి అన్నివిధాలా సాయపడ్తానని మాటిచ్చాను. నీ మనసుకి ఎంత తోస్తే అంత ధర్మం చెయ్యమ్మా."



"తయ్యాల అమ్మాయి-కలవారి అబ్బాయి"లో రాధిక, చంద్రమోహన్



అన్నాడు. పళ్ళెంలో తల్లి డబ్బులు వేసేసరికి "మా అమ్మ ఎంతో మంచిది. నాన్నగారికి కూడా హారతి ఇచ్చొస్తాను," అంటూ తండ్రి దగ్గరికి వెళ్ళి పళ్ళెం చాపాడు. "నాన్నా, హారతి తీసుకోండి. ఫలమో – పుష్పమో అన్నారు. ఉత్త హారతి తీసుకుంటే ఏం లాభం?" అన్నాడు. తండ్రి పది పైసలు వేయగా నిట్టూరుస్తూ అన్న సురేంద్ర (మురళీమోహన్) దగ్గరికి వెళ్ళి, "అన్నయ్యా! నువ్వెళ్లే వ్యాపార వ్యవహారాలన్నీ సవ్యంగా జరగాలని మొక్కుకున్నాను. నీ పేర అన్నదానం కూడా చేయించబోతున్నాను," అన్నాడు. సురేంద్ర హారతి అద్దుకొని, పళ్ళెంలో వంద రూపాయల నోటు వేశాడు. పరమానందభరితుడైన నాగేంద్ర "థాంక్స్, అన్నయ్యా!" అంటూ తల్లి వంక తిరిగి, "అమ్మా! త్వరలో నాన్నగారి పేరున ఓ గుడి కట్టించాలని ఉంది," అన్నాడు.

నాగేంద్ర నక్క వినయాలు తండ్రికి తెలియనివికావు. అందుకే ఆయనకు చిర్రెత్తుకొచ్చింది. "ఒరేయ్! నీ వేషాలన్నీ మీ అమ్మ దగ్గర పెట్టుకో. నాదాకా రాకు. నువ్వు నాకు గుడి కట్టించక్కర్లేదు; గోపురం కట్టించక్కర్లేదు. నేను పోయాక, ఒక సమాధి కట్టిస్తే చాలు," అన్నాడు.

"అయ్యో! శుభమాని అబ్బాయి విదేశాలకు వెళ్తూంటే, ఏం మాటలండీ?" అంటూ తల్లి నొచ్చుకుంది.

"సరే ... ఏర్‌పోర్ట్‌కి టైమైంది. నువ్వు పద, సురేంద్రా!" అంటూ తండ్రి, సురేంద్రతో బయలుదేరేసరికి నాగేంద్ర పట్టరాని సంతోషంతో పళ్ళెన్ని ఎగరేశాడు.

దర్శక నిర్మాత, ఛాయాగ్రాహకుడు జానకిరాం రూపొందించిన శ్రీరాం ఫిలిమ్స్ "చలాకీ చెల్లెమ్మ" చిత్రానికి మాటలు, పాటలు గోపి రాశారు.



'ఏకలవ్య'లో కృష్ణ, జయప్రద

సినిమా

జగ్గులో మల్లి

చంద్రి (ఝాన్సీ) నెత్తిమీది పుల్లల మోపును కిందపడేసి, చీరకొంగుతో ముఖం తుడుచుకుంది. ఇంతలో చెట్టు చాటునుంచి హరి (గిరిబాబు) వచ్చాడు. ఇటు అటు దొంగలా చూసి, చివాలున వెళ్లి, చంద్రి చెయ్యి పట్టుకున్నాడు. "వదలండి, బాబూ! నన్నొదలండి. నేనలాంటి దానముకాను, బాబూ!" అంటూ చంద్రి పెనుగులాడసాగింది.

"రూపాయి డబ్బుల కోసం ఇలా కష్టపడే బదులు సుఖపడి వంద సంపాదించవచ్చు కదే! ఇదే నేను లండన్‌లో అయితే యాభై ఇచ్చేవాడ్ని," అంటున్న హరి వీపుమీద చురుక్కుమంది. అదిరిపడి వెనుతిరిగేసరికి — ఎప్పుడొచ్చిందోగాని చేతిలో కర్రతో మల్లి (జయసుధ) ఒయ్యారంగా నిలుచొని ఉంది. "యేటి, అరిబాబూ! వొంటరిగా ఆడపిల్ల కనిపించేసరికి ఒల్లు మరిచిపోయావా?" అంది మల్లి.

"మల్లీ! నీకెందుకే మా గొడవ? ఈజిప్ట్‌లో ఎవరి గొడవ వాళ్ళే చూసుకుంటారు తెల్సా?" అన్నాడు హరి.

"ఊజిప్టు మాట అట్టావుంచు. యిట్టా ఆడపిల్లల్ని అన్నాయం సేశావంటే యెవ్వడో ఊపు సొప్పెపోగల్డు."

"ఏయ్! నాకు కోపం తెప్పించకు. కైరోలో ఒకడు నాకు కోపం తెప్పిస్తే, వాడి కాళ్ళు విరిచేశాను జాగ్రత్త!"

"యేటి బెదిరిత్తున్నావ్? సేసే పాడు పనికి అడ్డుసెప్పే మనిసి యెవరూ లేరనేగా నువ్విలా చెలరేగి పోతున్నావ్?"

"ఏమిటే, పెద్ద కథానాయకురాలిలా నోటికి వచ్చినట్లు కూస్తున్నావ్? నీలాంటి వాళ్ళని న్యూయార్క్‌లో అయితే ఏం చేస్తారో తెలుసా?"


ఆ సమయానికి అటే వస్తున్న హరి తండ్రి కైలాసం (అల్లురామలింగయ్య) "వోరు ముయ్యరా! న్యూయార్క్, డెన్మార్క్ అంటూ ఇక్కడ ఆ వెధవ్వేషాలు వేస్తే ఊరుకోరని వందసార్లు చెప్పాను. ఆఫీసులో కూర్చుని పని చూడరా — అంటే, చెట్లకి గట్లకి అడ్డుపడి వేషాలేస్తావా? ఫో — ముందిక్కడ్నుంచి!" అంటూ హరి చెయ్యి పట్టుకొని లాక్కెళ్ళిపోయాడు.

"కొడుకు చేసే పాడుపనులని సర్దేయటం ఈ ముసలాయనకు అలవాటైపోయింది," అంటూ మల్లి చురచుర చూస్తూండిపోయింది.

కృష్ణంరాజు హీరోగా పి. చంద్రశేఖరరెడ్డి స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో కె. సి. శేఖర్‌బాబు నిర్మించే దేవీ కమల్ మూవీస్ "జగ్గు" చిత్రంలో సత్యనారాయణ, రాజ్‌బాబు, గీత, రోహిణి, సారథి, కాంతారావు, మిక్కిలినేని, వల్లం, శ్రీలక్ష్మి, రాధాకుమారి, పండరీబాయి తక్కిన నటవర్గం. సత్యానంద్, చక్రవర్తి, వేటూరి, ఎస్. గోపాల్‌రెడ్డి, నాయని మహేశ్వరరావు ప్రభృత సాంకేతికవర్గం.


'ప్రేమ జ్వాల'లో విజేత




మీ స్నానమునందు ఒక క్రొత్తదనము నిచ్చు
సబ్బు- ప్రేమ్
క్రొత్త
సుకుమారమైన మీ చర్మ సౌందర్యమునకు ప్రేమ్.
దీని పరిమళము స్వచ్ఛమైన నురగ మీ శరీరమును
అహ్లాదింపజేయును
మీ శరీరమునకు మృదుత్వమునిచ్చు సబ్బు-ప్రేమ్.
Imageads-M-1564
NEW
Prem
REFRESHING SOAP
PREM
జయలక్ష్మి
గుంటూరు వారి తయారీ
ప్రేమ్ - తాజాతనము నందించు సబ్బు.



"ప్రేమ విజయం"లో దేవిశ్రీ ┘ ┌ "ప్రేమ సంకెళ్లు"లో నరేష్‌కుమార్





"ఈ సెన్సారువాళ్లతో ఎవరు బాధ పడతారయ్యా! సెన్సార్ బోర్డు మెంబర్ని దగ్గర పెట్టుకుని మనం సినిమా తీస్తే పోలా.?"

సినిమా

"పెదబాబు"

"వర్ణాంతర ప్రణయానికి సంబంధించిన ఇతివృత్తం. జూలైలో విడుదల చేయాలనుకుంటున్నాం," అన్నారు కథకుడు, దర్శక నిర్మాత బి. కె. మోహన్. కామాక్షితాయ్ పిక్చర్స్ పతాకంలో గణపం రాజారాంరెడ్డి సమర్పించే పై చిత్రంలో కృష్ణమోహన్, లక్ష్మీకళ, జగ్గయ్య, ప్రసాద్‌బాబు, గరగ, డాక్టర్ శివప్రసాద్, సారథి, కె. కె. శర్మ, శ్రీలక్ష్మి, శ్రీలేఖ, సుమంగళి, గిరిజారాణి, జానకి, ఒక విశిష్టమైన పాత్రలో నరసింహరాజు నటి-స్తారు. సి. నారాయణరెడ్డి గీతాలు, సత్యం సంగీతం, విజయ్ ఛాయ, రంగారావు, శిల్పం, లక్ష్మిరెడ్డి నిర్వహణ, ఎ. హెచ్. వెంకటేశ్వరరావు కూర్పుతో నిలేశం ఎంకురెడ్డి సహనిర్మాత.

తమిళ హిందీ భాషల్లో

తెలుగు చిత్రాలు

లక్ష్మీ ప్రొడక్షన్స్ అట్లూరి పూర్ణచంద్రరావు "మరోమలుపు" చిత్రాన్ని తమిళ, హిందీ భాషల్లో నిర్మిస్తారు.

"నాలుగుస్తంభాలాట" చిత్రాన్ని జగపతి వి. బి. రాజేంద్రప్రసాద్ తమిళంలో డబ్ చేస్తూ, హిందీలో స్వీయదర్శకత్వంలో నిర్మించబోతున్నారు.

నమోదు చేయబడిన చిత్రాల పేర్లు

సత్యదేవి కంబైన్స్ "పిసింద్రీ", జి. ఎస్. డి. మూవీస్ "తులసికోట", దేవీకమల్ మూవీస్ "సర్దార్", శ్రీ జగన్నాథ్ ఫిలిమ్స్ "ప్రేమకు పెళ్ళంట", జి. వి. కె. కంబైన్స్ "అగ్నిజ్వాల", "రౌడీమామూలు", మహేశ్వరీ మూవీస్ "పసిడి రాములు", ప్రీతమ్ ఆర్ట్స్ "ఆనందరాగం", శ్రీ కృష్ణామూవీస్ "వీరార్జున", శ్రీ సరస్వతీ ఆర్ట్స్ "బాలరామాయణం", గోపీకృష్ణా మూవీస్ 'ధైర్య సాహసే లక్ష్మి", "విశాల నేత్రాలు", విజయ ఆదిత్య క్రియేషన్స్ "దేవీ మూగాంబికా", చైతన్య ఆర్ట్స్ పిక్చర్స్ "నవోదయం", యువ చిత్ర "త్రిశూలం", కేతినేని పిక్చర్స్ "రాజధాని రౌడీలు", వాహినీ ఆర్ట్స్ క్రియేషన్స్ "నర్తకి."


జంధ్యాల రచన, దర్శకత్వంలో చిత్రాలు

జయకృష్ణ సారథ్యంలో ప్రముఖ పంపిణీ దారుడు కె. కేశవరావు నిర్మించే చిత్రం నెల రోజులలో ఒకే షెడ్యూల్లో పూర్తవుతుంది.

జగ్గయ్యపేట సమీపాన ముక్త్యాల గ్రామ పరిసరాలలో జూన్ 23 నుంచి జూలై చివరి వరకు ఒకే షెడ్యూల్లో ముగిసే మురళీకృష్ణ ఆర్ట్స్ క్రియేషన్స్ "నెలవంక" చిత్రంలో జె. వి. సోమయాజులు, గుమ్మడి, రాజ్యలక్ష్మి, తులసి, వీరభద్రరావు, వేలు, కథానాయకుడుగా ఓ నూతన నటుడు పాల్గొంటారు. రమేష్‌నాయుడు సంగీత దర్శకుడు. గోపాల్‌రెడ్డి ఛాయాగ్రాహకుడు.

"శుభోదయం" నిర్మాత నరసింహారావు చిత్రం అక్టోబర్‌లో మొదలవుతుంది.

నూతన వత్సరారంభంలో ఆదుర్తి ప్రసాద్ నిర్మించే రవికళామందిర్ చిత్రంలో చిరంజీవి హీరో.





"ఇల్లంతా సందడి'లో ప్రభ 'కీర్తి కాంత కనకం'లో లలిత



'అనంత రాగాలు'లో రాజ్యలక్ష్మి



సినిమా

"ఈ చరిత్ర ఏ సిరాతో ?" లో ఏది ధర్మం? ఏది న్యాయం ?

గిరిజన హాస్టల్ పెట్టిన పదార్థాలలో బొద్దింక ఉందని చెప్పిన బోసుతో పడితే ఏమైందని నిర్లక్ష్యంగా మాట్లాడాడు వార్డెన్. దాంతో రెచ్చిపోయిన బోసు వార్డెన్ మీద చెయ్యి చేసుకున్నాడు. ప్రిన్సిపాల్‌కు ఫిర్యాదు అంది, బోసును తన రూమ్‌కు పిలిపించాడు. "నీ పేరేమిటి ?"

"సుభాష్ చంద్రబోస్."

"సిగ్గు లేదూ ? అంత మహానాయకుని పేరు పెట్టుకుని, దౌర్జన్యం చేస్తావా ?"

"ఇందులో నేను సిగ్గు పడాల్సిందేముంది ? ఆయన తెల్ల దొరతనాన్ని తరిమేశాడు. నేను నల్ల దొరతనాన్ని విరిచేశాను."

"అంటే — ఇతన్ని కొట్టావని అంగీకరిస్తున్నావు."

"అంగీకరించడమేమిటి — షేపులు మారిపోయి మనిషి కనిపించడం లేదూ ?"

"తప్పు జరిగితే పెద్దవాడిగా నాకు రిపోర్టు చెయ్యాలి. అంతేగాని, చట్టాన్ని నీ చేతులలోకి తీసుకుంటావా ?"

"పెద్దలకు విన్నపాలు పంపించి — పంపించి, విసిగి వేసారి పోయిన పేదల దేశంలో పుట్టినవాడ్ని, సార్ ! మీకు రిపోర్టిస్తే ఏం జరుగుతుందో నాకు తెలుసు."

"అందుకని చెయ్యి చేసుకుంటావా ? మొదటి సారి కాబట్టి వదిలేస్తున్నా, మర్యాదగా ఆయనకు క్షమాపణ చెప్పు... తీర్పు చెప్పవలసిన వాడివికాదు."

"శిక్ష విధించవలసిన వాళ్ళు మీరూ కాదు."

"అలాగా ? అయితే నిన్ను హాస్టల్ నుంచి డిస్మిస్ చేస్తున్నాను."

"మంచిది. ఇన్నాళ్ళూ ధర్మం ఒంటి కాలు మీద బ్రతుకుతోందని జాలిపడ్డాను. ఇప్పుడు మీరు దాన్ని కూడా విరగ్గొట్టారు కదా ? ఇక సంతోషిస్తాను... వస్తాను."

బోసుగా శివకృష్ణ, ప్రిన్సిపాల్‌గా రాళ్ళబండి కామేశ్వరరావు పాల్గొన్న సాయిలక్ష్మి పిక్చర్స్ "ఈ చరిత్ర ఏ సిరాతో ?" చిత్రానికి వేజెళ్ళ సత్యనారాయణ దర్శకుడు. గుమ్మడి, సాయిచంద్, నూతన్‌ప్రసాద్, రంగనాథ్, డాక్టర్ శివప్రసాద్, పి. ఎల్. నారాయణ, గోకిన రామారావు, రాజేంద్ర ప్రసాద్, వల్లం నరసింహారావు, టెక్కం సూర్యనారాయణ, కర్నాటి లక్ష్మీనర్సయ్య, జ్యోతి, అనుపమ, తాతినేని రాజేశ్వరి, జానకి బిందుమాధవి, శ్రీమతి బాలకోటేశ్వరి, కొత్త నటులు కిరణ్ బాబు, రాజ్ వర్మ, శేషుబాబు, పాల్గొన్నారు. హైదరాబాద్‌లో మే 1 నుండి 27 వరకు ఏకబిగిన ఒకే షెడ్యూల్లో చిత్రీకరణ ముగిసిన ఈ చిత్రానికి పరుచూరి గోపాలకృష్ణ కథ, మాటలు రాశారు.. శివాజీరాజా సంగీతం, ఆర్. కె. రాజు ఛాయ, కొండపనేని రామలింగేశ్వరరావు శిల్పంతో గోగినేని ప్రసాద్. యు. రాజేంద్రప్రసాద్ నిర్మాతలు. సమర్పణ : అట్లూరి రామమోహన్‌గాంధి.




'చలాకీ చెల్లమ్మ' లో మోహన్, హలం

వేజెళ్ళ దర్శకత్వంలో కొత్తచిత్రం

"ఆగస్టు 15న 'ఈ చరిత్ర ఏ సిరాతో' చిత్రం విడుదలవుతుంది. అదే రోజు యురేకా సినీ ఎంటర్‌ప్రైజెస్ వారి చిత్రం మొదలవుతుంది," అన్నారు 'మరోమలుపు' ఫేమ్ వేజెళ్ళసత్యనారాయణ. పరుచూరి గోపాలకృష్ణ సంభాషణలు, శివాజీరావు సంగీతం, ఆర్. కె. రాజు ఛాయ గల ఈ చిత్రంలో సత్యనారాయణ, నూతన్‌ప్రసాద్, సాయిచంద్, రాజేంద్రప్రసాద్ ఆదిగాగల వారుంటారు..

ఆంధ్రప్రదేశ్ డ్రగ్ కంట్రోల్ ఎడ్మినిస్ట్రేషన్‌కి డయిరెక్టరు శ్రీ చివుకుల గోపాలకృష్ణమూర్తి కుమారుడు చి. మురళీకృష్ణకుమార్‌కి, శ్రీ కె.పి. శాస్త్రి కుమార్తె చి. సౌ. సూర్యమణిని యిచ్చి హైదరాబాదులో ఇటీవలే వైభవంగా వివాహం జరిపారు. వధూవరులకి శ్రీ సత్యసాయిబాబా ప్రత్యేకంగా తమ ఆశీర్వాదాలని పంపారు.





'ప్రతీకారం'లో విజయలలిత, జయమాల, అను


"పిడుగులాంటి మనిషి"

"సింగపూర్, హాంకాంగ్, జపాన్, మలేషియా దేశాల్లోని ఔట్‌డోర్ సీన్స్ మా చిత్రంలో విశేషాకర్షణ," అని తెలియజేశారు చామర్తి శకుంతల. గతంలో ఈమె "కంచి కామాక్షి, శ్రీలక్ష్మీనారాయణ వైభవం, శివకుమార సంభవం" చిత్రాలను నిర్మించారు. ఇప్పుడు జననీ ఇంటర్నేషనల్ పతాకంలో నిర్మించే "పిడుగులాంటి మనిషి" చిత్రంలో శివాజీగణేశన్, కె. ఆర్. విజయ, గీత, పుష్పలత ముఖ్య పాత్రధారులు. లోగడ "పాట్టాలు పున్నమ్మ", హిందీలో మరికొన్ని హిట్ చిత్రాలను డైరెక్ట్ చేసిన స్వర్గీయ దేవర్ సోదరుడు ఎం. ఎ. తిరుముగం ఈ చిత్రానికి దర్శకుడు. మాటలను శ్రీచందర్, గీతాలను ఆరుద్ర రాశారు. కె. మహదేవన్, శంకర్ సంగీత దర్శకులు. పి. విశ్వనాథ్‌రాయ్ ఛాయ, కె. బి. కృష్ణ కూర్పు నిర్వహించారు.

"కీర్తి కాంతా కనకం"

"వచ్చే నెలలో రిలీజ్. తమిళ కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో కూడా తీయడానికి ఏర్పాట్లు చేస్తున్నాను," అన్నారు 'విశ్వశాంతి' యు. విశ్వేశ్వరరావు. ఈయన కథ, స్క్రీన్‌ప్లే, దర్శకత్వంలో యు. డి. మురళీకృష్ణ నిర్మించిన పై చిత్రంలో నాగేంద్ర, మంగళగౌరి, లలిత, ఏలేశ్వరం రంగా, ఇర్ఫాన్ ప్రభృతి అయిదుగురు నూతన నటీనటులతో పాటు పాత తారలూ నటించారు. కొండవీటి వెంకటకవి సంభాషణలకర్త. టి. చలపతిరావు స్వరకల్పనలో యు. విశ్వేశ్వరరావు తెలుగులో, పద్మినీ రాజన్ ఆంగ్లంలో గీతాలు రాశారు. మోహన్‌కృష్ణ ఛాయ, ఆర్. హనుమంతరావు కూర్పు, కె. రాధాకృష్ణ నిర్వహణ బాధ్యతలు వహించారు. ★

'దేవుని రూపాలు'లో లక్ష్మి



సీరియల్

కాలంకరిబాక

వలివేటి నాగచంద్రావతి

(గత సంచిక తరువాయి)

ప్రత్యూష పవనాలు మందమందంగా వీస్తున్నాయి

బాధ్యతలు గుర్తుచేస్తున్న పెద్దమనిషిలా అలారం గడియారం గణగణ మ్రోగటంతో తట్టి లేపినట్టుగా అయింది. బద్ధకంగా అటునించి ఇటుకి మసిలి భారంగా కళ్లు విప్పింది బిందు

డన్‌లప్ పరుపుమీద, పాలనురుగులాంటి తెల్లటి ఇటాలియన్ రగ్గు మెడవరకూ కప్పుకు పడుకునున్న బిందు ముఖబింబం పాలసముద్ర మధ్యంలో అప్పుడే వికసించిన సహస్రదళ అరవిందంలా వున్నది.

మోత ఇంకా ఆగలేదు. రెప్పలు పైకెత్తి చూసింది బిందు. ఏడున్నర. రగ్గు విదిలించుకుని, మెల్లగా లేచి కూర్చుని ఒళ్లు విరుచుకున్నది.

గులాబీ రంగు కిటికీ తెరలు పిల్లగాలులకి సుతారంగా కదలాడుతున్నాయి.

ఇంత పెందలాడే నిద్రలేవటం బిందుకి అలవాటు లేనిపని. ఈమధ్య ఇలా అలారం పెట్టుకు మరీ ముంచుకుపోయినట్టు లేవటంలో విశేషమున్నది.

'ఆ రహస్యం నాకు తెలుసులే!' అన్నట్టు మనస్సాకారణాన్ని తడమటంతో నునుసిగ్గుతో నవ్వుకున్నది బిందు.

బాత్‌రూమ్ శాండిల్స్‌లో కాళ్లు దూర్చి గది దాటి బాల్కనీలో కొచ్చింది.

ఉదయం డ్యూటీ ఉన్న రోజు ఇదే టైముకి ఆసుపత్రికి వెడతాడు మురళి. ఈ వేళా అంతే. బంగళా పక్కనే కాలిబాట మీదుగా వెడుతూ తల పైకెత్తి చూశాడు. పిట్టగోడని పట్టుకు నుంచున్నది బిందు. పలకరింపుగా నవ్వి విష్ చేశాడు, ''సుప్రభాతం!'' అంటో.

బదులు నవ్వి, ''గుడ్ మార్నింగ్'' అన్నది బిందు మందస్వరాన

స్వచ్ఛమయిన వైట్ డ్రస్; చేతిలో మొగలి నాగులా మెరిసే స్టెతస్కోపు, సుందరమైన రూపు; హుందా ఐన నడక, మురళి చురుగ్గా చకచక నడుస్తూ వెడుతోంటే గేటు దాటేవరకూ చూపులతో అతన్ని వెన్నాడటం బిందు గుండెని గిలిగింతలు పెట్టే ఒక ఆనందానుభవం.

అప్పుడామె అంతర్దృష్టికి అతను విడుగుతోన్న పువ్వుల్లో పుప్పొడి చల్లడానికీ విప్పారిన కుసుమాల్లో మకరందం నింపడానికీ ఆత్రపడుతో వెడుతోన్న వసంతుడు.

కడలి కెరటాలకూ, కమల పత్రాలకూ బంగారు మలామా పూయటానికై వేగిరపడుతో సాగిపోయే బాలభానుడు.

తనువును వివశం చేసే ఈ అపూర్వానుభూతి కోసమే తన ఈ ప్రాతఃకాల నిరీక్షణ.

మురళి గేటు దాటబోతున్నాడు.

''మురళిగారూ!'' ఊహా దృశ్యాన్ని ఫేడౌట్ చేసి కేకేసింది బిందు.

వెనక్కి తిరిగి ఏమిటన్నట్టు తలెగరేశాడు మురళి

''మీ డ్యూటీ ఎక్కడ?''

''కాజువాలిటీ వార్డులో''

''సాయంత్రం ఆరుకల్లా వస్తాను. సినిమాకు వెడదాం హిచ్‌కాక్ పిక్చర్. ఓ కే''

''ఓ కే అప్పటికి నా పని అయిపోతుంది.''

మురళి గేటు దాటేశాడు

అనుకున్నట్టుగా ఆరు గంటలకు ముందే తయారయి ఆస్పత్రికి వెళ్లింది బిందు. కాజువాలిటీ వార్డంతా నానా గందరగోళంగా వుంది ఒక బెడ్‌మీద రక్తసిక్త వస్త్రాలతో స్పృహ లేకుండా పడివున్నాడొకతను. ఆ బెడ్ చుట్టూరా నర్సులు ఆక్సిజన్ పెడుతూ, గ్లూకోజ్ ఎక్కిస్తూ చాలా కంగారుగా వున్నారు

మురళి కూడా అక్కడే వున్నాడు. బిందుని చూస్తూనే హడావిడిగా ఇవతలికొచ్చాడు.

''సారీ బిందూ! యాక్సిడెంట్ కేస్ ఇప్పుడే ఎడ్మిటయింది. చాలా సీరియస్. నేనిప్పుడు కదలటానికి లేదు. నిన్ను డిసప్పాయింట్ చేస్తున్నా. సారీ. వెరీ వెరీ సారీ.'' అన్నాడు. అతని కళ్లలో కోటి క్షమాపణలు కనిపిస్తున్నాయి.

క్షణం ఉత్సాహంమీద నీరు చల్లినట్టయినా వివేకం లేనిదికాదు బిందు. అతను డాక్టరు. సరదాలకు మించినది అతని కర్తవ్యనిష్ట.

''నెవ్వర్ మైండ్ మీరు సఫర్ కాకండి. డ్యూటీ ఫస్టు కద. మనం మరోసారి వెడదాం. మీరు మీ పని చూసుకోండి.'' అతన్ని సమాధాన పరుస్తూ అని వెనుతిరిగింది.

ఆమె అటు తిరగ్గానే వెంటనే తన పనిలో మునిగిపోయాడు మురళి.

కావాలనే పడ్డాడో ప్రమాదవశాత్తోగానీ లారీ క్రింద పడ్డాడట పేషెంటు. ఒక కాలూ, చెయ్యీ నజ్జునజ్జయ్యాయి. తల చితికింది. ఒంటినిండా బలమైన గాయాలు తగిలాయి. స్పృహలేదు. నాడి కూడా ఎక్కడో బలహీనంగా కొట్టుకుంటోంది. బ్రతకటం కష్టమే.

అయినా ప్రయత్న లోపం జరక్కూడదు. ఎందుకయినా మంచిదని చీఫ్‌కి కబురు పంపి చిన్న చిన్న గాయాలకి డ్రస్ చేస్తుండగానే రోగి అంతిమ శ్వాస విడిచేశాడు.

నిట్టూర్పు ఆగలేదు ఎవ్వరికీ.

డెత్ సర్టిఫికెట్ తతంగం అంతా ముగించుకుని ఉసూరుమంటూ బయటపడ్డాడు మురళి.

చాలా అలసటగా వుంది. ఉదయంనించీ ఇప్పటి వరకూ విశ్రాంతి లేకుండా పనిచేశాడు. అసలు ఈ హౌస్ సర్జన్ పిరియడే అంత. విరామ సమయం తక్కువ. టైమ్ గురించి ఆలోచించే తీరికే వుండదు. మధ్యాహ్నం భోజనానికి వెళ్లే వ్యవధి కూడా లేక కాంటీనులో టిఫిన్ మాత్రం తీసుకున్నాడు. అందువల్లనేమో నీరసంగా కూడా వుంది.

అన్నిటికీ మించి కృంగదీస్తోంది మృత్యువుతో ఓటమి.

పది కేసుల్ని చావుబారినించి రక్షించిన

జరిగిన కథ – 6 : కలప వ్యాపారంమీద రెండు చేతులా సంపాదిస్తున్న కేశవరావ్, కామేశ్వరమ్మగార్ల ఏకైక పుత్రుడు మురళి – హైస్కూలు మాస్టారుగా రిటైరయి, వున్న ఆస్తినంతా తెగనమ్మి ముగ్గురు కూతుళ్ల పెళ్లిళ్లు చేసేసి, కేశవరావ్ అవుట్ హౌస్‌లో అద్దెకి దిగిన రంగనాథం, రాజ్యలక్ష్మగార్ల ఆఖరి సంతానం మీనాక్షిని మాయమాటలతో మోసపుచ్చి తన కోర్కెను తీర్చుకొంటాడు మురళి. కామేశ్వరమ్మకు ఆడపిల్ల పుడుతుంది. మీనాక్షి గర్భవతి అవుతుంది. మురళి కనిపించకుండా తప్పించుకు తిరుగుతుంటాడు. ఆతని తల్లితో ఈ విషయాన్ని రాజ్యలక్ష్మ చెప్పగా, ఆమె వీళ్లమీదే అపనిందలు వేస్తుంది. రంగనాథం కేశవరావ్ దగ్గరకు వెళతాడు. కేశవరాల్ రంగనాథానికి అభయమిస్తాడు. దాంతో ఇంట్లో కేశవరావ్, కామేశ్వరమ్మగార్ల మధ్య ఘర్షణ జరుగుతుంది. ఇక కేశవరావ్ తన మాట వినే పరిస్థితిలో లేడని మురళికి కొంత డబ్బు ఇచ్చి, ఏవేవో చెప్పి సాగనంపుతుంది. మురళిని కేశవరావ్ వైజాగ్ మెడికల్ కాలేజీలో చేర్పించి వస్తాడు. చివరికి చేసేదిలేక మీనాక్షిలో పెరుగుతున్న పాపాన్ని రంగనాథానికి ఇష్టం లేకపోయినా రాజ్యలక్ష్మ నాటు వైద్యంతో నిర్మూలించాలనుకుంటుంది. ఆ వైద్యం మీనాక్షి ప్రాణాల్నే హరిస్తుంది. రంగనాథం దంపతులు పెద్దకొడుకు విశ్వంతో వెళ్లిపోతారు. మురళి చదువు పూర్తిచేసి హౌస్ సర్జన్ చేస్తుంటాడు. తన ఇంటి ఓనర్ మిలటరీ ఆఫీసర్ రంగారావుగారి ఏకైక పుత్రిక హిమబిందుతో పరిచయం కల్గుతుంది మురళికి. నెమ్మదిగా, తెలివిగా బిందూ అభిప్రాయాలకు అనుగుణంగా ప్రవర్తించి ఆమె మనసులో కూడా స్థానాన్ని సంపాయిస్తాడు మురళి.

విజయగర్వం ఒక్క పేషెంటు మరణంతో తుడిచి పెట్టుకుపోతుంది.

తరచూ తనకీ పరాజయం అనుభవమవుతున్నా ప్రతిసారీ అదే మొదలన్నట్టుగా మనసు వికలమవుతో వుంటుంది.

ఎంత చిత్రమైనది మృత్యువు! ఎంత బలవత్తరమైనది!!

పూర్తి కులాసా చిక్కింది రేపు డిశ్చార్జి చేసేద్దామనుకున్న మనిషి, ఆ రేపు ఈ రోజయి వచ్చేసరికి శవంగా మారి మార్చ్యుయరీలో వుంటం తను చూశాడు.

హోరాహోరీ పోరాడి మృత్యువుని ఆమడ దూరానికి తరిమామన్న ధైర్యంతో బోర విరుచుకు గ్లవుస్ విప్పబోయే టయింలో ఆపరేషన్ బల్లమీది రోగి గుడ్లు తేలెయ్యటం తను చూశాడు.

అప్పుడల్లా అతి శీతలమైన మృత్యుచ్ఛాయ తన చుట్టూరా కూడా ఆవరించుకుంటున్నట్టూ, తన అసమర్థతను వేలెత్తి చూపుతో వికృతహాసంతో పరిహసిస్తున్నట్టూ అయి కలవరపడతాడు; పాలిపోతాడు.

"మృత్యువు అనివార్యం; బలవత్తరం; ప్రకృతి లక్షణం. దాని ధర్మమది పాలించింది. త్రికరణ శుద్ధిగా వైద్యం చెయ్యటం మీ ధర్మం. మీ ధర్మం మీరు నిర్వర్తించారు. ఇక మీకా భయమూ చింతా అనవసరం." అంటుంది బిందు.

అదేమో హృదయమంతా ఇలా శూన్యంగా అలజడిగా, ఏకాకితనంగా ఫీలవుతున్న సమయాల్లో బిందు చేరువా.. ఆమె మాటా చూపూ తనని ఎంతగానో సేదతీరుస్తాయి.

మురళి నడకలో చురుకు వచ్చింది.

బిందు ఇప్పుడు ఇంటి దగ్గరే వుంటుంది. ఇంటిముందు గార్డెన్‌లో పచ్చికమీద పడుకుని, మేఘాలద్దకం చీర కట్టుకున్న నీలాకాశాన్నీ, చిలిపి చూపులు రువ్వే రసిక చక్రవర్తి చందమామయ్యనీ చూస్తో బిందుతో హాయిగా కబుర్లు చెప్పుకుంటే ఈ అలసటా, నీరసం సూర్యకిరణాలు తగిలిన పొగమంచులా మటుమాయమవవూ!

రంగారావుగారిది ఉన్నతమయిన సంస్కారం. తమ చనువును ఆయనెన్నడూ అన్యథా భావించి నట్టగుపించలేదు.

"మనిషిని నిర్బంధంలో పెట్టి ప్రయోజనం లేదు. మనసుకి వివేకాన్నీ నిగ్రహాన్నీ నేర్పాలి. అంటారు డాడీ." అని చెబుతూంటుంది బిందు తండ్రి గురించి.

ఎన్నో తడవలు సముద్రతీరానికి... ముఖ్యంగా వెన్నెల రాత్రులు బిందుతో కలిసి వాహ్యాళికి వెళ్లేవాడు. రాత్రి భోజనాల అనంతరం నడక మంచిదంటూ రంగారావుగారు కూడా తమతో కలిసేవారు.

తమని వాచ్ చేయడానికేమోనన్న అనుమాన ముండేది మొదట్లో.

ఉహూ, తనది అపోహే!

తడి తగిలిన మెత్తటి ఇసుకని చూస్తూనే కాళ్లు కదలమని మొరాయించినట్టు కూలబడి పోయేది బిందు. పిచ్చిగూళ్లు కట్టడమంటే బిందుకి ఏనుగెక్కినంత సంబరం.

"మీరు పిచ్చిగూళ్లు కట్టుకుంటూ వుండండి నేను వాకింగ్ ముగించుకొచ్చేస్తాను." మందహాసంతో ముందుకు సాగిపోయేవారు రంగారావుగారు.

తమను ఒంటరిగా విడిచేందుకు ఏమాత్రపు సంకోచమూ కలిగేది కాదాయనకి.

ఆ వెనక తన అనుమానానికి తనకే పశ్చాత్తాపం కలిగేది.

తన పెంపకంలో పెరిగిన కూతురి వివేకం, నిగ్రహంమీద ఎంత నమ్మకమో — నాల్గునాళ్ల పరిచయంతో తనమీదా అంత నమ్మకమే ఆయనకి. ఎంతటి ఉదాత్తత!

ఆ తండ్రి కూతురు బిందు ఇచ్చిన స్వేచ్ఛని దుర్వినియోగపరచదు. మాటల్లో ఎంతో సన్నిహితంగా వచ్చినట్టుంటుంది కానీ సభ్యత మరిచి పోదు. కళ్లలో ప్రీతి కుమ్మరిస్తుంది. అయినా హద్దు దాటనివ్వదు. కూడని చనువేదీ తీసుకో నివ్వదు. అల్లరిగా చిలిపిగా ప్రవర్తిస్తుంది. అందులో అమాయకత్వం తప్ప కవ్వింపుండదు. అందుకేనేమో ఆమె అంటే తనకీ తరగని ఆకర్షణా...ఆరాధనా...!


సుతిమెత్తటి ఆలోచనలని పదరూపంలో బయటపెడుతూ తననే అందమైన తీరాలకి తోడ్కొనిపోయే ఆమె కమ్మని పలుకులూ,


ఏ సుందరమైన లోకాలనో దర్శిస్తున్నట్టుండి తనని మంత్రముగ్ధం కావించే ఆమె కలల కన్నుల వెలుగులూ,

తన మనస్సున అలజడి రేకెత్తించే సెలయేటి గలగలలాంటి ఆమె నవ్వు, తలుచుకుంటూ అతి ఉత్సాహంగా ఇంటి కాంపౌండులో అడుగుపెట్టాడు మురళి.

బంగళా కార్నరులో పొగడ చెట్టొకటుంది.







ఆ పూల సుగంధమంటే మయూరుడికి కారు మొయిలు దరిశనమంత ప్రియం బిందుకి.

అందుకనే దానికింద కూర్చోడానికి వీలుగా సిమెంట్ బెంచీ ఒకటీ, ఆ పక్కనే మెర్క్యురీ లాంప్ ఒకటి మురుపుగా వేయించుకొన్నది.

ఆ వేళప్పుడు ఏ నవలో చదువుతో అక్కడే కాలక్షేపం చేస్తుంటుంది సాధారణంగా.

వస్తూ అటుకేసి చూపులు సారించేడు మురళి.

బిందు లేదక్కడ. గబగబ ఇంట్లోకి ప్రవేశించాడు. హాల్లో చుట్ట కాల్చుకుంటూ తానొక్కడే చదరంగం ఎత్తులు వేసి చూసుకుంటున్నారు రంగారావుగారు.

చుట్టుపక్కల బిందు పొలకువలేదు. రంగారావు గారు తనవంక చూడలేదు. ఆత్రం ఆగక రాని దగ్గు తెప్పించుకు దగ్గాడు మురళి.

రంగారావుగారతన్ని తలెత్తి చూశారు. ఆయన మొహం వంటరితనమనే బంధంనించి విముక్తమయి నందుగ్గావున రిలీఫ్‌గా విప్పారింది.

"రావోయ్ ... రా ! ఆడుతో ఆడుతో మధ్యలో బేబిలేచి వెళ్లిపోయింది. అప్పట్నుంచి తోచక చస్తున్నా ననుకో ... సమయానికొచ్చావ్. ఆ వైపు ఎత్తు మువ్వు వెయ్" అంటో స్వాగతం పలికారు.

మురళిలో అసహనం గారడీవాడి మామిడి చెట్టులా క్షణక్షణానికీ అనలూ వనలుగా పెరిగి పోతోంది.

ఉహూ — తనిప్పుడు ఆడే మూడ్‌లోలేడు. చికాగ్గాకూడా వుంది. స్నానం చెయ్యాలి. అయినా తనిప్పుడు పరిగెత్తుకొచ్చింది ఈ మీసాలు నెరిసిన మునలాయన వేసే ఎత్తులకి పైఎత్తుల కోసం తల బద్దలుకొట్టుకోడానికి కాదే ... బిందుకోసం. బిందు ఏది ? లేదా ? కనిపించదేం ? నిలదీసినట్టు ఆ ముక్క ఒక్కటే అయన్నడిగి వెళ్లిపోవటం ఎలాగ ? బావుండదు కద !

ఆరాటాన్ని అదుపున పెడుతూ ఆయన కెదురు కుర్చీలో కూలబడి, "ఏం — మధ్యలో ఎందుకని లేచింది ? ఇంట్లో వున్నట్టులేదే ? ఎక్కడికైనా వెళ్లిందా ?" అని మామూలుగా అడిగినట్టడిగాడు.

"రామకృష్ణవచ్చి తీసుకువెళ్లాడు. అదేవోయ్

కాలం కరిచాక

ఆ రిసెర్చి స్టూడెంటు ... మా బిందు క్లాస్‌మేట్ సరళ అన్నగారు ... అతను ! నాట్య ప్రదర్శనమేదో ఆడిటోరియంలో వుందట; రమ్మనిచెప్పి వెంట బెట్టుకు వెళ్లాడు తన కారులో" రంగారావుగారు మాట్లాడుతోన్నా కళ్లు మాత్రం అనాలోచితంగా మురళి వేళ్లకదుపుతోన్న పావులకేసే చూస్తున్నాయి. "ఆ — ఆ . . అదేవిటోయ్ ... అది గుర్రం. అలా ముందుకు తోస్తావేమిటి ?" అంటో అదే అసలైన యుద్ధరంగమన్నంత ఆదుర్దాపడిపోయారు.

బిందు లేదని విన్నాక మురళి ఉత్సాహం నీరు కారిపోయింది. దానికితోడు ఎవరితో కలిసి వెళ్లిందో తెలిశాక అసలు మనసు మనస్సులో నిలవటంలేదు. మంచుగడ్డలా బిగదీసుకున్నది మొహం. ఇక వేళ్లు కదిపేది గుర్రాన్నో, బంటునో అతనికేం యెరుక ?

అయిదు నిమిషాల్లో "తోసిరాజు ఆటకట్టు" అంటో తన గెలుపు ప్రకటించారు రంగారావుగారు. అయినా ఆయనకు సంతృప్తి కలగకగావును — "ఈ రోజు నీ మనస్సిక్కడ లేనట్టుందోయ్. ఎంత చచ్చు ఎత్తులు వేశావనీ ? వర్క్ హెవీ అయినట్టుంది. అలసటగా కనిపిస్తున్నావ్ పోయి విశ్రాంతి తీసుకో" భుజం తట్టి పావులు కలిపేశారు.

బ్రతుకుజీవుడా అనుకొని రూంకి వచ్చిపడ్డాడు మురళి

చల్లటి నీళ్ళు ఒంటిమీదపడి దిగజారుతోంటే శరీరమయితే శాంతించిందిగానీ హృదయం శాంతించ లేదు.

అంతరంగంఅగ్నిపర్వతంలా కుములుతూ సెగలూ పొగలూ కక్కుతోంది. ఎవరిమీదో తెలియని కోపం, కసి, ఉక్రోషం, అసూయ.

ఆడా మగా తేడా లేకుండా బిందుకీ స్నేహాలేమిటి ? ఎవడితో పడితే వాడితో ఆ షికార్లేమిటి ? తను చాలాసార్లు చూశాడు. గరల్ ఫ్రెండుని 'హాయ్' అనంటూ రిసీవ్‌చేసుకున్నంత చనువుతోనూ మగవెధవతో 'హలో' అంటూ చెయ్యి కలుపుతుంది. బిందు దగ్గరున్న ఈ ఒక్క గుణమే నచ్చదు తనకి. అది తప్పూ అని, తనకు అనిపించిన విషయం ఆ అమ్మాయికి తోచదేం ?

ఆ రామకృష్ణ తనకు పరిచయమే. నాటకంలో హిరణ్యకశిపుడి విగ్గులాంటి జులపాలూ, పాన పాత్ర బోర్లించిన షేప్‌లో సైడులాక్సూ, ఓడిపోయిన వస్తాదు దించేసిన మీసాల్లాంటి మీసాలూ వాడూ. ఒరి పైలా పచ్చీసు రకంలా వుంటాడు. వాడు రీసెర్చి చేస్తున్న విషయమయితే తనకు పర్టిక్యులర్‌గా తెలియదుగానీ, బహుశా ఫేషన్ల పేరిట వేస్తున్న వెర్రివేషాల విషయమై అయ్యుంటుందని తన అనుమానం. వాణ్ణి చూస్తేనే ఎలర్జీ తనకి.

అలాంటివాడితోనా... అందునా రాత్రిపూట బయటకు వెళ్లడం ? డాన్స్ అంటే తన కంత ఇంట్రెస్టుంటే తనతోడి ఏ ఆడపిల్లనో వెంట పెట్టుకు వెళ్లొచ్చును; ఏ తండ్రినో తోడురమ్మ నొచ్చును; వీలుకాదూ— మానుకొన్నా కొంపేం మునగదే ! అంతేగానీ వయసులో వున్న ఆడపిల్లగదా వెనకా ముందూ చూసుకోకుండా ఏ మగరాయుడు పిలిస్తే వాడివెంటబడి పోవటమే.

ఆమాటకొస్తే బిందునన్నాల్సిన పనిలేదు.

అదిగో— నిశ్చింతగా దిలాసాగా చదరంగం ఆడుకుంటున్న ఆ పెద్ద మనిషికి పెట్టాలి చివాట్లు.

ఆడపిల్లని... అందునా బిందులాంటి స్మార్టు గరల్‌ని వెంటేసుకు తిరగటం తన మగతనానికో అలంకారం గనక వాడు ... ఆ రామకృష్ణగాడు రమ్మన్నాడు సరే —

లోకమంతా తనంత మంచివాళ్లే అనుకునే అమాయకత్వమో, లేకపోతే నేను సరయినదాన్నయితే అవతలి వాళ్లు ఏమి చేస్తారన్న ధీమానో, కాక అంత మంచి డాన్స్ ప్రోగ్రాం మిస్సయిపోతానేమోనన్న చిన్నతనం తొందరపాటు కొద్దీనో బిందు వెడతానన్నది. అదీ బాగానేవున్నది —

వాళ్లు అడిగిందానికల్లా సై అనకూడదన్న ఇంగితం ఈ తండ్రికి వుండాలి. ఈడొచ్చిన ఆడపిల్ల ఇష్టానుసారం వూరేగనివ్వటమేనా — ! అదుపూ ఆజ్ఞలో వుంచద్దూ ?

తుఫాను రేగిన సముద్రంలా కల్లోలిత మవుతున్న మనసుతో పడక మీద అటూ ఇటూ దొర్లాడు మురళి.

ఎందుకు తనకీ అనవసర తపన ? ఆ పిల్ల

ఎవరని ? ఆ అమ్మాయి ఏ వెధవాయితో కలిసి ఎటు వెడితే తనకేమి ? అలా అనుకుని మరచిపోదామంటే ఏ విధానా మనస్కరించదే ?

బిందు పరాయిదను కుందామంటే తనకు అత్యంత ప్రియతములైన వారిని తన నించి విడ దీస్తున్నట్టు బాధతో గుండె విలవిల్లాడు తోంది. 'ఉహూ... బిందు వేరుకాదు. ఈ ప్రాణంలో ప్రాణం.' అని ఘోషిస్తోంది పదే పదే.

బిందు పేరు వింటేనే తన గుండెలో వేయి కోయిలలు కూస్తాయి; కోటి గులాబులు పూస్తాయి; హృదయం నిర్వచనానికి అందని గిలిగింతలతో, మధురిమతో నిండిపోతుంది.

బిందు ఎవరో కాదు. ఎన్నెన్ని జన్మల నించో తన చెలి; సఖి; నెచ్చెలి; ప్రియతమ.

ఆమె తనది కాని బ్రతుకు బ్రతుకు కాదు. ఆమె దూరమైన తన జీవితంలో తీపి వుండదు, సారముండదు, రక్తివుండదు.

తను ఈలాగే తాత్సారం చేస్తుంటే ఏ రామ కృష్ణలాంటి కోన్ కిస్కాయో మిఠాయిపొట్లాన్ని గద్ద చందాన ఎగరేత్తుకు పోగలడు. ఆమె సహ చర్యంలో జీవితాన్నొక మధుర గీతంలా ఆలపించు కుందామని కంటున్న కలలు కల్లలయినాక ఆపైన విరహగీతాలు పాడీ, వేడి నిట్టూర్పులు విడిచీ లాభమేమిటి ? శూన్యం కాక !

ఇక జాగుచెయ్యకూడదు; త్వరపడాలి తను. అందాల ఆ జాబిల్లిని తనకే శాశ్వతం చేసుకోవాలి. జలపాతంలాంటి ఆమె ప్రవృత్తిని శాసించగలిగే అధికారాన్ని చేజిక్కించుకోవాలి.

ఈ ఆలోచనలతో ఆ రాత్రి నిద్రాదేవి చాలా సేపటివరకూ అతని పొత్తుకు రాలేకపోయింది.

* * *

ఎవరి స్పర్శకొరకో నిరీక్షిస్తూ రేకులు విప్పుకుంటున్న కమల కన్య హృదయాకాశంలో భానూదయమయింది.

గంభీర హృదయుడైన సాగరుని ఎదుట మురళి ప్రేమ నివేదనను స్వీకరించిన బిందు శరీరం మధుర స్పందనతో చిరుగా కంపించింది.

సాక్ష్యంగా వింటోన్న సముద్రుని లాగనే ఆనంద తరంగాలతో ఎగిసిపడింది హృదయం.

ఏదో తడబాటు, సంతోషం, కంగారు ముప్పిరిగొన్నాయి.

రోజూ చూసే పరిసరాలే అయినా ఆ సమయంలో కొత్త కళలు సంతరించుకుని నూతనంగా, మనోహరంగా కన్పట్టసాగాయి.

ఆత్రుతగా తనకేసే చూస్తున్న మురళి తన జీవిత సామ్రాజ్యాన్నేలే చక్రవర్తి అనిపించాడు. అతని చూపులు ఆమెను గిలిగింతలు పెట్టేయి.

"డాడీతో చెబుదాం" అన్నది బిందు, మాటలు కూడదీసుకుంటూ.

అతడు పురుషుడు — నేను స్త్రీని అనే సుకుమార భావన కలిగి సిగ్గు లోబరుచుకోవటం అదే మొదటి అనుభవమామెకి.

నవ్వొచ్చింది మురళికి.

అంత చదువుకొనీ, దేన్లోనూ మగవాడికి తీసిపోనివారమంటూ లెక్చర్లు దంచే ఈ నారీ అభ్యుదయానికి వారసురాలు కూడా తీరా సమయ మొచ్చేసరికి అచ్చం ఆడపిల్లలా, ఆకుచాటు పిందెలా, "మా నాన్న నడగాలం"టోంది.

మురళి సజెషన్ విన్న రంగారావుగారు మొదట ఆశ్చర్యపడ్డారు. కొంచెం బెరుగ్గా మొహమాటంగా అవుపించే మురళినించి, "మీరామోదించి ఆశీర్వదిస్తే మేము జీవిత భాగస్వాముల మవుదామనుకుంటున్నాం" అన్న వివాహ ప్రస్తావన వస్తుందని ఎన్నడూ వూహించలేదాయన.

తబ్బిబ్బునించి తేరుకుని చూస్తే మురళి పక్కనుంటే ముడుచుకునిపోతూ బిందు;ఆమె కళ్లలో ఎన్నడూ చూడని తళ తళ; వెంటనే తలూపుతూ "ఆహా..." అనేశారు రంగారావుగారు.

ప్రేమికుల ఉల్లం వుప్పొంగు మాటెలా వున్నా రంగారావుగారి డెందం మాత్రం అందలమెక్కింది.

ఆదినించీ ఆయన మనసులో ఏ మూలో నలికెళ్లపాములా మెలితిరుగుతోండే భీతి ఒకటుండేది.

స్త్రీ పురుష భేదం లేదాయన దృక్పథంలో. సంతానాభివృద్ధి కొరకు సృష్టి కల్పించిన కొద్ది తేడాలు మినహా ఒకే జాతివారయిన స్త్రీ పురుషుల్లో ఈ హెచ్చుతగ్గులూ — పుట్టుకనించే ఒకరికి అధికార ధోరణి మప్పిపెట్టడం, ఒకరికి బానిస తత్వం ఒంటబట్టించడం ఇవేవీ నచ్చేవికావాయనకి.

ఆడపిల్లని అణిచివుంచాలన్న తీరులోకాక బిందుని ఉన్నతమైన వ్యక్తిత్వంకల మనిషిగా తీర్చి దిద్దాలని కుతూహల పడ్డాడాయన.

బిందు అక్షరాలా తండ్రి ఆశపడ్డట్టే రూపొంది తృప్తి కలిగించింది.

కానీ పైవారికీ ... సన్నిహిత బంధువర్గంలో వారికి సయితం ఆయన పోకడలంతగా రుచించలేదు.

మగవాడిచేత పెరిగిన బిడ్డ రాణింపుకు రాదంటూరిందుకే ... అవీ, లోక విరుద్ధమయిన పని ఎప్పుడో నెత్తిమొత్తక మానదనీ — వెనకగా అయితేనేమి ... వాళ్లు తనను అనుకోవడం విన్నాడు.

బిందుకు యుక్తవయసొచ్చేవరకూ ఈ విమర్శల నంతగా పట్టించుకోవాలిసిన అగత్యం కలగలేదు. కానీ ఇప్పుడిప్పుడనిపిస్తోంది; నలుగురి అడుగులతో పాటు అడుగు కలపటమే మంచిదేమోనని.

తమను మించి ఎదిగిపోయిన బిందుని చూసి ఈ కాలం యువకులు అభ్యుదయం, సంస్కారం పేరిట హర్షించి అభినందించగలరేమోగానీ తమ జీవితంలోకి ఆహ్వానించే సాహసం చెయ్యగలరా ?

బిందు మటుకు పొరపాటున కుబ్జ మనస్కుల పాలనుపడితే వారిలో ఇమడగలదా ? ఇమడలేక జీవన సమరాన్ని ఒంటరిగానే సాగించ బూనుకుంటుందేమో? ఆమెకా శక్తీ ధైర్యం వుండొచ్చును—కానీ తానయినా కూతురు ఓ స్వతంత్ర్యమైన వ్యక్తిత్వం కల వ్యక్తిగా రాణించాలని కోరుకున్నాడే తప్ప దాని మూలంగా సంసార రహితమైన రసహీన జీవితాన్నామె గడపాలిసివస్తే అది తనకూ బాధాకరమేనే.

ఇలా కొన్ని కొన్ని సంశయాలూ, భయాలూ ఈ మధ్య తరచూ ఆయనలో కొట్టుమిట్టాడు తోన్నాయి.


ఇక నా సందేహాలన్నీ సెలవు తీసుకున్నట్టే.


మురళి తన కుమార్తె కనురూపుడు; ఆమె భావాల కనుకూలుడు; ఆమెను కోరివచ్చేడంటే బిందు విషయంలో తను నమ్మి ఆచరణలో పెట్టిన విలువలమీదకూడా విశ్వాసమున్న వాడన్నమాటేగద !

రంగారావుగారి పాదాలు భూమ్మీద ఆనడంలేదు.

ప్రళయ ఝంఝగా మారి పెల్లగించి వేస్తుం దనుకున్న పవనం పిల్లతెమ్మెరయై పలుకరించిపోతే— ఆందోళన తొలగిన మనసుకి రెక్కలొచ్చి వినువీధిన విహరించదూ ... !

తానెంత ఆధునికుడయినా అవతలవారికి







కాలం కరిచాక

సాంప్రదాయాలను మీరటం ఇష్టం వుండకపోవచ్చు నని ఆలోచించి మురళి దగ్గర ఎడ్రసు తీసుకుని కేశవరావుగారికి ఉత్తరం రాశారు రంగారావుగారు.

వధూవరులు పరస్పరం ఇష్టపడ్డ వైనం క్లుప్తంగా తెలుపుతూ, "తమరు కూడా అమ్మాయిని చూసి నిశ్చయం చేసుకుందుకు విచ్చేయ"మంటూ ఆహ్వానించారందులో.

మురళినికూడా ఉత్తరంద్వారా తమ పరిచయాన్ని ముందుగా తండ్రికి తెలియజేయమని చెప్పారు.

* * *

మురళి వ్రాసిన ఉత్తరమూ, రంగారావుగారు వ్రాసిన ఉత్తరమూ కేశవరావుగారికి ఒక్కనాడే అందాయి. రెండూ భార్యకు చదివి వినిపించారు కేశవరావుగారు.

కామేశ్వరమ్మ అంతగా ఆశ్చర్యపడలేదు. మురళి క్రితంసారి ఇంటి కొచ్చినప్పుడు సూచనగా హిమబిందు యొక్క లావణ్యమూ, ఆమెతో చిగురిస్తున్న తన స్నేహబంధమూ, రంగారావుగారి ఐశ్వర్యమూ, ఆయనగారి కలివిడితనమూ... కొంచెం కొంచెంగా తల్లికి అందించాడు.

కొడుకు వలచిన పిల్ల అందచందాల మాటెలా వున్న రంగారావుగారి కున్నవన్న పెద్దమేడా, గట్టి ఇనప్పెట్టే, డాబూ—దర్పం ఆమెను బాగా ఆకర్షించాయి. మోజు పెంచాయి.

"మనకు తగ్గ సంబధమే. ఆపిల్లని చెయ్యి జారనీకొరేయ్." అని కొడుకుని ప్రోత్సహించి హెచ్చరించింది కూడా.

కాగా— తొందరపాటున ఏ రిజిస్టరు మారేజో చేసుకొని, పిల్లని వెంటేసుకుని ఆశీర్వదించ మంటూ రాక, చక్కగా నవ్య మార్గాన సాంప్రదాయ పద్ధతి బీరుపోకుండా వ్యవహారం నడుపుకొచ్చిన కొడుకు ప్రయోజకత్వానికి మనసులోనే అభినందించి ఆనందించింది.

కవర్లు రెండూ టీపాయ్ మీద పడేసి పడక్కుర్చీలో వెనక్కివాలుతూ, "ఏమంటావ్?" అనడిగారు కేశవరావుగారు.

"అనటానికేముంది. మంచి రోజు చూసి బయలుదేరటమే," అన్నది కామేశ్వరమ్మ. అది ఎప్పుడో నిర్ణయమయిపోయిన సంగతన్నట్టు.

స్థాయిగా చెబుతున్న ఆవిడ వంక వింతగా చూస్తూ, "మన శాఖ కాదు సరిగ్గా విన్నావా?" అన్నారు కేశవరావుగారు సంశయంగా.

కామేశ్వరమ్మ నిర్లక్ష్యంగా నవ్వింది. "కులాలే కలిసిపోతూంటే ఇంకా శాఖలూ, ఆకులూ అంటూ పట్టుక్కూర్చుంటారుటండీ మీ పిచ్చిగానీ... మురళి చెప్పాడు. చక్కని పిల్ల! ఒక్కతే కూతురు; బోలెడాస్తి— అని. లక్షణమయిన సంబంధం కాళ్ల దగ్గర కొచ్చింది. శాఖా భేదమూ, సింగినాదమూ అంటూ వంక లెంచక తాంబూలాలు పుచ్చుకుచక్కారండి" అన్నది తేల్చేస్తూ.

"ఓహో వాళ్ల మధ్య నలుగుతున్న వ్యవహారం నీ నోటీసులోకి ముందే ఎక్కిందన్నమాట. మరి చెప్పవేం...? నీ ముద్రపడిం తరువాత ఇహ తిరుగే మున్నది— సరే కానివ్వు." అన్నారు అంగీకార సూచకంగా తలవూగిస్తూ.

కోనసీమ ప్రశస్తి

1\. ఖండ వాసుల కెల్ల కళ్యాణ దాయులౌ
విబుధ వర్గం బెట వెలయుచుండు
మల్లి మాలతులట్లు మస్తకమాన్యమౌ
సూరి సత్తములెందు సొబగుమీరు
ఆర్య సంస్కృతి కేది ఆయువుపట్టువై
నానా ధ్వరములతో నవఘలించు
అర్థాధ్యములు జీవనాధారములునై
యఖిల సస్యంబుల నమరునెద్ది
రాణ నది కోనసీమ గరముణకెక్కి
శాస్త్రి యువధాని జనులకు సదనమగుచు
రాయలన్ పండితుని జన్మరమ్యమగుట
మహితమయ్యెను నన్నిట మాన్యమగుచు.

2\. మంత్ర శాస్త్రీయ పండితుల్
మాన్యములను
మంతరించిన క్రలు పాతనవియె
దయ్యములయట్లు దొంగలన్
తరుముచుండె
కోనసీమ ప్రశస్తికి కొదవయేల

3\. సీమలన్ పేరుగాంచిన సీమయగుట
కోనసీమ యటంచును కొమరుగాంచె
వేదముల కాట పట్టుగ వెలయుకతన
దేశ కళ్యాణకరముగా తేజరిల్లె.

—ఖండవిల్లి సూర్యనారాయణశాస్త్రి

ముసిముసిగా నవ్వుకున్నది కామేశ్వరమ్మ.

కాబోయే వియ్యాల వారిని అడగాలిసినవీ, రాబట్టాలిసినవీ, ఒప్పించాలిసినవీ...వెరశి ఓ రేషన్ క్యూ అంత జాబితా తయారుచేసి పెట్టింది కామేశ్వరమ్మ.


గుండె బేజారయిపోయింది కేశవరావుగారికి. ఆ లిస్టులో ఏ ఒక్కటి తాను మరచిపోయినా, లేక వారే ఒప్పుకోక పోయినా భార్య సతాయింపు తనకు తప్పదు. ఆ బాధ కంటే, అసలీభారమంతా ఆవిడ మీదే వేసేస్తే తన పూచీ వుండదు. ఇలాంటి విపత్కర పరిస్థితుల్లో ఆయన అవలంబించే పంథాయే అది.

"నువ్వూరారాదూ... పిల్లకాయను చూడనూ వచ్చు. నేను నొక్కించి అడగలేనివి, నువ్వు నొక్కించి ఒప్పించనూ ఒచ్చు" అన్నారావిడతో.

బయటపడలేదు గానీ కామేశ్వరమ్మ కోరికా అదే. కానీ తాను వెడితే కూతుర్ని కూడా తీసుకు వెళ్లాలి. మూడుసంఖ్య విఘ్నకారిణి అంటారుమరి...

"శాఖలా, సింగినాదమా అన్నదానివి ఈ మూఢ నమ్మకాలకి పెద్ద విలువ ఇస్తావేం? మరేం పర్లేదు గానీ బయలుదేరు." అంటూ ఆవిడ చాదస్తాన్ని ఇట్టె ఎగరకొట్టేశారు కేశవరావుగారు. ఆట్టే బెట్టు చేయలేదు కామేశ్వరమ్మ. మంచి రోజు చూసుకుని ప్రయాణమవుతూ టెలిగ్రామిచ్చారు మురళికి.

(ఇంకా వుంది)



లేక మీ ఇంటికి సరఫరా చేయబడే వోల్టేజీకి 4,200 రెట్లు.

ఆశ్చర్యం గొల్పే ఈ అంకెలు...మిమ్మల్ని దిగ్భ్రమం చేయడానికి కాదు. కాని, మీ జీవితాలలో వెలుగులు నింపడంలో మేము నిర్వహించే పాత్రను గురించి మీకు స్పష్టంగా తెలియ చేయడానికే.

కేవలం ఈ అంకెలను గురించి మాట్లాడంతో మా కథ పూర్తి కాదు...ఎందుకంటే మీరు ముఖ్యంగా తెలుసుకోవాల్సింది మేము బ్యాటరీలను ఎలా ఉత్కృష్టంగా తయారు చేస్తామన్న విషయం ముఖ్యంగా, ప్రపంచ ప్రసిద్ధమైన నేషనల్, జపాన్ వారి సహకారంతో ఇండియాలో అత్యాధునికమైన ఒక ఫ్యాక్టరీలో తయారైనది నోవీనో బ్యాటరీ ఫలితం?

ఈ క్షేత్రంలో అగ్రగణ్యులుగా గుర్తించబడిన వారి సాంకేతిక జ్ఞానం మాకు లభ్యమయింది ముడి పదార్థాలను ఎన్నుకొనే దశ నుండే ప్రారంభ మవుతుంది మా అత్యంత కఠోర నాణ్యతా నియంత్రణ.

ఇది ఒక ప్రత్యేకతే మరి. తయారీలో దాదాపు 35 ముడి పదార్థాలు మరియు 117 వేర్వేరు భాగాలు ఉపయోగించబడుతాయి. ఇందులో ప్రతిదీ ఖచ్చితమైన ప్రమాణాలకు సరితూగేదే.

ఎసెంబ్లీ లైనులో మా 67 టెస్టింగ్ పాయింట్లు 1100 కంటే ఎక్కువ నిర్దుష్ట అంశాలను పరీక్షిస్తాయి. ప్రతి ఒక బ్యాటరీ విడిగా పరీక్షించబడుతుంది. దేశంలోని అత్యంత ఆధునిక పద్ధతులను ఉపయోగించి ప్రతి చిన్న విషయంలో జాగ్రత్త తీసుకోబడుతుంది.

కాని, మాకు మరింత ప్రత్యేకతను చేకూర్చేది కలిసికట్టుగా పనిచేసే మా విశేషజ్ఞుల బృందం. వీరు శక్తి సంపన్నమయిన లాభాలతో కూడిన అత్యంత ఉత్కృష్ట బ్యాటరీలను తయారు చేయడానికి దీక్ష పూని పని చేస్తున్నారు.

ఇవి ఎక్కువకాలం మన్నుతాయి.
నిల్వ వుంచినా ఎక్కువకాలం పనిచేస్తాయి.
లీకేజి లేకుండా వుండేలా చక్కగా సంరక్షింపబడినవి. ఏ ఇతర బ్యాటరీతో పోల్చినా ఇవి ఏకరీతి నాణ్యత కల్గిస్తున్నాయి.

మేము రోజుకు 7,00,000 నోవీనో బ్యాటరీలు ఎలా తయారు చేస్తామో, ప్రతి బ్యాటరీ ఎలా అనేక పరీక్షలకు గురి అవుతుందో తెలియజేశాం. కాని ఇది ఎలా గొప్ప కాంతితో పని చేస్తుందో మీరు స్వయంగా చూడాల్సిందే మరి!

లఖన్‌పాల్ నేషనల్ లిమిటెడ్
బరోడా, గుజరాత్
నేషనల్ జపాన్ వారి సహకారంతో ఒక ఉమ్మడి సంస్థ.



నోవీనో

మరింత మేలైన బ్యాటరీ.

SISTA S-LNL-243/82 TEL

స్త్రీ పునర్వివాహము

చిన్నకోట సుశీలాదేవి



"యమధర్మరాజా! నన్ను మర్చిపోయావా! నాకిక చావులేదా ?''

ఈ మాటలు బెంగాలులోని వయసు మళ్లిన విధవరాండ్ర నోట వినవస్తాయని ఎస్. పి. బోస్ "హిందువుల వాస్తవస్థితి'' అనే గ్రంధంలో వ్రాశారు. ఒక్క బెంగాలులోనే కాదు, భారతదేశం మొత్తంమీద వితంతువుల స్థితి ఇంత హృదయ విదారకంగామా వుండేదని చెప్పవచ్చు.

బాల్య వివాహాలు చేయాలి కాబట్టి తల్లి దండ్రులు తమ బాలికలను వృద్ధులకు కూడా ఇచ్చి చేసేవారు. భర్తలను పోగొట్టుకున్న ఈ ముక్కు పచ్చలారని బాలవితంతువుల సమస్య చాలా భయం కరంగా తయారైంది.

1931లో ప్రచురింపబడిన కరపత్రము ననుస రించి 15 సం. లోపున వున్న వితంతువుల సంఖ్య 321701.

ఈ దారుణ పరిస్థితికి చలించిపోయిన అభినవ స్మృతికారుడు శ్రీ గాంధీజీ ఏమన్నారో చూడండి.


"భార్య మరణించినప్పుడు పురుషునకు తిరిగి పెండ్లి చేసుకోడానికి ఎట్టి హక్కువున్నదో అట్టి హక్కే వితంతువుకూ వుంది. వివాహమంటే ఏమిటో తెలీని బాలవితంతువులకు వైధవ్యమంట గట్టుచున్న హిందూ సంఘమును శాసనాల వలన బాగు చేయలేము. ప్రజల మనస్సుల్లో మార్పు రావాలి. బాలవితంతువులకు వివాహం చేయుట తమ విధియని తల్లిదండ్రులు గుర్తించాలి. తమ ప్రాధమిక కోర్కెలను తీర్చుకొనగోరే వితంతువులను మతం పేరిట మనం నిరోధించినట్లైతే మనం స్వాతంత్ర్యానికి అనర్హులమౌతాం. మానవులుగా పరిగణించటానికి కూడా తగం!''

కన్య వివాహ సమయంలో భర్తకు దానం చేయబడుతుంది కాబట్టి మరల దానం చేయడానికి వీలులేదని ఛాందసుల వాదన. దానికి గాంధీజీ "తండ్రికి కూతురుమీద ఎట్టి హక్కులేదు. అతడామెకు రక్షకుడే కానీ యజమాని కాదు. కాబట్టి దానం ఇచ్చే ప్రసక్తే లేదు,'' అని చెప్పారు.

స్త్రీ పురుషుల మధ్యనుండే అసమానతలలో స్త్రీ పునర్వివాహ నిషేధ మొకటి. పురుషుడు ఎన్నిసార్లయినా వివాహం చేసుకోవచ్చు కాని స్త్రీ ఒక్కసారే వివాహం చేసుకోవాలి.

కన్యలకు బాల్యంలోనే వివాహం చేయడంవలన, పునర్వివాహము లేకపోవడంవలన సంఘంలో విధవ జీవితం చాలా దయనీయంగా వుండేది. సరళమైన, నియమబద్ధమైన జీవితం గడపడంవలన వితంతువులు చాలాకాలం జీవించేవారు. భర్త చనిపోవడంవలన ఆమె దురదృష్టవంతురాలని భావించి ఆమెను బహిరంగంగానే నిందించేవారు. ఆమె కనిపిస్తే అపశకునంగా భావించేవారు. భర్త పోయిన తర్వాత జుట్టు తీసి, ఆమెను వికృతరూపగా చేసి బానిసకంటె హీనంగా చూసేవారు. ఆమె సన్నిధానమే అమంగళ కరం. ఆమె శుభకార్యాలకు పోరాదు. రోజుకు ఒకసారే తినాలి. నెలకు రెండుసార్లు వుపవాస ముండాలి. స్త్రీ సహజమైన కోర్కెలు తీర్చుకోడానికి అవకాశం లేదు. ఒకవేళ కాలు జారితే ఆమె సంఘంచే వెలివేయబడేది.

సమష్టి కుటుంబంలో ఆమె జీవితం మరింత దుర్భరంగా వుండేది. రాత్రింబవళ్లు ఇంటిలో పనంతా ఆమే చెయ్యాలి. కుటుంబంలో ఎవరూ కూడా ఆమె అంటే సానుభూతి చూపేవారు లేదు. ఇల్లు నరకంగా వుండేది. ఇంకొక చోటికి పోయి స్వతంత్రంగా జీవించడానికి తగిన ఆర్ధికబలం లేదు. బయట ప్రపంచంలో కూడా ఆమె ఎడల సానుభూతి చూపేవారు లేరు. ఇంటినే అంటిపెట్టుకుని వుండాలి. శరీరంలో ఓపిక వున్నంతకాలం కుటుంబా నికి తన శక్తినంతా ధారపోసి, శక్తి పోయాక తనని ఆదరించేవాళ్ళు లేక మృత్యువు కోసం ఎదురు చూస్తూ జీవచ్ఛవంలా గడిపేది.



వేదకాలంలో వితంతు వివాహాలు వున్నట్లుగా నిరూపించే ఋక్కులు వేదాల్లో వున్నాయి. ఆనాడు వితంతువులను వికార రూపలుగా చేసేవారు కాదు. నగలు ధరించడానికి నిషేధం లేదు. ఒక ఋక్కులో ఇలా వుంది. "ఈ భర్తృ విహీనలు వైధవ్య బాధలు అనుభవింపకుందురుగాక! దుఃఖించకుండ, నిర్వికారంగా, వెలువైన ఆభరణాలను ధరించి వారిని ఇంటికి పోనీయండి!''

విధవల యెడ ఇంతటి ఔదార్యాన్ని కనబరిచిన ఋగ్వేదార్యుల సంతతివారు తరువాతి కాలంలో అంత కఠినవైఖరి కనబరచడానికి కారణం తెలీదు. బహుశ స్త్రీని బాధపెట్టి పురుషుడు పైశాచిక ఆనందాన్ని పొందేవాడేమో!

స్త్రీల బాధలన్నీ ధర్మశాస్త్రగ్రంధ రచనల తర్వాతనే బయలుదేరాయి. షుమారు 60 మంది శాస్త్రకారులున్నట్లు చెప్తారు. అవన్నీ ప్రసిద్ధాలు కావు. ప్రసిద్ధములలో కూడా ఒక విషయాన్ని గూర్చి ఏకవాక్యతలేదు. ఎవరికి తోచినట్లు వాళ్ళు వ్రాశారు. అవి ఆనాటి సాంఘిక జీవితానికి ప్రతిబింబాలంటారు.

ధర్మశాస్త్రకారులైన బోధాయనుడు, వశిష్ఠుడు వితంతువులు పునర్వివాహం చేసుకోడానికి అనుమతించారు. పెండ్లి నిశ్చయమైన వెంటనేగాని, సమాగమము జరిగిన కొద్దికాలానికిగాని భర్త చనిపోతే అలాటి యవ్వనవతికి వివాహం చేయవచ్చు. కాని బిడ్డలున్న స్త్రీకి అర్హత లేదన్నారు. గౌతముడు కూడా భర్త వున్నట్లుండి అదృశ్యమైతే కొంత కాలం వేచివుండి మరల వివాహం చేసుకోవచ్చని చెప్పాడు. బోధాయనుడు స్త్రీ రెండవ వివాహానికి కలిగిన బిడ్డలు కూడా వారసులన్నాడు.

వశిష్ఠుని ధర్మసూత్రం ప్రకారం భర్త చనిపోయినా, అతడు నపుంసకుడు, వెలివేయబడ్డ వాడు, పిచ్చివాడు అయినా భార్య మళ్లీపెళ్లి చేసుకో వచ్చు.

నారద పరాశర స్మృతులలో భర్త కనపడకుండా పోయినా, మృతుడైనా, నపుంసకుడైనా, కుల భ్రష్టుడైనా స్త్రీ మరల పెళ్లి చేసుకోవచ్చునని వుంది. అట్టి పరిస్థితులలో ఆ స్త్రీ పునర్వివాహానికి ఇష్టపడకపోతే బంధువులు ఆమెను పెళ్లి చేసు కొనేటట్లు చేయాలని నారద స్మృతిలో వుంది.

కానీ మనువు, యాజ్ఞవల్క్యుడు భర్త చనిపోయిన తర్వాత భార్య పరపురుషుని పేరుకూడా ఉచ్చరించరాదని చెప్పారు. కందమూల ఫల పుష్పాదులను తింటూ భార్య, శరీరాన్ని కృశింప చేసుకోవాలిట. అలా బ్రహ్మచర్యాన్ని గడిపిన స్త్రీ కొడుకులు లేకపోయినా స్వర్గానికి పోతుందిట! అలా వుండని స్త్రీకి ఆస్తిపై హక్కులేదు. మనోవర్తికి కూడా అర్హురాలు కాదు. అటువంటి స్త్రీని వెలి వేయాలని కొందరు స్మృతికారులు చెప్పారు.

కౌటిల్యుడు భర్త చెడ్డవాడైనా, రాజ ద్రోహియైనా, నపుంసకుడైనా, భార్యకు ప్రాణహాని కలిగించేవాడైనా భార్య మళ్లీపెళ్లి చేసుకోవచ్చు నన్నాడు!

(ఇంకా వుంది)



విక్టోరియా టాకీసు వద్ద బస్ కోసం వెయిట్ చేస్తూ నిలబడి అరగంటకు పైగానే అయింది. అన్ని నంబర్ల బస్సులు వస్తూ పోతున్నాయి గానీ అయిదో నెంబరు బస్సు మాత్రం రావడంలేదు.

దూరంగా నా కొలీగ్ వర్మ వస్తూ కనిపించాడు.

"హల్లో వర్మా ! ఇంటికేనా?" విష్ చేస్తూ అడిగాను.

"అవునోయ్" వర్మ సమాధానం.

మా వీధిలోనే వర్మవాళ్ల యిల్లు. "రావోయ్! బస్‌లో వెళ్ళిపోదాం" అన్నాను బోర్ కొడుతున్న నాకు కంపెనీ యిస్తాడు గదా అని.

"సారీ బ్రదర్! యివాళ కాస్త అర్జెంటు పనుంది. అందుకే నడిచే వెళ్తున్నాను!" అంటూ వెళ్ళిపోయాడు వర్మ.

సిటీబస్సులమీద వర్మవేసిన జోకుకి నా చుట్టు ప్రక్కలవాళ్లుగూడా నవ్వలేక నవ్వారు.

అంతలోనే రోడ్డుమీది దుమ్మునంతా రేపుకొంటూ వచ్చి ఆగింది ఐదో నెంబరు బస్సు. ముగ్గురిని మాత్రమే ఎక్కించుకొని వచ్చినంత స్పీడుగా వెళ్ళిపోయింది. ఆ బస్సు డ్రైవరుమా, కండెక్టరును తిట్టిన తిట్టు తిట్టకుండా తిడుతూ నిలబడ్డాను!

మెల్లిగా బుక్ స్టాల్ వైపుకు నడిచాను. బుక్ స్టాల్ దగ్గర నిలబడ్డ ఆమెను చూసి కనురెప్ప వేయడం మరిచాను.

తెల్లని టెరివ్ వాయిల్ చీర, తెల్లని పాలిస్టర్ లోనెక్ జాకెట్టు, మెడలో తెల్లని ముత్యాలహారం, చేతికి తెల్లరంగు బెల్టుకల రికో వాచీ, రెండో చేతికి తెలుపు సాదా గాజులు, వాలుజడలోంచి తొంగి చూస్తున్న తెల్లని గులాబీ పువ్వు — మొత్తానికి దేవతలా మెరిసిపోతోంది.

ఆమె నాలాగే ఏదయినా ఆఫీసులో జాబ్ చేస్తోందేమో ! అన్న నా ఆలోచన సరయింది

గాదన్నట్లు ఆమె చేతిలోని కాలేజీ బుక్సు చెప్పకనే చెపుతున్నాయి!

బుక్‌స్టాల్‌లో ఆమెకు కాస్త ఎదురుగా నిలబడి పత్రికలు చూడసాగాను. నా చూపులు చేతిలోని పుస్తకంమీద వున్నాయి గానీ, మనసంతా ఆమెమీదే వుంది.

అంతవరకూ తీరిగ్గా నిలబడ్డ ఆమె హటాత్తుగా పుస్తకాలందుకొని వెళ్ళిపోయింది. ఎందుకయి వుంటుందా అని వెనక్కి తిరిగిచూసిన నాకు దూరంగా అయిదోనెంబర్ బస్ వస్తూ కనిపించింది. అంత తొందరగా వూడి పడ్డ ఆ బస్‌మీద కోపం కలిగింది.

ఆ అమ్మాయి కనిపించనంత వరకూ రాని బస్‌ను తిట్టుకొంటూ నిలబడ్డాను. ఇప్పుడేమో బస్ వస్తున్నందుకు తిడుతున్నాను. నాలో నేనే నవ్వుకొంటూ బస్‌వైపుకు కదిలాను.

అతి కష్టంగా బస్‌లో నిలబడటానికి చోటు దొరికింది. బస్ కదిలింది. వెనక్కి తిరిగి చూసిన నాకు బ్లడ్‌ప్రెజర్ పెరిగినట్లనిపించింది. కారణం బస్‌స్టాప్‌లోని సుందరి సరిగ్గా నా వెనకే నిలబడి వుంది.

బస్ స్లో అయినప్పుడు, టర్న్ అవుతున్నప్పుడు ఆ అమ్మాయి శరీరం నాకు తగులుతోంది.

బస్‌కు మేకపిల్ల అడ్డురావడంతో సడన్ బ్రేకు వేసాడు డ్రైవర్. అనుకోని కుదుపుకు నామీద తూలిపడిందా అమ్మాయి. మనసులోనే ఆ డ్రైవర్‌కు థ్యాంక్సు చెప్పుకొన్నాను.

అంతలో విజయా గార్డెన్స్ రావడంతో దిగలేక దిగలేక బస్ దిగాను. సిగరెట్ తీసుకొందామని కిళ్ళీ కొట్టుకెళ్ళి సిగరెట్ తీసుకొని జేబులో చెయ్యిపెట్టిన నాకు గుండెలు ఝల్లుమన్నాయి. జేబులో వుండ వలసిన పర్సు లేదు.

బస్‌లో కండక్టరు యిచ్చిన చిల్లరను పర్సులో వుంచుకొనడం బాగా గుర్తుంది. అంటే బస్‌లోనే పర్సు పోయిందన్నమాట. నా వెనక ఆ అమ్మాయి నిలబడి వుంది. చూడటానికి ధనవంతురాలిగానే వుంది. అందులో కాలేజీ స్టూడెంటు. ఆ అమ్మాయి యీ పని చేసిందంటే నమ్మబుద్ధి కావడంలేదు. కానీ పర్సు తీయడానికి ఆ అమ్మాయికి మాత్రమే అవకాశం వుంది మరి!

పర్సులో మొత్తం నూట యాభయ్ రూపాయల దాకా వున్నాయి. ఆలోచించుకొంటూ యింటివైపు అడుగులు వేయసాగాను.

* * *

మరుసటి రోజు విక్టోరియా టాకీసు వద్ద నిలబడ్డాను. సందేహంలేదు. ఆ అమ్మాయే. ఏదో పుస్తకం చదువుకొంటూ నిలబడివుంది. పూర్తిగా రోజ్ కలర్ మేచింగ్ డ్రస్సులో వుంది. కళ్ళకు గాగుల్సున్నాయి.

అది ఆఫీసులు, కాలేజీలు వదిలే వేళ. అందుకే ఆ ప్రాంతమంతా రద్దీగా వుంది.

అంతలో బస్ రానే వచ్చింది!

తొందరగా బస్సెక్కి, కూర్చోడానికి సీటు సంపాయించాను. సీట్లన్నీ నిండిపోయాయి. కొంత మంది నిలబడ్డారు. వారి మధ్యలో ఆ అమ్మాయి

జేబుదొంగ

నిలబడివుంది. నేను కూర్చొన్న సీటుకు రెండడుగుల ముందు ఆ అమ్మాయి నిలబడి వుండటం వల్ల ఆ అమ్మాయి నాకు క్లియర్‌గా కనబడుతోంది.

బస్ బయలుదేరింది.

బస్ చేసే కుదుపులకు ఆ అమ్మాయి ముందున్న అతనిమీద పడుతోంది. అందమయిన అమ్మాయి స్పర్శకు అతను ఆనందంతో తేలిపోతున్నాడు. అలా కొంతసేపు జరిగాక ఆ అమ్మాయి చేయి అతని ప్యాంటు బ్యాక్‌పాకెట్‌లోకెళ్ళి, అతి చాకచక్యంగా ఎంతో నేర్పుగా ఆ జేబులోని పర్సును తీసుకొని జాకెట్టులోకి దోపుకొంది.

సూపర్ బజారు దగ్గర అతను ఆమె వైపు పదే పదే చూసుకొంటూ దిగిపోయాడు. అతనికింకా తెలియదు అతని పర్సు స్థానభ్రంశం జరిగిందని.

బస్సు తిరిగి బయలుదేరింది !

ఇప్పుడు ఆ అమ్మాయి ముందు ఒక సేఠ్‌జీ నిలబడి వున్నాడు. అతను మాటిమాటికీ తన జేబును తడిమి చూసుకొంటున్నాడు. దాన్నిబట్టి అతని జేబు భారీగా వుందని తెలుస్తోంది. సేఠ్‌జీ చాలా జాగ్రత్తగా వున్నాడు. ఆ అమ్మాయి మెత్తని శరీరం సేఠ్‌జీ వీపును సున్నితంగా తాకుతోంది. ఇవన్నీ పట్టించుకొనే స్థితిలో లేడు సేఠ్‌జీ!

బస్ సడన్ బ్రేకుతో ఆగడంవల్ల ముందుకు తూలి పడబోయిన సేఠ్‌జీ రెండుచేతులతో పైనున్న రాడ్‌ను పట్టుకొన్నాడు. అవకాశంకోసం ఎదురు చూస్తున్న ఆ అమ్మాయి వెంటనే సేఠ్‌జీ జేబులో చేయి వేసింది. ఆ అమ్మాయి చేయి బయటకు తీయక మునుపే సేఠ్‌జీ ఆమె చేతిని పట్టుకొన్నాడు.

వెంటనే ఆ అమ్మాయి సేఠ్‌జీ చెంపపై ఛెళ్ళున కొట్టి "బ్లడీ బాస్టర్! చెయ్యి పట్టుకొంటావా?" అని గొడవ చేసింది.

బస్‌లోని అందరూ సేఠ్‌జీనే తిట్టారు, నేను తప్ప! అందరూ ఆ అమ్మాయినే సపోర్ట్ చేయడానికి కారణం ఆమె అందంగా వుండడమే. సేఠ్‌జీ అవమానంతో తల దించుకొన్నాడు.

ఆ అమ్మాయి సమయస్ఫూర్తికి ఆమెను మెచ్చుకోకుండా వుండలేకపోయాను. మామూలుగా అయితే ఆ అమ్మాయిని పట్టుకోలేము.

ఆలోచించాను !

తళుక్కున ఓ ఆలోచన తట్టింది. మరునాడు నా ప్లాను అమలుపరచడానికి తగిన పథకం వేసుకొన్నాను.

3

సమయం ఆరు దాటింది.

సూర్యుడు డ్యూటీని ముగించి యింటికి చేరుకొంటున్నాడు. విద్యార్థులు, ఉద్యోగస్థులుగూడా తమ డ్యూటీలు ముగించుకొని తమతమ యిళ్ళకు చేరుకోవాలని ఆరాటపడుతూ బస్టాపులో రాని వెధవ బస్సులకోసం ఎదురుచూస్తున్నారు.

టైం చూసుకొన్నాను!

ఆరు యిరవై !

ఆ అమ్మాయి దూరంగా వస్తూ కనిపించగానే మనసు కుదుటపడింది. నా వెనక జేబును ఓసారి తడిమి చూసుకొన్నాను. పర్సు రెడీగా వుంది.

ఎన్నో బస్సులు వస్తున్నాయి — వెళ్తున్నాయి. కానీ ఆమె ఏ బస్సులోనూ ఎక్కడంలేదు.

దూరంగా నిలబడ్డ నా మిత్రుడు విసుగ్గా నావైపు చూసాడు. నా మిత్రుడికి కళ్ళతోనే సమాధానమిచ్చి ఆమెనే గమనించసాగాను. నా మిత్రుడు పోలీసాఫీసర్. ప్రస్తుతం నా సలహామీద మఫ్టీలో వున్నాడు.

పదిహేనవ నంబర్ బస్సు వచ్చి ఆగింది. బస్ చాలా రద్దీగా వుంది. ఆమె గబగబా బస్‌వైపు అడుగులేయడం గమనించి నా ఫ్రెండ్‌కు సైగ చేసి బస్ వైపు కదిలాను.

బస్‌లో సరిగ్గా ఆమె ముందు నిలుచున్నాను. ఆమెకు కొద్ది దూరంలో నా ఫ్రెండ్ నిలబడివున్నాడు.

బస్ కదిలింది.

అపుడపుడు ఆమె శరీరం నన్ను తాకుతోంది. నేను వెనక్కి తిరిగిచూడలేదు. కావాలనే నేను నా రెండు చేతులు పైనున్న రాడ్‌పై వుంచాను.

కొంతసేపయ్యాక ఆ అమ్మాయి నా వెనక జేబులోని పర్సును తన జాకెట్టులోకి మార్చింది. నాలో నేను నవ్వుకొన్నాను.

రెండు క్షణాల తరువాత మెల్లిగా వెనక్కి తిరిగి చూసాను. ఆమె యిబ్బందిగా అటూయిటూ కదులుతోంది. నా పర్సుకు రాసిన "దురదగుంటాకు" పని చెయ్యడం మొదలెట్టిందన్నమాట. ఆ అమ్మాయి ముఖంలో క్షణంక్షణం రంగులు మారుతున్నాయి. ఛాతీ మీద నొక్కుకొంటూ యిబ్బందిగా అటూ యిటూ కదులుతోంది.

నేను మెల్లిగా కండక్టరు వద్దకెళ్ళి నా పర్సు నెవరో కొట్టేసినట్లు చెప్పాను. కండక్టరు బస్సునాపి అందరినీ చెక్ చేయడం మొదలుపెట్టాడు.

ఆ అమ్మాయి గోకుడు భరతనాట్యంలోకి మారింది. అందరినీ చెక్ చేయడం చూసిన ఆ అమ్మాయి ముఖం పాలిపోయింది. కంగారుగా అటూ యిటూ చూస్తోంది. బహుశా పర్సును వదులుకొనే ప్రయత్నంలో వున్నట్టుంది.

నేను నా ఫ్రెండుకు సైగ చేసాను.

నా ఫ్రెండు ఆమెను సమీపించి ఆమె జాకెట్టులోని పర్సును బయటికి లాగాడు. ఆమె కోపంగా ఏదో అనబోయింది. కానీ — నా ఫ్రెండ్ చేతిలోని ఐడెంటిటీ కార్డును చూసి గతుక్కుమంది.

ఆమె దురద ఎక్కువయింది. ఆమె అవస్థను చూసి బస్‌లోని వారందరూ చిన్నగా నవ్వుకొంటున్నారు. అవమానంతో తలదించుకొని గోక్కుంటూనే ఇన్‌స్పెక్టర్ వెంట నడిచిందా అమ్మాయి.


అంత అందమయిన అమ్మాయిని పట్టిచ్చినందుకు ఒకవైపు బాధగా వున్నా — ఇక ముందు ఆ అమ్మాయి వల్ల నాలాంటి సోదరులకు ఆర్థిక నష్టం వుండనందుకు సంతోషంగా వుంది.

అంతలో నా స్టాపింగ్ వచ్చింది.

దిగి వెళ్తూ యథాలాపంగా ఫ్రంట్ జేబులో చేయిపెట్టుకొన్న నాకు షాక్ తగిలినట్లయింది. ఫ్రంటు జేబులో వుండవలసిన నిజమైన పర్సు లేదు మరి!?!

★

వేడి మీ శక్తిని పిండి పీల్చేస్తున్నప్పుడు...



ఇది మీరు నమ్మిన గ్లాక్సోజ్-డి యొక్క కొత్త పేరు


గ్లూకోన్-డి ⓣ తీసుకోండి


అదనపు శక్తి కోసం—అలా మీకు కావలసినప్పుడల్లా.

అలసట కలిగించడంలో వేడిని మించిందిలేదు. అలా వేడి వాతావరణంలో పనిచేస్తున్నప్పుడు అలసట, దాంతో పాటే నీరసం వచ్చేస్తుంది. అప్పుడే మీకు కావాలి ఉత్సాహాన్నిచ్చే, చల్లదనాన్నిచ్చే గ్లూకోన్-డి. అది మీకు అదనపు శక్తిని ఇస్తుంది. అలా మీకు కావలసినప్పుడు.

గ్లూకోన్–డి, లక్షలాది మంది 30 ఏళ్ళుగా విశ్వసిస్తూ వస్తున్న గ్లాక్సోజ్-డికి కొత్త పేరు. పళ్ళరసం, పాలు, టీ, కాఫీ, నీళ్ళు—దేనిలోనైన అలా దాన్ని కలుపుకు తాగండి లేక దేనితో కలపకుండా అలాగే తాగండి. శక్తి అలా ఉరకలు వేస్తూవచ్చే అనుభూతిని పొందండి.

గ్లూకోన్-డి మీ కుటుంబంలో నివారందరి కోసం. పనుల్లోనూ, ఆటల్లోను వారికి చురుకుదనం కోసం. గ్లూకోన్-డి—అందరికీ పరిచయమున్న అదే పచ్చ ప్యాక్‌లో వస్తుంది.





విటమిన్ డి, కాల్షియం ఫాస్ఫేట్‌తో బలపరచబడిన అసలైన గ్లూకోజ్ పౌడర్ – గ్లాక్సో సమర్పణ

HTB-GLL-6591-TG

(గత సంచిక తరువాయి)



[ఇంకా ఉంది]



ఊటికుండలు

వి. యస్. చెన్నూరి

నేను గుమ్మంలో అడుగు పెట్టానో లేదో లోపల్నుండి బాబాయిగారి కేకలు గట్టిగా వినిపిస్తున్నయ్.

బాబాయిగారికి ఎప్పుడోతప్ప కోపం రాదు. వస్తేమాత్రం ఇల్లుపీకి పందిరి వేశారన్న మాటే. ఆయన కంత కోపం తెప్పించిన విషయమేమిటో అర్థంకాక గుమ్మంలోనే ఆగిపొయ్యాను.

బాబాయి నా రాకను గమనించారు కాబోలు, గిరుక్కున వెనక్కితిరిగి, ''రావోయ్‌రా! అక్కడే ఆగిపొయ్యావేం? లోపలికి వచ్చి నీ ముద్దుల చెల్లాయి చేసిన నిర్వాకం కాస్తవిని నువ్వూ ఆనందిద్దువు గాని'' అన్నారు గొంతుక తగ్గించి, ఆవేశాన్ని అతిప్రయత్నంమీద అణుచుకుంటూ.

అసలు ఏంజరిగిందో అర్థంకాక అడుగు ముందుకి వేసి లోపలికి చేరుకున్నాను. పిన్ని మంచంలో కూలబడి, పమిటచెంగుతో కళ్ళు తుడుచుకుంటూ, కూతుర్ని ఓదారుస్తోంది. చెల్లాయి తల్లి వొడిలో ముఖం దాచుకుని వెక్కి వెక్కి ఏడుస్తోంది. ఎవరూ జరిగిన దేమిటో చెప్పే స్థితిలో లేరు.

చివరికి బాబాయే తన ఆవేశాన్ని పూర్తిగా దిగమింగి, బరువుగా నిట్టూర్చి, తనతో లోపలికి రమ్మన్నట్టు నాకేసి తలూపి, తన ప్రైవేట్ రూముకేసి దారి తీశారు.

బాబాయి ఓ కుర్చీలో కూలబడి, నన్నూ కూచోమన్నట్టు పక్కనున్న కుర్చీ వేసి తలూపాడు. కిమ్మనకుండా కుర్చీలో కూలబడ్డాను.

ఒక్క నిమిషంపాటు మా యిద్దరిమధ్య భయంకర నిశ్శబ్దం!

బాబాయి ఏదో చెప్పడానికి ప్రయత్నిస్తున్నాడు. గొంతు పెగలడంలేదు. నా గుండె వేగంగా కొట్టుకుంటోంది.

''సరస్వతి యింతపని చేస్తుందనుకోలేదు'' అన్నారు బాబాయి అతి ప్రయత్నం మీద ''ఈ రహస్యం బైట పడిందంటే మన పరువూ ప్రతిష్ఠ మంట గలిసినట్టే!''

నేను మాట్లాడలేదు. అయోమయంగా వుంది. అసలు విషయమేమిటో చెప్పమని నిలదీసి ప్రశ్నించే ధైర్యం లేదు నాకు.

''సరస్వతి నెల తప్పిందట!''

నా తల మీద పిడుగు పడ్డట్టయింది. ఒక్కక్షణం బుర్ర పనిచెయ్యడం మానివేసింది.

సరస్వతికి పదహారేళ్ళ వయసులోనే పెళ్ళి చేశారు బాబాయి. దాని కర్మకాలి ఏడు తిరక్కముందే 'అతగాడు' కాస్తా హరీ మన్నాడు.

బ్బుచేసి. నలుగురు పెద్దలూ చేరి సరస్వతి నుదుటి కుంకుమ చెరిపేశారు. గాజులు పగుల గొట్టారు — పూలు పెట్టుకోవద్దని శాసించారు.

ఈ హటాత్ పరిణామంతో సరస్వతి మానసికంగా దెబ్బతిన్నది. ఎప్పుడూ హుషారుగా నవ్వుతూ తుళ్ళుతూ తిరిగే సరస్వతిలో ఏదో నిర్లిప్తత చోటు చేసుకుంది. ఎప్పుడూ ఏదో ఆలోచిస్తూ విరాగినిలా కనిపించేది. ఒక్కసారిగా దాని వయసు మరో ముప్పయ్యేళ్ళు పెరిగి నట్టయింది. తల దువ్వుకోవాలన్నా మంచి బట్టలు కట్టుకోవాలన్నా దానికి మనస్కరించేది కాదు. తన గది వొదలి బైటికి వచ్చేది కాదు. మగ గొంతుక వింటేచాలు, దెబ్బతిన్న లేడిపిల్లలా బెదిరి, పారిపోయి ఏ మూలనో నక్కేది. కనీసం వీధి గుమ్మంకేసి చూడ్డానికి సైతం సాహసించేది కాదు. తల్లితో సైతం గొంతెత్తి మాట్లాడేది కాదు. సరస్వతి స్వతహాగా అట్టే ధైర్యవంతురాలు కాదు. ఈ సాంఘిక కట్టుబాట్లూ, ఆంక్షలూ, సాంప్రదాయాలూ ఆమెను మరింత పిరికిదాన్ని చేసినయ్. అలాంటి సరస్వతి 'తప్పటడుగు' వేసిందంటే ఎందుకో నమ్మ బుద్ధి కాలేదు.

ఓటి కుండలు

"వాడెవడో తెలిస్తే నయానో భయానో వాడికి అంటగట్టి చేతులు దులుపుకోవచ్చు. అడిగితే చెప్పదు. ఆ ప్రసక్తి తెస్తే చాలు బావురు మంటుంది. అసలే దానికి అభిమానం జాస్తి. ఎప్పుడు, ఏ క్షణాన, ఏం అఘాయిత్యం చేస్తుందోనని భయంగా వుంది!" బాబాయి కర్చీఫ్‌తో కళ్ళు తుడుచుకున్నారు.

తండ్రిగా బాబాయి పడుతున్న మనోవేదన నాకు అర్థం కాకపోలేదు. కాని నాకాయన పట్ల సానుభూతి కలగలేదు సరికదా అసహ్యమేసింది.

ఈ అనర్థానికి కారణభూతుడు బాబాయే.

సరస్వతికిప్పుడు ఇరవైయేళ్ళు కూడా నిండలేదు. సన్నగా, పొడుగ్గా బంగారు బొమ్మలా వుంటుంది. చెంపకి చేరడేసికళ్ళు, కొనతేరిన ముక్కు, ధనుస్సులా వొంగిన పెదాలుసాక్షాత్తు బాపూబొమ్మలాగుంటుంది. అందానికి తోడు వినయవిధేయతలూ, తెలివి తేటలూ కూడా వున్నయ్. ఆధునిక భావాలు గల యువకుడెవడైనా సరే, ఆమెను మళ్ళీ పెళ్ళి చేసుకునేందుకు వెనుకాడడు.

ఈ విషయమే నే నోసారి బాబాయితో అన్నాను. వెంటనే ఆయన నామీద విరుచుక పడ్డారు.

"మనది సాంప్రదాయమైన కుటుంబం. ఇలాంటివి మన ఇంటా వొంటా లేవు. తర తరాలుగా వస్తున్న మన వంశ పరువు ప్రతిష్టలు యిలా గంగపాల్జెయ్యడం నాకిష్టంలేదు. మరెప్పుడూ యిలాంటి ప్రసక్తి నా దగ్గర తీసుకు రాకు!" అన్నారు.

ఆ నాడు అలా అన్న వ్యక్తేనా యీ నాడు ఇలా అంటున్నది ?

కొందరు పీకలమీదికి వస్తేతప్ప దేన్ని గురించీ ఆలోచించరు. ముందుగా తీసుకోవలసిన జాగ్రత్తలు తీసుకోరు. చేతులుకాలాక ఆకులుపట్టేవాళ్ళంటే నాకు పరమ అసహ్యం.

"వాడు ఫలానా అని తెలిసినంత మాత్రాన మనకు వొరిగేదేమిటి? వాడి పెళ్ళికి వొప్పుకో వద్దూ? నాకేమీ తెలీదు పొమ్మంటే మనం చేసేదేమిటి?" అన్నాను.

బాబాయి ఒక్క క్షణం ఆగి తలూపి, "నిజమే, మనబిడ్డ అల్లరిపాలు గావడమేగాని, మనకి వొరిగేదేమీలేదు" అన్నారు నిస్పృహగా.

మా యిద్దరిమధ్య మరో నిమిషం నిశ్శబ్దంగా గడిచిపోయింది.

"మీ మిత్రుల్లో ఎవరైనా ముందు కొస్తారేమో విచారించు. సాధ్యమయినంత త్వరలోనే ఆ మూడు ముళ్ళూ వేయించాలి. అలస్యం జరిగితే రహస్యంకాస్తా బైటికి పొక్కవచ్చు!" బాబాయి గొంతుకలో భయాందోళనలు స్పష్టంగా ప్రతిధ్వనించాయి.

నాకు నవ్వాలో ఏడవాలో తోచలేదు.

ఒకేఒక్క సంఘటనతో బాబాయి పూర్తిగా మారిపొయ్యారు. ఇంతకాలం తాను మన స్ఫూర్తిగా నమ్ముతూ వచ్చిన సత్సాంప్రదాయాన్నీ, సనాతనధర్మాన్నీ మంటగలిపి, విధవా వివాహాన్ని తన చేజేతులా చెయ్యడానికి సంసిద్ధులవుతున్నారు. విధవావివాహాల ప్రసక్తి తెస్తేనే అగ్గిలోవేసిన గుగ్గిలంలా భగ్గుమనే బాబాయి, ఇంతగా మారిపొయ్యారంటే కారణం స్వార్థం! పూర్వాచార పరాయణుల దృష్టిలో తాను ఓ కులభ్రష్టుడుగా దిగజారి పోయినా, సంఘ సంస్కారంపట్ల ఆసక్తిగల ఆధునికుల దృష్టిలో కనీసం ఓ చిన్నసైజు సంఘసంస్కర్తగా పేరుప్రతిష్టలు తెచ్చుకో వచ్చన్న ఆశకాబోలు! ఎంత స్వార్థం! ఏ ఎండ కాగొడుగు పట్టడం, సమయాను కూలంగా ప్లేటు ఫిరాయించడం లాంటి 'ఘన' కార్యాలనే లౌక్యం అంటారు! స్వార్థానికి మారుపేరు లౌక్యం! మానవుడు ఎంత స్వార్థపరుడు!

నాకెందుకో బాబాయిమీద దెబ్బతీయా లనిపించింది.

"పెళ్ళంటే క్షణాలమీద జరిగే పనికాదు. పైగా యిలాంటి రహస్యాలు దాస్తే దాగేవి కావు. ముందు జాగ్రత్త లేకపోవడం మన అవివేకం. చేజేతులా చేసుకున్నవి మనం అనుభవించక తప్పదు!"

బాబాయి బిక్కమొహం పెట్టారు. ఆయన ముఖంలో దైన్యం కొట్టొచ్చినట్టు కనిపించింది. కళ్ళల్లో నీళ్ళుకూడా తిరిగాయి. అంత అనుభవజ్ఞుడు అలా నీరుగారిపోవడం చూచేసరికి నాకు జాలేసింది.

"అయినా ప్రయత్నిస్తాను. నా శాయ శక్తులా ప్రయత్నిస్తాను. సరస్వతిని జాగ్రత్తగా చూచుకోండి! రహస్యం బైటికి పొక్కకుండా జాగ్రత్త పడండి!" అన్నాను.

పాపం బాబాయికి కాస్త ధైర్యంచిక్కింది కాబోలు. బరువుగా ఓ నిట్టూర్పు విడిచి, "అలాగే" అన్నట్టు తలూపారు.

సాయంత్రం ఆరయింది.

ఊరిబయట ప్లేగ్రౌండు పక్కనున్న పబ్లిక్ పార్కులోకి మిత్రులందరూ ఒక్కొక్కరుగా చేరుకుంటున్నారు. బొగడచెట్టు క్రింద సిమెంటు బెంచీలమీదా, పచ్చని తివాచీ లాంటి పచ్చికమీదా బైటాయిస్తున్నారు.

. అక్కడ చేరిన నా మిత్రుల్లో కొందరు నాటకాల్లో వేషాలువేసే కళాకారులు, కొందరు వేదికలెక్కి ఎలాంటి విషయం మీదయినా గంటలతరబడి మాట్లాడగల మహావక్తలు, మరికొందరు పత్రికలకి కథలూ, వ్యాసాలు గుప్పించే మహారచయితలు. దాదాపు అందరూ డిగ్రీలు పుచ్చుకున్నవాళ్ళే. సాంఘిక సంస్కరణలపట్ల ఆసక్తి కనపరిచే ఆధునిక భావాలుగల యువకులు. ఒకరో ఇద్దరో తప్ప అందరూ అవివాహితులే. బుద్ధావతారం లాంటి శ్రీమంతుల అనుంగుబిడ్డలు ఇద్దరో ముగ్గురో తప్ప అందరూ తమ కాళ్ళమీద తాము నిలబడగల శక్తిసామర్ధ్యాలు గలవాళ్ళు. కొందరు ఉద్యోగాలు వెలగబెడుతూంటే, మరి కొందరు వ్యాపారంలో గడిస్తున్నారు. స్వతంత్ర భావాలుగల వ్యక్తులు.

నేను సిమెంటు బెంచీమీద నిల్చుని "డియర్ ఫ్రెండ్స్! నేనిప్పుడు మీకో శుభ వార్త వినిపించబోతున్నాను" అన్నాను.

చెల్లాచెదురుగావున్న మిత్రులందరూ నా చుట్టూ మూగారు. ఒక్కసారి అక్కడ గుమి గూడిన మిత్రులందరికేసీ కలయజూచాను. ఒక్క బుద్ధావతారం తప్ప మిత్రులందరూ హాజరైనట్టే. నేనేర్పాటుచేసిన యీ సమావేశానికి బుద్ధావతారం రాకపోయినా ఫరవా లేదు. కాని వాడు రాకపోతే యీ సమావేశం పూర్తయినట్టు వుండదు.


వాడు మా చర్చల్లో ఎప్పుడూ పాల్గొనే వాడు కాదు. కాని ప్రతి సమావేశానికి తప్పకుండా హాజరవుతాడు. మెజారిటీ తీసుకున్న నిర్ణయాన్ని తు. చ. తప్పకుండా పాటిస్తాడు. సభమధ్య నిండుగా కూలబడి మేము మా చర్చల్లో మునిగి తేలుతూవుంటే, వాడు ఎక్కడో సూన్యంలోకి చూస్తూ వుండేవాడు. లేదా కూచునే గుర్రుపెట్టి నిద్రపొయ్యేవాడు.

వాడిపేరు శేషావతారం. కాని మిత్రులందరూ వాడ్ని బుద్ధావతారం అని ముద్దుగా పిలుచుకుంటారు. వాడికి ఏ విషయం మీదయినా సొంత అభిప్రాయాలంటూ వుండవనీ, సొంత బుర్రతో ఆలోచించే అలవాటు వాడికి లేదనీ, అసలు వాడి బుర్రలో వున్నది బంకమన్నేననీ అందరూ అనుకుంటూ వుంటారు.

వాడిది ఆరడుగుల నిండు విగ్రహం. కండలు తిరిగిన శరీరం. ఒక్క ఆటల్లోతప్ప వాడు ఎందులోనూ ఆసక్తి చూపేవాడుకాదు. కాని స్నేహపాత్రుడు. స్నేహానికి చాలా విలువ నిచ్చేవాడు. వాడి అండదండలు లేకపోతే మేము ఏ రంగంలోనూ ముందుకి వెళ్ళలేము. ధైర్యసాహసాల్లో వాడికి వాడేసాటి. అడుగు ముందుకివేస్తే వెనక్కి తియ్యడం వాడికి అలవాటు లేదు. వాడిది ఎప్పుడూ ముందు చూపే.

అందుచేత వాడులేని యీ సమావేశం వుప్పులేని పప్పులాంటిది.

నేనిలా ఆలోచిస్తూవేవున్నాను. వాడెక్క



ఓటి కుండలు

డ్నించో గాలిదుమారంలా దూసుకు వచ్చేస్తున్నాడు. తెల్లనిక్కర్లో తెల్లబనీను టక్‌చేసి, చేతిలోని టెన్నిస్ రాకెట్‌ను గాల్లో వూపేసుకుంటూ, పద్మవ్యూహాన్ని ఛేదించిన అభిమన్యుడిలా నాముందు నిల్చున్న మిత్రుల మధ్యలోంచి నాముందు ప్రత్యక్షమయ్యాడు.

"సారీ బ్రదర్! ఆలస్యమైపోయింది!" క్షమాపణ చెప్పుకున్నాడు, చెంపలమీదుగా క్రిందికి జారుతున్న చెమట బిందువుల్ని కర్చీఫ్‌తో తుడుచుకుంటూ.

నేను గొంతు సవరించుకున్నాను

"మా బాబాయినీ ఆయన కుమార్తె సరస్వతినీ మీరెరుగుదురు. సరస్వతి పెళ్ళి విషయమై మా బాబాయి మనసు మార్చడానికి నేనెంతగా ప్రయత్నిస్తున్నానో కూడా మీకు తెలుసు!"

"అవును. తెలీకేం?"

"ఇంతకాలానికి నా ప్రయత్నం ఫలించింది!"

"ఏమిటీ? మీ బాబాయి మీ చెల్లాయి 'మళ్ళీ పెళ్ళి'కి వొప్పుకున్నారా?" ఎవరో ప్రశ్నించారు

"అవును, వొప్పుకున్నారు"

"అచీవ్‌మెంట్! - ఇటీజ్ - ఎ - గ్రేట్ సక్సెస్!" ఎవరో అభినందించారు పెద్దగా గొంతెత్తి.

"నో! ఆయన 'ఋూ పెళ్ళి'కి వొప్పుకున్నంతమాత్రాన నా ప్రయత్నం నూటికి నూరుపాళ్ళు ఫలించినట్టు కాదు సరస్వతికి పెళ్ళి జరిగిపోవాలి! సాధ్యమయినంత త్వరలోనే ఋూ పెళ్ళికాస్తా అయిందనిపించాలి! అప్పటికిగాని నా ప్రయత్నం ఫలించినట్టుకాదు. ఈ నెలలోనే మంచి ముహూర్తాలున్నాయట. మీలో ఎవరైనా ముందుకివస్తే..." మాట పూర్తి చెయ్యకుండానే మిత్రబృందంకేసి దృష్టి సారించాను.

ఎవరూ మాట్లాడలేదు. ఎవరి ముఖంలోనూ ఇంతక్రితం వున్న హుషారు కనిపించలేదు. ఒకరిముఖాలొకరు చూచుకోవడమే తప్ప ఎవరూ నోరు కదపలేదు.

"అంత తొందరెందుకో?" ఎవరో ప్రశ్నించారు.

"అవును. ఇంతకాలంగాలేని తొందర యిప్పుడెందుకొచ్చిందని మీరడగడంలో అర్థం

లేకపోలేదు. అసలు నేనెందుకింత తొందర పడుతున్నానో చెప్పవలసిన బాధ్యత నా మీదుంది. చెబుతున్నాను!'' గొంతు సవరించుకుని చెప్పడం మొదలెట్టాను. ''మాబాబాయి ఎంత ఛాందసుడో మీకు తెలీందికాదు. ఆయన మనసుమార్చడానికి మూడేళ్ళపాటు నేనెంతగా ప్రయత్నించానో మీ అందరికీ తెలుసు.ఆలస్యం జరిగితే ఆయన మనసు మారిపోవచ్చు. మొగుడు చచ్చినదానికి మళ్ళీ పెళ్ళేమిటి—నాన్సెన్స్! అని ఎదురు తిరగవచ్చు అప్పుడు నా ప్రయత్నం మళ్ళీ మొదటికొస్తుంది. ఇంతకాలంగా నేను చేసిన ప్రయత్నమంతా వృధాఅవుతుంది. అందుకని ఈ పెళ్ళి సాధ్యమయినంత త్వరలో జరిగిపోవాలని నా అభిమతం!!'

''కరెక్ట్! యూ ఆర్ సెంటుపర్సెంట్ కరెక్ట్!'' ఎవరో నా వాదాన్ని బలపరిచారు.

రెండు మూడు నిముషాలు గడిచిపోయినయ్ కాని నా అభ్యర్థనకు జవాబు మాత్రం లభించలేదు.

'అందరూ ఆదర్శాలను వల్లించేవాళ్ళే. సాంఘికసంస్కరణల్ని గురించీ, విధవావివాహాల గురించీ వేదికలెక్కి అనర్గళంగా ఉపన్యసించేవాళ్ళే నాటకాలద్వారా ప్రజల్ని వుద్బోధించేవాళ్ళు, రచనలద్వారా పాఠకుల్ని వుత్తేజితుల్ని చేసేవాళ్ళు. అవకాశం ఎదురైనప్పుడు అడుగు ముందుకి వెయ్యరేం? ఆదర్శాలు కేవలం ప్రజలముందు వల్లించడానికేనా ? ఆచరించడానిక్కాదా ? వీళ్ల మాటలన్నీ నీటిమూటలేనా ? వల్లించే ఆదర్శాలన్నీ వొట్టి బూటకాలేనా ? ఇంత మందిలో కనీసం ఒక్కడికి, తలెత్తి నా కళ్ళల్లోకి చూడగల ధైర్యం లేకపోయిందేం ?' ఆలోచిస్తున్నాను.

''ఆమె కిష్టమైతే నేను తయారుగా వున్నాను'' పలికిందో గంభీర స్వరం !

అందరి దృష్టీ అతనికేసి మళ్ళింది. అందరి కళ్ళూ ఆశ్చర్యంతో విప్పారినయ్. ఆ క్షణంలో అతడు నా కళ్ళకి బుద్ధావతారం లాంటి శేషావతారం లా కనిపించలేదు — రాతి గుట్టల మధ్య నిల్చున్న మేరుపర్వతంలా కనిపించాడు.

కంచుమోగినట్టు కనకంబు మోగునా ? నిండు కుండ తొణకదు ! స్టిల్ వాటర్స్ రన్ డీప్ !

''ఛీర్సటు మిస్టర్ శేషావతారం !'' మిత్ర బృందంలోంచి కేకలు.

''మై హార్ట్ కంగ్రాచులేషన్స్ టు మిస్టర్ శేషావతారం ! ఐ రియల్లీ ఎప్రిషియేట్ హిస్ బోల్డ్ స్టెప్ !'' నేను నా హృదయపూర్వక అభినందనలు తెలుపుకున్నాను.

నా ప్రయత్నం ఫలించి నందుకు నాకెంతో సంతోషంగా వుంది.

* * *

శేషావతారానికి సొంత బుర్రతో ఆలోచించడం చేతకాదని మా మిత్రబృందం యొక్క అభిమతం అయితే కావచ్చు. కాని అతడు తీసుకున్న ఈ నిర్ణయం మాత్రం అనాలోచితంగా తీసుకున్నదిగా నాకు అనిపించడంలేదు.

శేషావతారం మా సరస్వతిని చిన్నప్పటి నుండీ ఎరుగును. దాని అందచందాలే గాదు గుణగణాలు సైతం వాడికి తెలియనివి కావు. ఆ యిద్దరివీ పక్క పక్క ఇళ్లు కావు కాని వాళ్ల యింటి పెరడూ వీళ్ల యింటి పెరడూ కలిసే వుంటాయి. అంటే ఆ రెండింటినీ ఓ చిన్న మదురు గోడ వేరు చేస్తూ వుంటుంది. బాబాయిగారి యిల్లు పడమటి వీధిలో పడమటి ముఖంగానూ, శేషావతారం యిల్లు తూర్పు వీధిలో తూర్పు ముఖంగానూ వుంటాయి. అప్పుడప్పుడూ మా పిన్నిగారూ, శేషావతారం తల్లిగారూ పెరట్లోని మదురు గోడ దగ్గర నిల్చుని లోకాభి రామాయణం మాట్లాడుకోవడం గూడా కద్దు.

ఇకపోతే యీ పెళ్లికి అతగాడి తలిదండ్రులు వొప్పుకోరన్న అనుమానం గూడా లేదు. శేషావతారం ఆ తలి దండ్రులికి ఒక్కగానొక్క కొడుకు. అతని అభీష్టానికి వాళ్ళు అడ్డురారు. శేషావతారం తాతగారు బోలెడు ఆస్తి సంపాయించిపెట్టి పొయ్యారు. శేషావతారం తండ్రిగారు దాన్ని రెట్టింపు చేశారేగాని ఖర్చుపెట్టలేదు. ఈ ఆస్థి అంతటికీ ఏకైక వారసుడు శేషావతారం.అందుచేత శేషావతారం చిన్నప్పటి నుండీ అల్లారుముద్దుగానే పెరిగాడు. అతని మాటలకి ఆ యింట్లో అడ్డులేదు. పైగా అతని పట్టు భల్లూకపు పట్టని ఆ తలిదండ్రులికి బాగా తెలుసు. పైగా శేషావతారం ఏ పని చెయ్యదలచుకున్నా ధైర్యంగా ముందుకి వెళ్లడమే గాని వెనుకంజ వెయ్యడం అలవాటు లేదు.

అందుచేత అతగాడి నిర్ణయాన్ని విన్నప్పటి నుండి నాకు బెంగ పట్టుకుంది. సరస్వతి నా కెంత దగ్గరో శేషావతారం కూడా నాకంత కావలసిన వాడు. మేమిద్దరం బాల్య స్నేహితులం. వాడికి అన్యాయం జరిగితే నేను సహించలేను. నా చెల్లెలి క్షేమం కోసం నా స్నేహితుడికి అన్యాయం చెయ్యాలంటే నా మనసు వొప్పుకోవడంలేదు. ఈ సమస్య నాకు తెగని సమస్యగానే తయారైంది. ఎంత ఆలోచించినా యీ సమస్యకు సవ్యమయిన పరిష్కారం దొరకలేదు.

చివరికి యీ రహస్యాన్ని శేషావతారానికి తెలియపరిచి వాడి నిర్ణయాన్ని మార్చడానికే నిశ్చయించు కున్నాను.

నేను స్నానపానాదులు ముగించుకుని శేషావతారం ఇంటి వద్దకి చేరుకునేసరికి



రాత్రి తొమ్మిది దాటింది. పని పిల్ల పార్వతి కాంపౌండు గేటు దగ్గర ఎదురైంది. నా గుండె దడ దడ లాడింది. పార్వతి మా బాబాయి ఇంట్లోకూడా పాచిపని చేస్తూంది. ఈ యింటి విషయాలు ఆ యింటికీ ఆ యింటి విషయాలు యీ ఇంటికీ చేర వెయ్యడంలో యిలాంటి మనుషులు స్థానిక వార్తా పత్రికల్లా పని చేస్తారు. శేషావతారం మా మిత్ర బృందం సమక్షంలో ప్రకటించిన నిర్ణయం యీ పాటికి మా బాబాయి చెవిదాకా వెళ్లి వుంటుంది. శేషావతారం మళ్లీ తన నిర్ణయాన్ని మార్చుకున్నాడని తెలిస్తే, దానికి కారకుణ్ని నేనేనని బాబాయి నన్ను అనుమానించవచ్చు. ఈ వేళప్పుడు నేను శేషావతారాన్ని కలుసుకోబోతున్న విషయం పార్వతి బాబాయికి తప్పకుండా చేరవేస్తుంది. ఇప్పుడేమిటి చెయ్యడం ?

ఒక్కక్షణం తటాపటాయించి అడుగు ముందుకే వేశాను.

నేను మేడమీదికి చేరుకునేసరికి శేషావతారం గది తలుపులు బార్లా తెరిచివున్నయ్. లోపల దీపం వెలుగుతోంది. శేషావతారం నైట్ గౌను ధరించి, కాళ్లు రెండూ టీపాయ్ మీదికి బార చాచి, సోఫాలో జారగిలపడి, సిగరెట్టు కాలుస్తూ స్పోర్ట్సు మేగజైన్ కాగితాలు తిరగేస్తున్నాడు. నన్ను చూడగానే, "కమిన్ మై బోయ్! కమిన్ !" అంటూ టీపాయ్ మీంచి కాళ్లు తీసి, చేతనున్న మేగజైన్‌ను టీపాయ్ మీదకి విసిరి సర్ది కూచున్నాడు.

నేను వాడి కెదురుగా మరో సోఫాలో కూచోగానే "కమాన్, హావిట్ !" అంటూ

ఓ టి కు ం డ లు

టీపాయ్ మీదున్న సిగరెట్టు పాకెట్టుని అగ్గిపెట్టెని ముందుకి తోశాడు.

నేను సిగరెట్టు వెలిగించుకుని గట్టిగా ఓ దమ్ము లాగి గాల్లోకి వదలుతూ "నీతో మాట్లాడాలి" అన్నాను.

'ఏమిటో అది ?' అన్నట్టు క్వొశ్చెన్ మార్కు ముఖం పెట్టాడు శేషావతారం.

"సరస్వతి పెళ్లి విషయం !" అన్నాను ముక్తసరిగా.

"చెప్పానుగా ! నేను తయారుగానే వున్నాను—సరస్వతి అంగీకారం కూడా తీసుకోవాలిగా ?" అన్నాడు.

"సరస్వతికేం ? తప్పకుండా అంగీకరిస్తుంది. నీ విషయమే నేను తేల్చుకోవాలి ! —నీవు బాగా ఆలోచించుకునే యీ నిర్ణయానికి వచ్చావా ?"

శేషావతారం నవ్వాడు "అనుకున్న పని చేసెయ్యడమే గాని ఆలోచిస్తూ కూచోవడం నాకు చేతకాదు. ఈ విషయం మీ కందరికీ తెలుసు !" అన్నాడు.

"అది కాదు" విషయం ఎలా చెప్పాలో తోచక నసిగాను. "నీకో రహస్యం చెప్పాలి !"

"ఏమిటో అది ?"

"సరస్వతి యిప్పుడు వొట్టి మనిషి కాదు" గొంతు తగ్గించాను.

"అంటే ?" శేషావతారానికి అర్థం కాలేదు.

"నెల తప్పింది !"

"ఓష్ అంతేనా? ఇంకేమో అనుకున్నాను" తేలిగ్గా వూపిరి పీల్చి చేతనున్న సిగరెట్టు పీకని ఆష్‌ట్రేలో నొక్కేశాడు.

"ఇప్పుడుచెప్పు ! నువ్వు సరస్వతిని చేసుకునేందుకు సిద్ధంగానే వున్నావా ?"

శేషావతారం నాకేసి చిత్రంగా చూసి పకపకా నవ్వేశాడు. "సరస్వతి నెల తప్పినంత మాత్రాన నా నిర్ణయం ఎందుకు మార్చుకోవాలి ? సరస్వతి కన్యకాదు. వయసులో వున్న విధవ. అలాంటి మనిషి కాలు జారడం ఆశ్చర్య పడాలిసిన విషయమేమీ కాదు" అన్నాడు.

నాకు మతి పోయింది. శేషావతారం యీ విషయాన్ని ఇంత తేలిగ్గా తీసుకుంటాడనుకోలేదు.

"అది కాదురా ! సరస్వతి రేపు కంటుందనుకో ! ఆ బిడ్డని నువ్వు నీ సంతానంగా స్వీకరించగలవా ?" అని ప్రశ్నించాను.

"ఏం ? ఎందుకు స్వీకరించను ? సరస్వతి నాదయితే, ఆమె కన్నబిడ్డ నాది కాదా ? కుంతి కన్న ఐదుగుర్నీ తన కన్న కొడుకుల్లా స్వీకరించలేదా పాండురాజు ?"

నా బుర్ర మరోసారి గిర్రున తిరిగింది.

ఎక్కడి కెక్కడ ముడి పెట్టాడు ? ఈ మాట అనడానికి ఎంత సంస్కారం కావాలి ! — ఎంత విశాల హృదయం కావాలి ! — ఎన్ని గుండెలుండాలి ! — ఇంత నిశితంగా ఆలోచించగల శేషావతారం మా మిత్రబృందం దృష్టిలో బుద్ధావతారమా ?

కొందరు అడ్డమైన సమస్యల నన్నింటినీ నెత్తిన వేసుకుని తెగ ఆలోచిస్తారు. తాము వాటిని ఆచరణలో పెట్టినా — పెట్టక పోయినా నలుగురిచేతా ఆలోచనాపరులుగా

గుర్తింప బడడానికి, తమ ఆలోచనల్ని మాటల్లోకి మార్చి నలుగురి నెత్తినా రుద్ద డానికి ప్రయత్నిస్తారు. మరికొందరు అత్యవసరమైతేతప్ప ఆలోచించరు. తమ ఆలోచనల్ని రహీమని ఆచరణలో పెట్టేసి అందర్నీ ఆశ్చర్యచకితుల్ని చేస్తారు. వీళ్లు ఎప్పుడోతప్ప బైట పడరు. వీళ్లకి ఎవరి మెప్పూ అవసరం లేదు. ఈ రెండవ శ్రేణికి చెందినవాడే శేషావతారం! —

వాడ్ని ఎలా అభినందించాలో తేలీక అమాంతం కౌగలించేసుకుని "ఒరేయ్ శేషూ! నువ్వు మా లాంటి సగటు మనిషివి కావురా. మా కంటే ఎంతో ఎత్తుకి ఎదిగిపొయ్యావు సుమా!" అన్నాను.

"ఒరేయ్! నన్ను మరీ అంత ఎత్తుకి ఎత్తేయకు, అక్కడ్నించి జారితే నడుము విరగ్గలదు!" అంటూ నవ్వేశాడు శేషావతారం.

* * *

మరుసటిరోజు ఉదయం తొమ్మిదింటి కల్లా స్నానపానాదులు ముగించుకుని బాబాయి గారింటికి బయలుదేరాను.

శేషావతారం సరస్వతిని చేసుకునేందుకు ముందు కొచ్చాడనీ, వాడి తలిదండ్రులు కూడా యీ పెళ్లికి సుముఖంగానే వున్నారనీ అప్పటికే వీధంతా పాక్కిపోయింది.

నేను బాబాయి యింటికి వెళ్లేసరికి బాబాయే స్వయంగా ఎదురొచ్చి నన్ను లోపలికి ఆహ్వానించారు. అప్పటికే యీ వార్త ఆయన చెవిదాకా వెళ్లి వుంటుంది. చాలా హుషారుగా కనిపించారు. నా గొంతుక వినగానే పిన్ని కూడా నవ్వుతూ ఎదురొచ్చింది. సరస్వతి మాత్రం సిగ్గుతో నా ముఖం చూళ్లేక కాబోలు నా కంట బడకుండా పెరట్లోకి పారిపోయింది.

"శుభస్య శీఘ్రం అన్నారు. ఈ వెలాఖరులో మంచిముహూర్తాలున్నాయట. ఆ శుభకార్యం కూడా నీ చేతుల మీదుగానే కానిచ్చేయరాదూ?" అన్నారు బాబాయిగారు.

"సరస్వతి యిష్టం కూడా తెలుసు కోవాలిగా?"

"దాని మొహం! దానికి యిష్టాయిష్టాలు కూడానా? మన యిష్టమే దానిష్టం కూడాను. అయినా అనుమానం ఎందుకు? అన్నయ్యవి నీవే అడిగి తెలుసుకోవచ్చుగా?" అంది పిన్ని.

"అలాగే" అంటూ తిన్నగా సరస్వతి గదికేసి బయలుదేరాను.

గది తలుపులు రెండూ బార్లా తెరిచి వున్నయ్. కాని సరస్వతి గదిలో లేదు. మంచం పక్కన టీపాయ్‌మీద శ్రీదేవిగారి 'కాలాతీత వ్యక్తులు' నవల కనిపించింది. మంచంమీద కూలబడి నవల చేతిలోకి తీసుకుని పేజీలు తిప్పసాగాను. పుస్తకం లోంచి ఏదో ఫొటో క్రింద పడింది. ఫొటోని చేతిలోకి తీసుకున్నాను. నాకు చిన్న షాక్ తగిలినట్టయింది. బుర్ర పనిచెయ్యడం ప్రారంభించింది.

ఫోటోని పేజీల మధ్య దాచి, పుస్తకాన్ని టీపాయ్‌మీద పెట్టి, మంచంమీంచి లేచి గదిలోంచి బైటికి నడిచాను.

"అమ్మాయి బాత్‌రూము కెళ్ళినట్టుంది. వస్తుంది కూచో!" అంటూ ఎదురైంది పిన్ని.

"ఫరవాలేదు, మళ్లీ వస్తాను. అర్జంటుగా నేనొక మిత్రుణ్ణి కలుసుకోవాలి!" అంటూ ఇంట్లోంచి బైటపడి వీధిలోకి చేరుకున్నాను.

బుర్ర తీవ్రంగా పనిచేస్తోంది.

సరస్వతికి పంతొమ్మిదేళ్లు పూర్తయినా యిప్పటి వరకూ నా దృష్టిలో ఆమె యింకా చిన్నపిల్లే. అభం శుభం తెలీని వొట్టి అమాయకురాలు. చాలా పిరికిది కూడాను.

కాని నేనామెను పొరబాటుగా అంచనా వేసుకున్నానని యిప్పుడనిపిస్తోంది. ఆమె పైకి అలా కనిపించినా వయసుకు తగ్గ ఆలోచన్లూ, అవి ఫలించడానికి చెయ్యవలసిన ప్రయత్నాలూ ఆమె కున్నయ్.


సరస్వతి నెల తప్పిందని తెలిసి కూడా శేషావతారం ఆమెను పెళ్లాడడానికి వెనుకంజ వెయ్యలేదంటే కారణం యిప్పుడర్థమవు తోంది.

సరస్వతీ,శేషావతారం పరస్పరం ప్రేమించు కుంటున్నారు. శేషావతారం ప్రేమ కానుకగా బహూకరించిన అతని ఫోటోని సరస్వతి ప్రాణప్రదంగా తన వద్ద దాచుకుందంటే, ఆ యిద్దరి మధ్య కొంత గ్రంథం కూడా నడిచి వుండొచ్చు.

ఏది ఏమైతేనేం? సరస్వతి జీవితం బాగుపడడమే నాకు కావలసింది!

ఓ శుభ ముహూర్తాన వేణుగోపాలస్వామి దేవాలయంలో, సంఘ సంస్కర్తలుగా చలామణీఅవుతోన్న పురప్రముఖుల సమక్షంలో సరస్వతి శేషావతారంలు దంపతులయ్యారు. పెళ్లయిన వారం రోజులకి శేషావతారం భార్యను వెంట బెట్టుకుని 'హనీమూన్' కంటూ బయలుదేరాడు. మా మిత్ర బృందం లోని సభ్యులందరూ వాళ్ల వెంటబడి స్టేషన్ దాకా వెళ్లి దంపతులిద్దర్నీ రైలెక్కించి మరీ తిరిగి వచ్చారు. హనీమూన్ కెళ్లిన దంపతులు మూడు మాసాలు దాటుతున్నా యింటికి తిరిగి రాలేదు.

ప్రస్తుతం వాళ్లు ఎక్కడున్నదీ తెలియ పరుస్తూ, అంత క్రితం వాళ్లు తిరిగిన ప్రదేశాలూ— అక్కడి వింతలూ విశేషాలూ వర్ణిస్తూ వారానికో వుత్తరం, నాకో— వాళ్ల నాన్నగారికో వ్రాశేవాడు శేషావతారం. ప్రస్తుతం వాళ్లు దక్షిణదేశ యాత్ర ముగించుకుని, మద్రాసు చేరుకున్నారనీ



వారం రోజుల్లో యింటికి చేరుకోవచ్చునని, నాలుగోనెల మొదటి వారంలో కాబోలు నాకు వ్రాశాడు. వాళ్లు ఇల్లు చేరుకునేలోగా ఆఫీసు పనిమీద నేను ఢిల్లీ వెళ్లవలసి వచ్చింది. ఢిల్లీ నుండి నేను ఇల్లు చేరుకునేందుకు మూడు మాసాలు పట్టింది. అంటే నేను ఆ దంపతుల్ని చూచి ఏడు మాసాలు దాటు తోంది.

నేను ఢిల్లీ నుండి ఇల్లు చేరుకున్న రోజే స్నానపానాదులు ముగించుకుని ఒక గంటసేపు రెస్టు తీసుకుని శేషావతారం ఇంటికేసి బయలు దేరాను. అప్పటికే సూర్యుడు ఎర్రగా నిట్టూరుస్తూ పడమటి కొండల్లోకి జారు కుంటున్నాడు. ప్రేయసీ ప్రియులు సరదాగా ఏ సినిమాకో షికారుకో బయలుదేరే సమయం. ఈ వేళప్పుడు నేను వాళ్లను కలుసుకోగలనో లేనో అన్న అనుమానం తలెత్తింది. నా అనుమానం వొట్టిది కాలేదు. నేను వాళ్లింటి ముందు రోడ్డు మీదకు చేరుకునేసరికి శేషావతారం, సరస్వతి టిప్‌గా డ్రెస్‌అయి కాంపౌండు గేటు దగ్గర దర్శనమిచ్చారు. నేననుకున్నంతా అయింది. ఆ సమయంలో వాళ్లని 'డిస్టర్బ్' చెయ్యడం యిష్టంలేక వాళ్ల కంట బడకుండా వెనక్కి తిరిగి వెళ్లి పోదామనుకుంటుండగా, "హలో మై డియర్! కమాన్" అంటూ ఒక్కవురుకున రోడ్డుమీదికి చేరుకుని గట్టిగా వాటేసుకున్నాడుశేషావతారం.

"ఢిల్లీ నుండి ఎప్పుడొచ్చావ్?" అని ప్రశ్నించాడు.

"మధ్యాహ్నమే దిగబడ్డాను... ఇంతకీ మీ రెక్కడికో బయలుదేరినట్టున్నారు?"

"అవును. కళామందిర్‌లో ఏదో కొత్త పిక్చర్ ఆడుతోందట. మీ చెల్లాయ్ ప్రపోజల్ పెడితే మనం దాన్ని గ్రాంట్ చేసేశాం. మాతోబాటు నువ్వూ రారాదూ సినిమాకి?"

"నోనో! నే నెందుకూ మీ మధ్య— పానకంలో పుడకలాగా? మీరు వెళ్ళిరండి! మళ్లీ కలుస్తా!" అంటూ వెనక్కి తిరిగి పోయాను.

"లాభంలేదు. ఏడునెల్ల తరువాత కనిపించిన మిత్రుడ్ని వొదిలేసి సినిమాకెళ్లడ మేమిటి? సినిమాకేం? మరెప్పుడైనా వెళ్లొచ్చు! ఈ నాటికి మా ప్రోగ్రాం వాయిదా వేసుకున్నట్టే!" అంటూ పక్కకి తిరిగి "ఏమంటావ్?" అన్నట్టు సరస్వతికేసి చూశాడు శేషావతారం.

ఓటి కుండలు

"అవునంటాను. కాని ఆమాటే ముందు నేనేగనక అని వుంటే, 'మీ అన్నయ్య కోసం బంగారం లాంటి ప్రోగ్రామ్ పోస్ట్‌పోన్ చేసుకోవడమా? డామిట్! అదేం కుదరదు' అని మీరనవచ్చు. ముందు మీరే అన్నారు గనక పేచీలేదు" అంది సరస్వతి చిలిపిగా నవ్వుతూ.

"విన్నావుట్రా, మీ చెల్లాయి స్టేట్‌మెంటు? ఎంతయినా నీ చెల్లెలేగా! నీ తెలివి తేటల్లో కొంతయినా వుండక పోతుందా? ఏదీ తనమీద వేసుకోదు. అంతా నా నెత్తి మీదకు తోసి తేలిగ్గా చేతులు దులిపేసు

దీర్ఘాయుష్షుకు చిట్కాలు !

వృద్ధులైన వారు ఆహారం తగ్గించడం వల్ల ఎక్కువ కాలం జీవించటానికి అవకాశమున్నదని పశ్చిమ జర్మనీ పరిశోధకులు తెలియచేశారు. 55 సంవత్సరాలు పైబడిన వారు చక్కెర, క్రొవ్వులను తగ్గించాలి. ముఖ్యంగా క్రొవ్వు పదార్థాలు శరీర బరువు ననుసరించి రోజుకు ఒక కిలోగ్రాముకు 0.8 గ్రాములు మించకూడదు. ప్రొటీన్ల కోసం ఎక్కువగా కాయకూరలు తినాలి. తగినన్ని విటమిన్లు. రోజూ 1.5 లీటర్ల నీరు, ఇతర ద్రవ పదార్థాలు తీసుకోవాలి. ఆహారం తగ్గించడమే కాక, పోషక పదార్థాలు గల ఆహారం తీసుకోవాలి. ఆహారం బాగా నమలడం కూడా అవసరమే.

కుంటుంది!— దట్సాల్‌రైట్! లెటజ్ గో బాక్క్ టు హోం!" అంటూ వెనక్కి తిరిగి ఇంటికేసి దారితీశాడు శేషావతారం.

అందరం డ్రాయింగు రూములోకి చేరుకున్నాం.

"రాకరాక వచ్చాడు మీఅన్నయ్య. ఇన్ని కాఫీ నీళ్లయినా పోస్తావా లేదా?" అన్నాడు శేషావతారం భార్యకేసి తిరిగి.

"మా అన్నయ్యకయితే కాఫీ యేం ఖర్మ, టిఫిన్ కూడా తయారుగానే వుంది!"

"మరి, నాకైతే కాఫీ కూడా లేదన్న మాట!"

అందరం నవ్వుకున్నాం.

సరస్వతి అక్కడ్నించి కిచెన్ కేసి బయలు దేరింది ఆమె అక్కడ్నించి కదిలేదాకా ఆమెనే గమనిస్తున్నాను. సరస్వతి ముఖంలో పునిస్త్రీ కళ కొట్టొచ్చినట్టు కనిపిస్తోంది. కాని శారీరకంగా నే నాశించిన మార్పులేమీ కనిపించలేదు. ఏడుమాసాలు దాటింది ఆమె నెలతప్పి - గర్భిణీ స్త్రీ తాలూకు చిహ్నాలు కొట్టొచ్చినట్టు కనిపించాలి! కానీ ఏమీ కనిపించదేం? ఏమిటీ చిత్రం!

అసలేంజరిగి వుంటుంది? నలుగుర్లో నగుబాటుగా వుంటుందని శేషావతారం తన భార్యకు 'ఎబార్షన్' చేయించాడా? ఆమెకి నెల తప్పిందని చెప్పినప్పుడు ప్రదర్శించిన నిర్లక్ష్యతా, నిర్భయమూ ఏమయింది?

ఆలోచనలో పడ్డాను.

"ఏమ్రోయ్, నిల్చునే అంత దీర్ఘంగా ఆలోచిస్తున్నావ్ ఈ మధ్య నేనూ ఆలోచించడం నేర్చుకున్నానులే. నీ సమస్యలేమిటో నాకూ చెబుదూ, నేనూ ఆలోచిస్తాను" అంటూ శేషావతారం సోఫాలో కూలబడి టీపాయ్ క్రిందనున్న న్యూస్‌పేపరు పైకి తీశాడు.

నేనూ అతని కెదురుగా సోఫాలో కూర్చుంటూ, "మరేం, సరస్వతి పెళ్లికాక ముందే నెలతప్పిందన్నారు, కాని ఏడుమాసాలు దాటుతున్నా ఆమెలో అలాంటి చిహ్నాలేమీ కనిపించడంలేదు" అన్నాను నా సందేహాన్ని బయట పెడుతూ.

శేషావతారం పకపకా నవ్వేశాడు. "అప్పుడు ఆ చిట్కా ప్రయోగించకపోతే మీ బాబాయి లాంటి ఛాందసుడు దిగివచ్చేవాడా? సరస్వతికి మళ్లీ పెళ్లి అయ్యేదా?" అన్నాడు.

కొరడాతో వీపు మీద చెళ్లుమని పించినట్టయింది. "ఏమిటి? అంతా వొట్టిదేనా? మా బాబాయి దిగి వచ్చేందుకు మీ రిద్దరూ కలిసి ఆడిన నాటకమన్నమాట!" ఆశ్చర్యంగా అతని ముఖంలోకి చూశాను.

అంతక్రితమే టిఫిన్ ప్లేట్లూ, మంచినీళ్ల గ్లాసూ పట్టుకుని అక్కడికి చేరుకున్న సరస్వతి వాటిని టీపాయ్ మీద పెడుతూ, "ఆ నాటకానికి సూత్రధారుడు మీ బుద్ధావతారం బావగారే సుమా!" అంటూ ముసి ముసి నవ్వులు నవ్వుకుంటూ కిచెన్ కేసి వెళ్లిపోయింది.

ఫాలాక్షుని డైరీ

వింత తీర్పు !

పాకిస్తాన్ లాహోర్‌కు చెందిన ప్రైవేట్‌లో గులాప్ రాజుషాహి అనే ఆయన, ఆయన భార్య ముంతాజుబేగం వాళ్ళంటే వాళ్ళకు పడక 1978 లో కోర్టు ద్వారా విడాకులిచ్చుకున్నారట. ఆ మహాతల్లి తన భర్త అలనాడు బుర్ర సరిలేక తనకు విడాకు లిచ్చాడనీ, తాను అతనితో కలిసి జీవించాల్సిన పరిస్థితినాడు వచ్చిందని 1982 లో కోర్టులో తన విన్నపం దాఖలు చేస్తే నీతిపతి,, సరే వెళ్ళి కాపురం చేయి అన్నారట. ఈ వింత తీర్పుకు ఆ గులాప్ రాజుషాహి విల్లవిల్లాడిపోయాడట.

గోనెలో శవం !

శంకగిరి—ఎడప్పాడి అనే రెండు వూళ్ళ మధ్యలో రోడ్డు వారగా వోక గోనె మూట వున్నదట. ఏమిదీ అని ఆశ్చర్యపోయిన పాంథుడొకడు ఆమూట తెరిచి చూసి హడలి పోయాడట. ఆ మూటలో వో యువకునిశవం వున్నదట. పాతికా, ముప్పయి మధ్య వయస్సున్న ఆ యువకుని బనీను మీద, సోము అని రాసి వున్నదట. పోలీసులు ఆతనినెవరో, ఎలా చనిపోయాడో, గోనెమూటలో కెలా వచ్చాడో ఆరాతీస్తున్నారట.

రెంటికీ చెడ్డ రేవడ !

నిజామాబాదుకు చెందిన 26 ఏళ్ళ రాజమ్మ అనే వివాహిత వో సంవత్సరం క్రితం బొంబాయిలో పని చేస్తున్న శంకర్ అనే వో యువకునితో లేచిపోయిందట. సంవత్సరం తిరిగాక యీ వాడా శంకర్ ఆమెను బొంబాయి నుంచి నిజామాబాద్‌కు తీసుకుని వచ్చి, ఇహ నువ్వు నీ యింటికి పో అన్నాడట. రెంటికి చెడ్డ రేవడి అయిన ఆమె వో హోటల్లో వురిపోసుకు చనిపోయిందట.

చిలికి చిలికి గాలివాన !

రాజపాలయంలో మొన్న 13వ తేదీ సాయంత్రం దేవర్ కులానికి చెందిన వోఅమ్మాయికి వొహ హరిజన యువకుడు సైకిలు మోదాడట నడిరోడ్డులో. దాంతో ఆ అమ్మాయి తండ్రి ఆ కుర్రాడిని చీవాట్లు వేయడం, అంతతో ఆగక కొంతమంది దేవర్‌కులస్థులాతన్ని తన్నడం జరిగిందట. ఈసంఘటన విన్న హరిజనులు దేవర్‌ల మీద విరుచుకుపడి, ఆవూరునే వో చిన్న సైజు కురుక్షేత్రంగా మార్చేశారట. దీన్తో పదిమంది గాయపడ్డం, ఆసుపత్రిపాలనవడంజరిగిందట. పోలీసులు వూరంతా కాపు కాస్తున్నారట. వారిని డెప్యూటీ ఇనస్పెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ కాపు కాస్తూన్నారట. రామనాధపురం కలెక్టరుకూడా అక్కడే మకాంచేసి వున్నారట.

బీచిలో నగ్నంగా పరుగు !

కేరళ మాజీ మంత్రి వాసుదేవన్నాయర్ గారు ఎన్నికలలో వోడిపోరనీ, వొహవేళ వోడిపోతే తాము నగ్నంగా ఆలెప్పీ బీచ్‌లో పరుగెట్తామనీ వో డజను మంది యువకులు పందాలు వేసుకుని, ఆయన గెలవనందు వల్ల వీరు అన్నంత పనీ చేశారట.

సైకిల్‌పై ప్రపంచయాత్ర చేస్తున్న మహిళ !


35 ఏళ్ళ షాలిని అనే ఆమె మరో యిద్దరు పురుషులతో కలసి సైకిలు మీద ప్రపంచ యాత్రకని 1980 నవంబరులో బయలుదేరి ఇరవై రెండువేల కిలోమీటర్లు దూరం సైకిలు తొక్కి మొన్న 16వ తేదీకి సియోల్ చేరిందట. రోజుకు యాభై కిలోమీటర్ల వంతున సైకిలు తొక్కుకుంటూ మొత్తం 45 వేల కిలోమీటర్లు పూర్తి చేసుకుని పైయేటికి జన్మభూమికి చేరుకుంటానని ఆమె సియోల్లో విలేఖరులతో అన్నారట.

మిల్లు మేస్త్రీ హత్య !

రాజమండ్రిలోని వో కోపరేటివ్ స్పిన్నింగ్ మిల్లులో మేస్త్రీగాపని చేస్తున్న బొడ్డు శ్రీరామమూర్తి అనే 40 ఏళ్ళ వ్యక్తిని ఆమిల్లు క్వార్టర్స్ ప్రాంతంలో మొన్న 3వ తేదీన అతి దారుణంగా చంపేశారెవరో. ఈ హత్యకూ మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీకి సంబంధం వుందేమోనని, పోలీసు లనుమానిస్తున్నారట.

పాపం పసివాడు !

సౌదీ అరేబియా నుంచి బొంబాయి వచ్చి వో హోటల్లో బస చేసి వున్న అమీన్ సౌద్ అనే వో కామాంధుడు తన కోర్కె తీర్చడానికి వోవ్యక్తి ద్వారా వొహ 14 ఏళ్ళ కుర్రాణ్ణి తెప్పించుకుని, ఆతన్ని మూడు రోజులు నిర్బంధంలో వుంచి, తన కామ కోర్కెలు తీర్చుకున్నాడట. ఈ స్వలింగ కామ ప్రవృత్తి నేరం మీద ఆ అమీన్‌సౌద్‌ను అరెస్టు చేశారట.





శుభ ముహూర్తం సమీపిస్తోంది.

"పెళ్లి కూతుర్ని పీటలమీదకి తీసుకు రండమ్మా" అన్నాడు పురోహితుడు. 'పెళ్లి కూతురు... పెళ్లికూతురు...' క్షణాలమీద ఆ మాట లోపలికి పాకిపోయింది. సౌశీల్యని మెమ్మదిగా లేపి నిలబెట్టింది ఆమె అక్క. అక్కవైపొకసారి తలెత్తి చూపి, మళ్లీ తల దించుకుంది సౌశీల్య.

'ఎంత సిగ్గో!' అనుకుంది ఆమె అక్క. చిన్నగా నవ్వుకుని, చెల్లెలి పక్కనే నడవ సాగింది.

"నాకేం అభ్యంతరంలేదు; ఎత్తుకు వెళ్లమంటే, అలాగే ఎత్తుకు తీసుకెళ్తాను." గట్టిగానవ్వుతూ అన్నాడు సౌశీల్య మేనమామ. అతను ఓ బుట్ట పట్టుకుని, సౌశీల్య రెండో వైపున నడుస్తున్నాడు.

'అక్కర్లేదు' గొణిగింది సౌశీల్య మనసులో చిన్నగా నవ్వుకుంది!

'తనకి సిగ్గనుకుంటున్నారు వీళ్ళు. తన మనసులో నడుస్తున్న వ్యవహారం వీళ్లకేం తెలుసు?'

పెళ్లికొడుకు 'తెరవెనక' వున్నాడు. పురోహితుడు చెప్పినట్లు చేస్తున్నాడు. ఆసక్తిగా పెళ్లికూతురు కోసం ఎదురు చూస్తున్నాడు.

ద్విజమౌళికి పెళ్లికూతురు బాగానచ్చింది. పెళ్లి చూపుల్లోనే ఆమెని ప్రేమించేశాడు! 'ఈ అమ్మాయి తనకి అర్ధాంగి అయితే ఎంత బాపుంటుందో' అని అక్కడికక్కడే అనుకున్నాడు.

అయ్యే ఘడియలు సమీపించాయి. సౌశీల్య అందం ద్విజమౌళికి నచ్చినట్టే, ఆమె తండ్రి ఇవ్వచూపిన కట్నం ద్విజమౌళి తల్లికీ, మేన మామకీ నచ్చాయి. సంబంధం తక్కున కుదిరి పోయింది. ముహూర్తమూ చప్పునేకుదిరింది. ద్విజమౌళి, సౌశీల్యల పెళ్లి రోజుల్లోంచి గంటల్లోకి, అర్ధగంట దూరానికి వచ్చేసింది.

సౌశీల్య పీటమీద కూర్చుంటూ చుట్టు పక్కలకి వోసారి చూసింది. తన స్నేహితురాళ్లు అంజలి, శాంతి, అజంత, తదితరులూ అంతా కొద్ది అడుగుల దూరంలోనే కూర్చుని వున్నారు. అజంత కళ్లతోనే సౌశీల్యని అభినందిస్తూ టెలిగ్రాం పంపింది. సౌశీల్య కూడా కళ్లు రెపరెప లాడుస్తూ జవాబిచ్చింది. పీట మీద కూర్చుంది.

పురోహితుడు హడావిడిగా తర్వాతితతంగం ప్రారంభించాడు.

పావుగంటసేపు మంత్రాలు పందిరినిండా దొర్లాయి, చుట్టూ వుంచిన మైక్‌ల ద్వారా.

"అయ్యా, తొమ్మిదీ ఏడు నిముషాలవుతోంది" హెచ్చరించాడు పందిరి దగ్గరగా ముందు వరస కుర్చీల్లో కూర్చున్న ద్విజమౌళి మేనమామ.

"వస్తున్నానండి! చూస్తున్నాను. ఆఁ... భజంత్రీలూ...కాస్త గట్టిగా వాయించండి... జీలకర్ర, బెల్లం... నాయనా, యిదిగో, యీ జీలకర్ర బెల్లం... యిలా, తెరమించి... అమ్మాయి తలమీద వుంచు. అమ్మా, యిదిగో... యీ..."

"ఆగండి" మోగుతున్న బాజాలకన్నా గట్టిగా అరిచింది అప్పటికే లేచి నిలబడ్డ అజంత.

ఆ అరుపు వినపడటంతోనే లేచి నిలబడి పోయింది సౌశీల్య.

ఊహించని యీ సంఘటనకి పందిట్లో వాళ్లంతా విస్తుపోయారు. బాజాలు ఆగి పోయాయి— ఎవరో ఆపమంటూ సైగ చేశారు.

క్షణాలమీద అంతా పెళ్లి మంటపం దగ్గరగా మూగారు.

"ఏమయింది? ఎవర్నువ్వు? ఎందుకు అలా అరిచావు?" అడిగాడు ద్విజమౌళి మేనమామ, అచ్యుతం.

"ఏమిటే? ఎందుకు అలా లేచినిలబడ్డావ్? ఎందుకు ఆగమంది నీ స్నేహితురాలు?"

కంగారూ, కోపం కలగా పులగం కాగా అరిచినట్టే అడిగాడు సౌశీల్య తండ్రి భరద్వాజ.

సమాధానం చెప్పకుండా అజంత వైపు చూసింది సౌశీల్య. అజంత ముందుకు వచ్చింది.

"దానికేం తెల్సు బాబాయ్, నన్నడగండి నే చెప్తాను. నే నీ పెళ్ళికి రావటం చాలా మంచిదయింది. తాళికట్టక ముందే, జీలకర్ర బెల్లమైనా పెట్టకముందే పెళ్ళికొడుకుగార్ని చూడటం మరీ మంచి దయింది..."

"ఏమిటా సోది ? అసలు సంగతి చెప్పక?" అసహనంగా అన్నాడు భరద్వాజ.

"ఈ పెళ్ళికొడుకు ... మన సౌశీల్యకి తగడు. ఇతని కారెక్టర్ మంచిది కాదు."

ఊపిరి పీల్చుకుంటూ ఆగింది అజంత.

ద్విజమౌళి మొహంలో రక్తమంతా కాళ్ళ లోకి దిగిపోయి నట్లయింది. తెల్లగా పాలి పోయిన మొహంతో ఆమెకేసి చూశాడు.

'ఎవరీ అమ్మాయి ? ఎందుకింత పెద్ద నింద వేస్తోంది తన మీద ?'

"ఏమిటమ్మాయ్ ఆ వాగుడు? ఎవర్నువ్వు? మా వాడి గురించి చెడుగా వాగే హక్కు నీ కెవరిచ్చారు ?" రౌద్రంగా అడిగాడు అచ్యుతం.

"మీరు వుండండి అన్నగారూ, అది మా అమ్మాయి క్లాసుమేటు, దాని మాటల్ని మీరు లక్ష్యపెట్టక్కర్లేదు. ఇదిగో అజంతా నువ్వు ముందు వెనక్కి నడువ్.

అమ్మాయ్ సౌశీల్యా, కూర్చో. అల్లుడు గారూ, మీరూ కూర్చోండి. ఈ అనుకోని సంఘటనకి మమ్మల్ని క్షమించండి" అప్పటికే లేచి నిలబడ్డ ద్విజమౌళి భుజం మీద అనునయంగా చెయ్యివేస్తూ అన్నాడు భరద్వాజ.

"ఆగండి నాన్నా! అజంత ఏం చెప్ప దల్చుకుందో చెప్పనివ్వండి."

ఖంగున మోగింది సౌశీల్యకంఠం. ఉలిక్కి పడి చూశాడు భరద్వాజ— కూతురి వైపు.

"అవును. అతని గురించి నా స్నేహితు రాలిగా అది ఏదో చెప్పబోతుంటే మీరెందుకు దాని నోరు నొక్కుతారు ?"

"నీకేమైనా మతి పోయిందిటే, పీటల మీద జరుగుతున్న పెళ్ళి ఆపుతావా అంత దాకా ?" భరద్వాజ మాటలు పూర్తి కాకుండానే, ద్విజమౌళి ముందుకొచ్చాడు.

"మీరు ఆగండి. ఆ అమ్మాయి ఏం చెప్ప దల్చుకుందో చెప్పనీయండి" పౌరుషంగా అన్నాడు, "నా గురించి ఆమెకి ఏం తెలుసో, ఎందుకు నా కారెక్టర్ మంచిది కాదని అన్నదో చెప్పనివ్వండి."

"వివరంగా చెప్పమంటారా ?" వ్యంగ్యంగా అడిగింది అజంత. "మీరు పెంకిపాడు బిజెన్స్ కాలేజీలోనే కదూ చదివారు ?"

"అవును. అయితే ?"

"మీకు నేను గుర్తుండి వుండన్లెండి. నేను మీకన్నా రెండేళ్ళు జూనియర్ని. ఇంటర్ అక్కడే చదివాను.

మీరు సెకండియర్లో వుండగా ఎన్నివేషాలు వేశారో, ఫైనలియర్ చివర్లో ఏం జరిగిందో అన్నీ నాకు తెల్సు. ఇంకా వివరాలు కావాలని మీరు అడిగినా, నేను వివరించేటంత సిగ్గు మాలినదాన్ని కాను. కానీ, ఆ అమ్మాయిలు ముగ్గురూ మాత్రం నాకు తెల్సు."

అజంత మాటలు వింటున్న ద్విజమౌళికి మతి పోతున్నట్లయింది.

'పెళ్ళి పీటల మీద యింత అవమానం! తను కాలేజీలో వుండగా కాస్త చిలిపిగానూ, దుడుకుగానూ ప్రవర్తించిన మాట నిజం. ఏదో స్నేహితులప్రోద్బలంతో కాస్త విజృం భించి అల్లరిచేసేవాడు. అంతకు మించి ఏ అమ్మాయినీ మోసం చేసి ఎరగడు. మరి ఆమె ఎందుకిలా తనమీద విరుచుకు పడుతోంది?"

ద్విజమౌళి ఆలోచనల్లో నోరు మెదపక పోయేసరికి తను నోరు విప్పింది సౌశీల్య.

"నేనతణ్ణి చేసుకోను నాన్నా. నాకీ పెళ్ళి వద్దు. దయచేసి పెళ్ళి ఆపెయ్యండి" అంది తండ్రికేసి చూస్తూ.

"నోర్మూయ్. పిచ్చి వాగుడు వాగకు. పీటలమీది పెళ్ళి చెడగొట్టుకుంటావా చేజేతులా? నీకేం పిచ్చిపట్టిందేమిటి? దాని మాటలు విని వెర్రివెర్రి ఆలోచనలు చెయ్య బోకు." గదిమాడు భరద్వాజ.

"అవునమ్మా, మావాడు అలాటివాడు కాదు. నీ స్నేహితురాలి మాటలు నమ్మి నీ పెళ్ళి చెడగొట్టుకోకు. మాదేముంది— కో అంటే కోటి సంబంధాలొస్తాయ్ రేపీపాటికి! నీ బతుకే అన్యాయ మవుతుంది, ఈ పెళ్ళి చెడగొట్టుకున్నావని నలుగురికీ తెలిస్తే" బెదిరింపు ధోరణిలో అన్నాడు అచ్యుతం, 'దరిద్రపు వెధవ— నిజంగా కాలేజీలో ఏ వెధవ పని చేశాడో? ఈసంగతి బంధువులందరికీతెలిసి పెళ్ళికూతురు వీడిని కాదందని అంతా కథలు కథలుగా చెప్పుకుంటే పరువు ఏమయిపోతుంది? అంతదాకా రానియ్యకూడదు' అని మనసులో అనుకుంటూ.

"పెద్దవాళ్ళం— నీ మంచే కోరేవాళ్ళం. మా మాట విను తల్లీ, నీకేం భయం లేదు.



తలవాచిపోక ఏముందిర పాపం. వాళ్ళవీధిలో 'బొత్తిగా అమ్మాయిలెవరూ లేరట! - ఆ యువకుడు మారిస్తే తప్ప ఊసడక మారేట్టు లేదు!

చిట్కాలు

★ తెల్ల ఉల్లిరసములో సైంధవలవణము కలిపి తాగినట్లయితే కడుపునొప్పి తగ్గుతుంది.

★ లవంగాలు నూరి నొసటిమీద పూసినచో తలనొప్పి తగ్గుతుంది.

★ ఉల్లిపాయలు తిన్న తరువాత ఒక చిన్న యాలకు వండుము. లేదా వెండు ధనియాలు నమిలినచో ఉల్లిపాయ వాసన పోతుంది.

★ భోజనానంతరము మజ్జిగలో సైంధవ లవణము మరియు మాడ్చిన జీలకర్ర వేసి త్రాగిన శరీరము బలపడును

★ లవంగాలు నోటిలో వుంచి చప్పరించిన ఎడల కఫము బయటికి వచ్చును

★ దెబ్బ తగిలినప్పుడు ఒక చిన్న గరిటెడు పసుపు గుండ పాలలో కలిపి త్రాగినచో దెబ్బ యొక్క నొప్పి తగ్గుతుంది.

★ ఆనూనెలో తెల్లులి రెక్కలు వేసి బాగుగా మరుగనిచ్చి ఆనూనెను చెవిలో వేసినట్లయితే చెవిలో కురుపులు, చెవిలో నొప్పి తగ్గుతుంది

★ కోడిగుడ్డులోని నీరు వంటి ద్రవముతో తల రుద్దుకొనినయెడల శిరోజాలు అతిశుభ్రముగా, నల్లగా, పెరుగును. ఈ పని వారంకి ఒకసారి మాత్రమే చేయవలెను.

★ పులిహోర తిన్నాక కడుపు ఉబ్బరంగా ఉంటె, గోరువెచ్చటి నీళ్ళు త్రాగితే తేలికగా ఉంటుంది.

★ అలారం మోత సరిగా వినబడాలంటే డబ్బారేకుమీద గడియారం పెట్టాలి

– సేకరణ : డి. సత్యం

హక్కు

చెప్పుడు మాటలు విని తప్పుడు ఆలోచన్లు చెయ్యకు... కూర్చో...'' అప్పటిదాకా వెనక నిలబడిపోయిన సౌశీల్య తల్లి ముందుకు వచ్చి అజంతకేసి చురచుర చూస్తూ అంది.

''చూడు సౌశీల్యా, ఒక్కటే మాట అడుగుతున్నాను–ఈ పెళ్లి జరగనిస్తావా? ఆపేస్తావా ?''

సిగ్గు విడిచి ఒకడుగు ముందుకి వేసి అడిగాడు ద్విజమౌళి సీరియస్‌గా.

''మరి నా స్నేహితురాలి మాటకి మీ సంజాయిషీ ఏమిటి?'' తలెత్తి అడిగింది సౌశీల్య.

''ఆమె అలా ఎందుకు చెప్తోందో నాకు తెలీదు. కానీ, నేను నీకిచ్చే సలహా ఒకటే—ఎవరో ఏదో చెప్పారని, నిజం తెల్సుకోకుండా జీవితంలో అతి ముఖ్యమైన పెళ్లిని చెడగొట్టుకోకు!''

''అయితే పెళ్లి జరగాలంటారు?''ఓరగా చూస్తూ అడిగింది సౌశీల్య.

''అది నా సలహా. తర్వాత నీ యిష్టం.''

''సరే– చెప్పుడు మాటలు విని, నిజానిజాలు తెల్సుకోకుండా ప్రవర్తించకూడదని మీరు అంటున్నారు గనుక యిప్పుడు పెళ్లి జరగడానికి నేను ఒప్పుకుంటున్నాను. అయితే—ఈ పీటమీద కూర్చోవలసింది నేను మాత్రం కాదు–'' సగంలో ఆగి, వెనక్కి తిరిగింది సౌశీల్య.

అప్పటికే లోపలికి వెళ్ళిన అజంతతోపాటు నడిచివస్తున్న అమ్మాయి సౌశీల్య కంట పడింది.

''అదిగో– ఆ అమ్మాయి చూడండి– ప్రేమ! ఒకప్పుడు మీతో పెళ్లికుదిరి, ఆ తర్వాత ముహూర్తాలు కూడా కుదిరాక, ఆమె నడత మంచిది కాదని మీకు వచ్చిన ఒకే ఒక్క ఉత్తరాన్ని ఆధారం చేసుకుని మీరు సంబంధం కాదనేశారే — ఆ ప్రేమ! గత ఏడాది గానూ ఏ సంబంధమూ, మీరు వేసిన నెపం కారణంగా, కుదరక, తల్లిదండ్రుల చీదరింపులక్కూడా గురై ఏడుస్తూ బతుకుతోంది !''

తల తిప్పి అటు చూసిన ద్విజమౌళి ప్రేమ కనిపించేసరికి గతుక్కుమని అవాక్కై నిలబడ్డాడు.

ద్విజమౌళి తల్లి, మేనమామ కూడా ప్రేమ వైపు చూసి ఉలిక్కిపడ్డారు !

'ఈ పిల్ల యిక్కడెందుకుంది ? సౌశీల్యకి యీ పిల్ల స్నేహితురాలా ?

''ప్రేమించానంటూ వెంటబడి వెర్రిమొర్రి వేషాలు వేసిన ఓ క్లాస్ మేట్‌ని తను కాదందని, తన మీద పగబట్టి, కుదిరిన మీ సంబంధం చెడగొట్టాలని వాడు మీకు ఆకాశ రామన్న లేఖ రాశాడు! అది మీరు గుడ్డిగా నమ్మి, ముహూర్తాలు కుదిరిన పెళ్లిని ఆపేశారు !

ఏం— ఒక నిర్దోషిని, ఏ రుజువులూ లేకుండా మీరు శిక్షించటంలో తప్పులేదా ?

ఇవాళ మిమ్మల్ని అకారణంగా నా స్నేహితురాలు అవమానిస్తే అంతా యింత మండిపడుతున్నారే—ఆ రోజు నించీ మీ పుణ్యాన జీవచ్ఛవంలా బతుకుతున్న ఆ ప్రేమ మీ మీద యింకెంత మండి పడాలి ?''

తీక్షణంగా అడుగుతున్న సౌశీల్యకి జవాబు చెప్పలేక తల తిప్పుకున్నాడు ద్విజమౌళి.

'నిజమే ! తను ప్రేమని చేసుకోవాలని మోజు పడ్డాడు. కట్న కానుకలు కుదిరాయి. కానీ... ఆ ఉత్తరం రావటంతోనే ఏన్నో అనుమానం చెలరేగింది. ఆరాలు తీసినా, రుజువులు దొరక వన్న భావంతో, ఎందుకొచ్చిన తలనొప్పి లెమ్మని తను ఆ సంబంధం వదిలేశాడు !

అయితే ... ఆ విషయం తెలిసే సౌశీల్య యీ నాటకం ఆడిందా ?!'

''ఆడవాళ్లని అనుమానించటం, పీటల మీది పెళ్లిళ్లు చెడగొట్టడం మగాళ్ల హక్కు లేవే! ఆడవాళ్లకి ఆ హక్కు లేదు. అంతేనంటారా ద్విజమౌళి గారూ ?'' వ్యంగ్యంగా అడిగింది అజంత.

అప్పటికే ఓ నిశ్చయానికి వచ్చిన ద్విజమౌళి నెమ్మదిగా నవ్వాడు—''అనను, ఆ హక్కు మీకూ వుందని మీరు నిరూపించుకున్నారుగా !

మీరు నా తప్పు బాగా ఎత్తి చూపించారు. ప్రేమ నన్ను క్షమిస్తే ... నా తప్పు దిద్దుకుంటాను'' మెల్లగా అన్నాడు.

సౌశీల్య రెండడుగులు వెనక్కివేసి, ప్రేమ చేతులు రెండూ పట్టుకుని అంది — ''క్షమించవే మీ ఆయన్ని! పాపం, తప్పు తెల్సిందటగా !''

పదినిమిషాల్లో బాజాలు పందిరిలో ప్రతిధ్వనిస్తూ ప్రారంభమయ్యాయి ! *

వంటలు



గోల్ కుర్మా

కావలసిన వస్తువులు.

కందిపప్పు—1 కప్పు, గడ్డ పెరుగు-ఒక కప్పు పచ్చిమిరపకాయలు-10, అల్లం-ఒక ముక్క, తెల్లగడ్డలు (వెల్లుల్లి)-1, ఉల్లిగడ్డలు (నీరుల్లి) పెద్దవి 4 కొబ్బరి 1 చిప్ప, గసగసాలు 2 స్పూన్లు సోంపు-2 స్పూన్లు, ధనియాలు-2 స్పూను చెక్క, లవంగం, ఏలకులు - 2+ +2, పసుపుపొడి - చిటికెడు, ఉప్పు తగినంత, డాల్డా - 2 స్పూను, నూనె-4 స్పూన్లు, పుదిన 1 కట్ట, నిమ్మకాయ 1

తయారుచేయు విధానము : గంట ముందుగా కందిపప్పును నానబెట వలెను. సెగపై బాణలి పెట్టి ఒక స్పూను నూనెవేసి పచ్చిమిరపకాయలు, ధనియాలు, ఎర్రగడ్డలను బాగా వేయించాలి తరువాత వేయించిన మిశ్రమాన్ని అల్లం, తెల్లగడ్డలు, కొబ్బరి, గసగసాలు, సోంపు, చెక్క, లవంగం, ఏలకులన్ని వేసి మెత్తగా రుబ్బుకోవాలి నానబెట్టిన కందిపప్పును కొంచెం నూకలుగా వడపిండిలాగా రుబ్బుకోవాలి దానిలో మూడు ఎర్రగడ్డలను సన్నగా కోసి కలపాలి పుదినా ఆకులు వేరుచేసి దీనిలో కలపాలి ఇప్పుడు గోల్‌కుర్మా తయారుచేసుకోవచ్చును స్టౌమీద వెడల్పాటి గిన్నెవుంచి డాల్డానూనె పోయవలెను అది కాగిన తరువాత రుబ్బివుంచుకొన్న మిశ్రమును వేయవలెను. ఇది గరిట జారుగా వుండాలి పొంగువచ్చిన తరువాత పెరుగును బాగా చిలికి దానిలో పోయవలెను ఇప్పుడు కుర్మా రెడీ మరుగులు వచ్చేటప్పుడు రుబ్బి వుంచుకొన్న కందిపప్పును బోండాలుగా చిన్న చిన్న వుండలుగా దానిలో ఒకటి తరువాత ఒకటిగా వేయాలి. కాస్సేపయిన తరవాత గిన్నెను చేతిలోకి తీసుకుని గుండముగా త్రిప్పాలి ఇలా చేయుట వలన ఉండలు ఒకదానినొకటి అంటుకుపోదు ఇది బాగా వుడికిన తరువాత దింపేయాలి నిమ్మకాయ రసం కలపాలి కుర్మాలో ఈ ఉండలు గుండ్రంగా గులాబ్‌జామ్ లాగా తేలు చుండును ఇవి అన్నంలోకి, చపాతిలోకి, పూరీలోకి చాలా బాగుండును. చేసుకోవడం కొంచెంకష్టమైనా రుచి ఎక్కువ.

— కుమారి రమణి

శ్రావణ కేక్

కావలసిన సామాన్లు : పెసరపప్పు కప్పు, గోధుమపిండి కప్పు, నెయ్యి 2 కప్పులు, చక్కెర 3 కప్పులు, జీడిపలుకులు, యాలకులు, కొబ్బరితురుము కొద్దిగ

తయారుచేసే విధానము - ఒక గంట సేపు పెసరపప్పు నీళ్లలో నానబెట్టాలి. నానిన పప్పు శుభ్రంగా కడిగి మెత్తగా ముద్దలా రుబ్బుకోవాలి ఈ రుబ్బిన పిండిలో గోధుమపిండి వేసి ఉండలు కట్టకుండా బాగా కలిపి, నెయ్యి వేసి బాగా కలపాలి ఈ మిశ్రమాన్ని మందపాటి కళాయిలో వేసి సన్నని సెగపై కలుపుతూ ఉడికించాలి

మరో కళాయిలో చక్కెర పోసి, కాసిని నీళ్ళుపోసి తీగపాకం వచ్చేవరకు ఉడికించి యాలకుపొడి వేసి, కొబ్బరితురుము వేసి దింపి ఉడికించి వుంచుకున్న పిండిని దీనిలోపోస్తూ కలియబెట్టాలి బాగా కలిపాక నెయ్యిరాసిన పళ్ళెంలోకి పోసి కొంతసేపు చల్లారాక డైమండ్సుగా కోసి, పైన జీడి పలుకులు అలంకరించాలి చూడటానికి గొలిపే ఈ "శ్రావణకేక్"లు రుచిగా వుండటమే గాక వారం రోజులు నిలవ కూడా ఉంటాయి.

— వల్లిశ్రీ నాగరాజ్


కేరట్ పాక్

కావలసిన పదార్థములు : కేరట్ — అరకిలో, పంచదార - 200 గ్రాములు, ఏలకులు - 6, నెయ్యి - నాలుగు స్పూన్లు.

తయారు చేయు విధానము : కేరట్‌ను శుభ్రంగా కడిగి తురుముకొనవలెయును. దీనిని ఒక పళ్ళెములో వుంచి తీసి పరిపోవు విధముగా పైన చెప్పిన ప్రకారము పంచదార కలపవలెయును తరువాత స్టౌమీద ఇత్తడి గిన్నె వుంచి ఈ మిశ్రమమును వేసి పాకము వచ్చే ముందు నెయ్యి వేయవలెను ఈ విధముగా ముదురు పాకము వచ్చేవరకూ కలియబెట్టవలెను తరువాత ఏలకుల పొడి వేయవలెను వెంటనే నెయ్యి పూసిన పళ్ళెములోకి వంపవలెను వేడవేడిగా వున్నప్పుడే కత్తితో ముక్కలు ముక్కలుగా చేయవలెను ఇవి చాలా రుచిగా వుంటాయి

ఇవి కేవలము వెరైటీగా వుండటమే కాక ఆరోగ్యప్రదమైనవి

— ధారా ప్రసూన



హైదరాబాద్ నోట్‌బుక్

తిరుమల రామచంద్ర

ప్రేక్షకులను రంజింపజేసిన రంగవల్లి కార్యక్రమం :

ఆకాశవాణి (కాదు కాదు ఆలిండియారేడియో) జూన్ 13ఆదివారం రవీంద్రభారతిలో నిర్వహించిన రంగవల్లి రంగస్థల కార్యక్రమం ప్రేక్షకులను తన్మయులను చేసింది. ఆలిండియారేడియోపక్షాన ఈ కార్యక్రమాలన్నీ శ్రీమతి తురగా జానకి రాణి కడుచక్కగా నిర్వహించారు. ఈకార్యక్రమం మూడు భాగాలు సాగింది. మొదటిభాగంప్రసిద్ధ గాయని సంగీత కళాశాల ప్రిన్సిపాలు కుమారి శ్రీరంగంగోపాల రత్నం లలితసంగీతం ఈమె మహిళలే రచించిన గేయాలను కృతులను తనసహజమధురశ్రావ్య కంఠంతోఆలపించారు. రెండవభాగం కథాకథనం ఈ శీర్షిక పేరు. ఎండిన నేలకు తొలకరి జల్లులు, ఒకే శీర్షికతో నాలుగు కథలు. ఈ శీర్షికలో సుప్రసిద్ధ రచయిత్రులు శ్రీమతులు మాలతీచందూర్, కె. రామలక్ష్మి,పి.శ్యామలారాణి, కుమారి వాసిరెడ్డి సీతా దేవిపాల్గొన్నారు. 35 నిమిషాలపాటు వీరువినిపించిన కథలను శ్రోతలు నిశ్శబ్దంగావిన్నారు. మూడవ అంశం శ్రీకృష్ణపారిజాత నృత్యనాటిక. దీనికి సుప్రసిద్ధ నర్తకి కుమారి శోభానాయుడు దర్శకత్వం వహించి, సత్యభామ పాత్రనునిర్వహించారు. శోభా నాయుడు నర్తననైపుణ్యంఆంధ్రావళికికొత్త గాదు. శ్రీమతి సువర్చలా రామరెడ్డి కృష్ణ పాత్రను, శ్రీమతి అనూరాధారాజా రుక్మిణి పాత్రను నిర్వహించారు. శ్రీ ఈశ్వరప్రసాద్ నారద పాత్రను రంజకంగా నిర్వహించారు. శ్రీ మల్లిక్ సంగీత దర్శకత్వం నృత్య నాటికకు మరింత శోభ కలిగించింది. రాజకీయాలలో ఆలిండియా రేడియో పాలక పక్ష పక్షపాతి అని నిందలు పొందుతున్నా సాంస్కృతిక కార్యకలాపాలలో అరమరికలేమీ లేకుండా ప్రజలను ఆనంద పరుస్తున్నందుకు దానిని, అయా కార్య నిర్వాహకులను అభినందించక తప్పదు.

వాన తెచ్చిన విషాదం :

జూన్ 15వ తేదీ రాత్రి కురిసిన జడివానకు నగరంలో చాల పల్లపు ప్రాంతాలు జలమయం కావడమే కాక పదకొండు మంది అభాగ్యులు అసువులు కోల్పోయారు. ఆజమాబాద్ పారిశ్రామిక వాడలో గోడ కూలి ఎనిమిదిమంది, జంగంమెట్టులో విద్యుత్తు తీగలు తెగి పడి ఇద్దరు వ్యక్తులు అకాల మృత్యువు వాతపడ్డారు. యాకుత్‌పురాలో ఇల్లు కూలి తొమ్మిదేండ్ల బాలిక మరణించింది. భారీ వర్షం వల్ల వందలాది ఇళ్లు కూలి పోయాయి. నగరంలోని రోడ్లు మట్టిచేరి కొన్ని జలమయమై కొన్ని స్వస్వరూపాన్నే కోలుపోయాయి.చాలాచోట్ల మ్యాన్ హోల్స్ (మురుగు కాలువలను బాగు చేయడానికి కట్టినసొరంగాలు)ఆకారమేమారింది.వాటిమూతలు కొట్టుకొనిపోయాయి. సీతాఫల్‌మండి, వారాశిగూడ, గంగానగర్, సేవక్‌నగర్,మున్నగు ప్రాంతాలు జలమయమయాయి.గంగానగర్‌లోనువందలాదివందల ఇళ్లు కూలాయి.నీరుపెరగడం గమనించి జనంతమ ముఖ్యమైన వస్తువులతో సురక్షిత ప్రాంతాలకు చేరుకున్నారు.ఆంధ్రప్రదేశ్‌లో ఎండాకాలంలోఇళ్ళు పరశురామప్రీతికావడం, వర్షాకాలంలో ఇళ్లు కూలి పోవడం, ఏటా జరుగుతున్న సంఘటనలు. వీటికి తోడు తుఫాను ఉపద్రవం. ఏటాకలిగే ఈఇబ్బందులకు ప్రభుత్వం శాశ్వత పరిష్కారం చూడాలి. ప్రజలు కూడా దొరికిందే చాలుగదాఅని తెలిసి తెలిసి పల్లపుప్రాంతాలలో కచ్చాఇళ్ళు కట్టుకోవడం మాని వేయాలి. పట్టణాలలో పరిశ్రమలు పెరిగినప్పుడు వాటిలో పనిచేయడానికి గ్రామాలనుండి ప్రజలు తరలిరావడంవారు దొరికినచోటల్లా గుడిసెలు వేసుకోవడం, అగుడిసెలనుంచి ప్రజా నాయకులనబడే వారు చందాలు వసూలు చేసి తమపొట్టలు నింపుకోవడం పరిపాటి అవుతున్నది. ఇలాంటి అవకతవకలను తొలగించడానికి ప్రభుత్వం గట్టి చర్యలు తీసుకోవాలి. నగరంలో గుడిసెలవారుకొన్ని సంవత్సరాలుగా చెల్లిస్తున్న చందా డబ్బుతో చండీగడ్‌వంటిమహానగరాన్ని నిర్మించ వచ్చునని ఒకగుడిసె ముసలయ్య నాతోఅన్నాడు.

శ్రీ కృష్ణన్ సూచన :


భారతకమ్యూనిస్టుపార్టీ జాతీయమండలి కార్యదర్శి శ్రీ ఎన్. కె. కృష్ణన్‌జూన్ 14వ తేదీన పత్రికా ప్రతినిధులతో చర్చిస్తూ ఇందిరా కాంగ్రెసుకు ప్రత్యామ్నాయంగా వామపక్ష ప్రజాస్వామ్యాన్ని ఏర్పరచడం అవసరమని,దీనికోసం వామపక్షాలన్నీ ఏకమై ఇతర ప్రజాస్వామ్య పక్షాలతో ఒక అవగాహనకు రావాలని సూచించారు. ఇందిరాకాంగ్రెస్ ప్రభావం తగ్గుముఖం పట్టిందనడానికి ఇటీవల నాలుగు రాష్ట్రాలలో జరిగిన ఎన్నిలు నిదర్శనమని, ఇకముందుదేశంలోరాజకీయాస్థిరతఏర్పడవకాగలదని ఆయన అన్నారు. కేంద్రప్రభుత్వం ప్రవేశపెట్టిన కార్మిక వ్యతిరేకమైనబిల్లుకు పార్లమెంటు సమావేశం ప్రారంభ దినాన ట్రేడ్ యూనియన్‌లు దేశవ్యాప్తంగా నిరసన తెలియ జేస్తాయని ఆయన అన్నారు. మారిషస్‌లో కొత్తగా వామపక్ష ప్రభుత్వం ఏర్పడడంపట్ల ఆయన హర్షం ప్రకటించారు. మారిషస్ కొత్తప్రభుత్వం డిగోగార్సియాలోని అమెరికాస్థావరాలని తొలగిస్తానని చెప్పడం హిందూ మహాసముద్ర ప్రాంతం శాంతిమండలం కావాలని కోరే దేశాలన్నీ హర్షించాలని శ్రీ కృష్ణన్ అన్నారు.

ఉ ప శ్రు తి :

పాలస్తీనా విమోచక సంస్థ పేరుపొందడానికి కారణంఏమై వుంటుంది,అన్నిఆధునిక మారణాయుధాలు తనవద్ద ఉండగా?— అని నవ్వాక రాజకీయ విద్యార్థిప్రశ్నించాడు. నేనేవోకారణాలు చెప్తుండగా దారినపోయేదానయ్య జోక్యంకలిగించుకొని పాలస్తీనా విమోచక సంస్థ నాయకుడు శ్రీ యస్సార్ అరాఫత్‌ను మన ఉస్మానియా విశ్వవిద్యాలయం డా. గౌరవ డాక్టరేట్ బిరుదుతోసన్మానించడం వల్ల మనదేశంలోని తక్కువ సంస్థలు గౌరవించడం వల్లసాసం దిష్టికొట్టిందండి ఆయనకు అన్నాడు.



మద్రాసు సిటిజన్స్ కమిటీవారు యిటీవల స్వామి శంకరదాస్ ఆడిటోరియంలో జాతీయ సమైక్యతా కార్యక్రమంగా త్యాగరాజ సంగీతోత్సవాన్ని నిర్వహించారు. ఆ సందర్భంగా ప్రముఖ గాయకుడు శ్రీ ఎస్. పి. బాలసుబ్రహ్మణ్యంని సన్మానిస్తున్న మాజీ ఉపరాష్ట్రపతి శ్రీ బి. డి. జత్తిని చిత్రంలో చూడవచ్చు.


PUBLISHED SIMULTANEOUSLY FROM VIJAYAWADA & HYDERABAD
ఆంధ్రపత్రిక
FOUNDER: DESODDHARAKA K. NAGESWARA RAO
కొన్ని ఆకర్షణలు
ఊరిసమస్య
నిజమే. ఇరాక్ చమురు సప్లయ్ చేసేదేశం కాబట్టి కోపం తెప్పించటం మంచిది కాదనుకుని ఉండవచ్చు...
అరణ్య కాండ
* యామిజాల పద్మనాభస్వామి
సినిమాలు
ఇది నారీ దృక్పథం
పి. గణపతిశాస్త్రి
విజయవాడ సినిమా వార్తలు
మద్రాసు సినీ డైరీ
గ్రంథ సమీక్షలు
వారఫలాలు
డాక్టర్ కబుర్లు
ప్రేక్షకుల తీర్పు
ఆయుర్వేద సుభాషితాలు
నమ్మదగిన వార్తలకి, నిజాయితీకల వ్యాఖ్యలకి ఆంధ్రపత్రిక

ఉత్తరాలు

(4 వ పేజీ తరువాయి)

వెలుగుదివ్వె

"అరుణ" ముఖచిత్రం తెలుగుజాతి ఆడపడుచులకే ఒక వెలుగు దివ్వె.

కె. సాంబశివరావు, కలిమిశ్రీ (గుంటూరు)

బాగాలేదు

ఆంధ్ర సచిత్రవారపత్రిక (25.6.82) నాటి ముఖచిత్రము (నటిరాధిక) బాగాలేదు. ఇకముందు ఇలాంటి ముఖచిత్రాలు వేయవద్దని నా మనవి.

ఎస్. బాలనారాయణస్వామి, గీతావాణి (ధర్మవరము)

గుండెదడ

ముఖచిత్రం నటి 'రాధిక' చూడ ముచ్చటగా, రోడ్ సైడ్ రోమియో లందరికి గుండెదడను పుట్టించేలా వుంది.

పి. ఉమామోహన్, ఆశాజ్యోతి (కాశీబుగ్గ)

పిచ్చి

వాసిరెడ్డి సీతాదేవి గారి సీరియల్ మనసు కథలో ఆ ముగ్గురిలో నిజమైన పిచ్చి ఎవరికో తెలియక మాకు పిచ్చెక్కినట్లుంది. కానీ... కొత్త పత్రిక కోసం ఎదురు చూసేలా కథలన్నీ బావున్నాయి.

శారద, రాజా (విశాఖపట్నం)

ఆడవాళ్ళ గోల

గత సంవత్సరంలో నవంబరు నెల మధ్య నుంచి, మా 11.6.82 నాటి ఆంధ్రసచిత్ర వారపత్రిక చూసే వరకు మరే తెలుగు పత్రిక చూడలేదు.

తేజపూర్ లో తెలుగు పుస్తకాలు దొరకవు. ముఖచిత్రం జాగుప్స కలిగించింది. ఉమెన్ కార్టూనుకు ఎప్పుడూ తిరుగులేదు. ఎందుకీ పలాయనం చక్కటి కథ. వేటపాలెం నుంచి వై. ఎస్. అడిగిన ప్రశ్నకు కె. రా.గారు ఆడవాళ్ళు గోలచేయుడము, మగవాడు తల వంచుకు నడవడమా? ఎలా నమ్మడం అన్నారు. రామలక్ష్మి గారు అస్సాం వస్తే అటువంటి సంఘటనలు కోకొల్లలుగా చూడవచ్చు. అంతరార్థం కథ చిన్నదైనా చెప్పిన విషయం బాగుంది. మంథా వారి దెయ్యం పేలవంగా వుంది. 7,61 వ పేజీలోను, బి. ఎన్. రెడ్డి గారి కార్టూన్లలాంటి కార్టూన్లు వెయ్యడం పత్రిక మానదనుకుంటాను. తిరుమల రామచంద్ర, బులుసుగార్ల కలాలకు ఎప్పుడూ తిరుగులేదు.

జోశ్యుల నాగేశ్వరరావు, నాగిని—తేజపూర్ (ఒరిస్సా)

నాలుగు వారాల నుంచి

ఆంధ్రపత్రిక సచిత్ర వారపత్రిక ప్రారంభ సంచిక నుండి చదవడం పడలేదు కాని, ఈ మధ్య పోనాలుగు వారాల నుండి కంటిన్యూగా కొంటున్నాను. వారపత్రికను కొనడం మానేసిన నేను తిరిగి ఈ వారపత్రికను కొంటున్నాను. అంటె అందుకు కారణం పత్రిక బాగుండటమే. పత్రికలో శీర్షికలన్ని వెరైటీ గలవే! చాలా కాలానికి మళ్ళీ వో మంచి పత్రికను చదువుతున్నందుకు ఆనందంగా వుంది. ఇక నుండి (మా) మా పత్రికలో కవితలు గేయాలు వేయగలరని తలుస్తున్నాం.

ఎ. రామకృష్ణ (కర్నూలు)

విమర్శ

అరుణ ముఖచిత్రం గల (18.6.82) తేదీగల ఆంధ్ర సచిత్ర వారపత్రికలో హైదరాబాద్ నోట్‌బుక్‌లో భారతీయ జనతాపార్టీ కార్యదర్శి బండారు దత్తాత్రేయగారు శ్రీ ఎన్టీఆర్ పై చేసిన విమర్శ చదివాక ఈ ఉత్తరము వ్రాయాలని పించింది.

శ్రీ ఎన్టీఆర్ తెలుగుదేశం, కులతత్వాన్ని ప్రోత్సహిస్తున్నదని మిగతా పార్టీలతో పరస్పరావగాహనతో మెలగడం లేదని శ్రీ దత్తాత్రేయగారు ఆరోపించారు. అంతేకాక తెలుగుదేశం ఇందిరా కాంగ్రెసు విధానాలను విమర్శించడం లేదని కూడ అభిప్రాయపడ్డారు. అయితే ఒక వాస్తవాన్ని శ్రీ దత్తాత్రేయగారు గుర్తించాలి. ఏదో ఒక అభియోగం ప్రతీ పార్టీపై ఆరోపింపబడుతూనే వుంది ఉదాహరణకు జనసంఘం ప్రాబల్యంగల భారతీయ జనతాపార్టీలో, మతతత్వాన్ని ప్రోత్సహించే ఆర్. ఎస్. ఎస్. శక్తులున్నట్లు లోగడ ఎందరో నాయకులు ప్రజలకు హిత బోధచేసి యున్నారు. మరి దీనికేమంటారు దత్తాత్రేయగారు ?

ఇక తెలుగుదేశం మిగతా పార్టీలతో పరస్పరావగాహనతో మెలగడం లేదన్న విషయాని కొస్తే ముందుగా బి. జె. పి. సంగతి ఆలోచించాలి. ఏ పరస్పరావగాహన వల్ల జనతాపార్టీ విచ్చిన్నమై లోక్‌దళ్, భారతీయ జనతా, కాంగ్రెసు (జె) మొదలగు పార్టీలు ఉద్భవించాయి?


ఎన్టీఆర్ ఇందిరాకాంగ్రెసుపై చేసిన విమర్శలు పేపర్లో, పత్రికల్లో ప్రచురించారు. పాపం! దత్తాత్రేయగారు చూడలేనందుకేమో ఈ బాధ!

బి. విశ్వనాథం, జైపల్లి (శ్రీకాకుళం)

Printed and Published by S. NageswaraRao at the Andhra Patrika press, MallikarjunaRao Street, Gandhinagar, Vijayawada-3. Editor: S. Radhakrishna



"మేఘ సందేశం"లో జయసుధ.ఎ.ఎన్.ఆర్


మీలాంటి
మగవానికి
తృప్తినిచ్చేది-
చార్మినారే!
CHARMINAR
10 CIGARETTES
విశ్రాంతి పొందండి! చార్మినార్ తాగండి.